ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-12-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 328 పేజీలు: 8+4 వెల: 6.50



# నరసాపురం 'అల్లిక' జిగిబిగి



జిఐ ట్యాగ్ ఉన్న లేస్ అది..
తయారీలో లక్షమంది మహిళలు నిమగ్నం
మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ప్రధాని మోడీ ఆదివారం మన్‌కీ బాత్ ప్రసంగంలో ఏపీలోని నరసాపురం ప్రస్తావన తీసుకొచ్చారు. దేశంలోని సంప్రదాయ కళల అంశంపై మాట్లాడుతూ లేస్(అల్లికలు) గురించి ప్రస్తావించారు. ఈ కళ తరతరాలుగా మహిళల చేతుల్లో ఉందని చెప్పారు. నరసాపురం లేస్‌కు జీఐ ట్యాగ్ ఉందని తెలిపారు.కాగా సుమారు 500 రకాల ఉత్పత్తుల తయారీలో లక్షమంది మహిళలు భాగమవుతున్నారు. హ్యాంగింగ్స్, డోర్ కర్టెన్లు, సోఫా కవర్లు, కిడ్స్‌వేర్‌లో ఈ లేస్‌ను వినియోగిస్తారు. ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 'మన సాంప్రదాయ కళలు సమాజాన్ని బలోపేతం చేస్తున్నాయి. ప్రజల ఆర్థిక ప్రగతికి ఒక ప్రధాన సాధనంగా మారుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం జిల్లాకు చెందిన లేస్(అల్లికలు) కళ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ లేస్‌కళ తరతరాలుగా మహిళలచేతుల్లోనే ఉంది. దేశంలోని మహిళలు >>2

## పట్టణాల తరహాలో గ్రామాల అభివృద్ధి

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబరు 28 ప్రభాతవార్త:** పట్టణాలకు ధీటుగా ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, చేసి చూపిస్తున్నామని, ప్రతీ గ్రామం 'సుందరగ్రామమే' కూటమి ధ్యేయమని కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నియోజకవర్గ గార మండలం బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ 15 ఫైనాన్స్ కమీషన్ నుండి 50 లక్షల విలువ గల వైద్యశాలను, శ్రీకూర్మం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేపిహెచ్‌విబి నుండి 260 లక్షల విలువ గల బాలికల హాస్టల్, శ్రీకాకుళం స్థానిక ఎల్‌బిఎస్ కాలనీ, పద్మావతినగర్‌లో, హెచ్‌ఎంసియే, మున్సిపల్ కార్పొరేషన్ నుండి సుమారు 19 లక్షల సిసి రోడ్డు, ఎంపిడివో కార్యాలయం సుమారు 34 లక్షల సిసి రోడ్‌లను, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్‌తో కలసి ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ బాబు సహకారాలతో రాష్ట్రాన్ని >>2



2లో

ఆదివారం కర్ణాటకలోని కార్వార్ నావల్ హార్బర్‌లో జలాంతర్గామి ఎక్కిన రాష్ట్రపతి ముర్ము

# నేవీ ఏ సవాళ్లకైనా రెడీ

ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో రాష్ట్రపతి ముర్ము
జలాంతర్గామిలో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా రికార్డు

## పెదమైనవాని లంక

# డ్రోన్ శిక్షణలో టాప్



ఎఐ టెక్నాలజీలో దూసుకుపోతున్న గ్రామం
నేను దత్తత తీసుకోవడం కాదు.. ఈ గ్రామ ప్రజలే నన్ను దత్తత తీసుకొన్నారు: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**నరసాపురం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జిల్లా పర్యటన సందర్భంగా ఆదివారం పెదమైనవాని లంక గ్రామంలో డిజిటల్ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ఆర్థికమంత్రితో పాటు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, శాసనసభ్యులు, ప్రభుత్వ విఫ్ బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంశా పత్రాలు, మెమ్మెంటోలు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ పిఎం లంక గ్రామం అభివృద్ధి గ్రామ మహిళల మద్దతుతోనే సాధ్యమైంది అన్నారు. ఆంధ్ర కోడలు పెదమైన వానలంక కూతురిగా ఇక్కడ వారికి ఎప్పుడు సుపరిచితమేనన్నారు. పీఎం లంకలో నిర్మించిన సైక్లోన్ భవనం అన్ని విధాలుగా ఉపయోగపడడం సంతోషకరమన్నారు. పియం లంక మహిళల మద్దతు వల్లే సైక్లోన్ భవనం డిజిటల్ భవనంగా మారిందని, డ్రోన్లు నడిపేవారు ఉన్నారన్నారు. కానీ వాటిని ఎలా తయారు చేయాలి, మరమత్తు వస్తే ఏం చేయాలి అసలు డ్రోన్ అంటే ఏంటి ఎలా ఉపయోగించాలి దానిపై ఆంధ్రాలో మొట్ట మొదటిసారిగా పిఎం లంకలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శిక్షణ >>2



ఆదివారం అయోధ్య రామయ్యను సందర్శించి ప్రణమిల్లుతున్న సీఎం చంద్రబాబు

## సుపరిపాలనకు కొలమానం

# రామరాజ్యమే

దేశ సంస్కృతి, సంప్రదాయాలకు అయోధ్య ప్రతిబింబం
అయోధ్యరాముని దర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంచి పరిపాలనను రామరాజ్యంతోనే పోల్చుకుంటామని అన్నారు. ఆదివారం అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహిత్‌లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సింధూరం దిద్ది. సంప్రదాయక పద్ధతుల్లో ఆయనను సత్కరించారు.ఆలయ మర్యాదలను అనుసరించి రామ మాలతో చంద్రబాబును అలంకరించి స్వస్తి పలికారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు చంద్రబాబుకు ఆలయ నిర్మాణ శైలి, ఇతర విశేషాలను వివరించారు. ఆయన ఆసక్తిగా ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ పర్యటన తనకు ఎంతో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. అత్యుత్తమ పాలనకు రాముడి పాలనే కొలమానంగా తీసుకుంటామని అన్నారు. అయోధ్యలో నిర్మించిన రామమందిరం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఎన్నో వివాదాల అనంతరం ఆలయం నిర్మితమై దేశప్రజల కల సాకార >>2

# పూర్తి సాయం చేస్తాం

సిఎం చంద్రబాబుకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హామీ
బ్యాంకుల నిర్మాణ పురోగతిని వివరించిన సిఎం



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ, డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అనుహ్యంగా అభివృద్ధి సాధిస్తుంది.మరింత ప్రగతిని సాధించడానికి కేంద్రం అండగా ఉంటుంది అని సెంట్రల్ ఫైనాన్ మినిష్టర్ నిర్మలా సీతారామన్ అన్నారు.ఆదివారం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రితో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా సమావేశం అయిన సీఎం చంద్రబాబు పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకుని వచ్చిన కేంద్ర మంత్రితో కొద్దిసేపు సమావేశం సీఎం మయ్యారు. సీఎం చంద్రబాబు ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో శ్రీబాలరాముని దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సాయంత్రం ఆయన విజయవాడ తిరిగి వచ్చిన సందర్భంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బేటీ అయ్యారు.ఆమెకు చంద్రబాబు రాష్ట్రాబివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. అమరావతి రాజధాని అభివృద్దిని గురించి నిధులు కోరారు.ఇటీవల నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేసిన జాతీయ సంస్థలు,బ్యాంకులు నిర్మాణ పనుల పురోగతిని సీఎం వివరించారు.ఏపీ నిర్దిష్ట కాలంలో మీ నాయకత్వం అతివేగంగా వృద్ధి చెందుతుందనే ధీమాను నిర్మలా సీతారామన్ వ్యక్తం చేసారు.అంతకు ముందు నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పెదమైనవాని >>2

## ఇక రాష్ట్రంలో రెవెన్యూ క్లినిక్‌లు

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి సత్ఫలితాలనిచ్చిన రెవెన్యూ క్లినిక్ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కొత్త విధానం ప్రకారం, రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ఖిప్రత్యేక రెవెన్యూ డెస్క్‌ఖి (రెవెన్యూ క్లినిక్) ఏర్పాటు చేస్తారు. ఇకపై భూ సమస్యలపై అర్జీ ఇవ్వడానికి వచ్చే పౌరులకు కేవలం రసీదు మాత్రమే కాకుండా, వారి సమస్యను ఎవరు, ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టంగా పేర్కొంటూ ఒక ఖిసర్టిఫైడ్ యాక్షన్ ప్లాన్‌ఖి (కార్యాచరణ పత్రం) అందిస్తారు. ఈ పత్రంపై డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి సంతకం ఉంటుంది. దీంతో తమ పని పురోగతి గురించి తెలుసుకునేందుకు ప్రజలు పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పార్వతీపురం మన్యంజిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి తమ జిల్లాలో అమలు చేస్తున్న ఖిరెవెన్యూ క్లినిక్‌ఖి విధానం విజయవంతమైన తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానం ద్వారా అర్జీల పునరావృతం తగ్గడం, ప్రజల్లో నమ్మకం పెరగడం గమనిం >>2

## రేషన్ దుకాణాలలో


# రూ.20కే కిలో గోధుమ పిండి

సంక్రాంతి నుంచి అమలు

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరంలో,సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి నుంచి రేషన్ కార్డుదారులకు బియ్యం, పంచదార, జొన్నలతో పాటు గోధుమ పిండి(హోల్ వీట్ ఆటా) పంపిణీ చేసేందుకు ఏపీ పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. బహిరంగ మార్కెట్లో హోల్ వీట్ ఆటా కిలో ధర రూ.40కి పైగా ఉంది. దీనిని సగం ధర రూ.20కే కిలో చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించి స్టాక్ కేటాయింపులు జరిగాయి. గుంటూరు జిల్లాలో గోధుమపిండి వినియోగం ఎక్కువగా ఉంటుంది. దీనిని >>2

## మార్చిలోగా కోటి మందికి స్వమిత్వ

# యాజమాన్య హక్కు పత్రాలు



డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.ఈ మేరకు డీసీఎంవో ఓ ప్రకటన విడుదల చేసింది.స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5,847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తాం. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికా రులకు నిర్దేశించాం. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను >>2

# ప్రైవేట్ పిఆర్‌ఒలదే 'కొండ' పెత్తనం!



రేపు ఆగమోక్తంగా తెరచుకోనున్న వైకుంఠ ద్వారాలు 3లో

వసతి నుంచి దర్శనాల దాకా వారిదే హవా
డయల్ యువర్ ఇఒకు ఫిర్యాదు అందినా ప్రయోజనం శూన్యం
పట్టించుకోని విజిలెన్స్ యంత్రాంగం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకొండపై ప్రైవేట్ పిఆర్‌ఒలదే అంతటా పెత్తనంగా మారింది. వసతి కల్పించే ముఖ్యమైన విచారణ కార్యాలయాల నుండి దర్శనాలు చేయించడం వరకు సర్వం వాళ్ళ కనుసైగల్లోనే టిటిడి యంత్రాంగంనడుస్తోందంటే ఆశ్చర్యపోవలసిన విషయం లేదు.అసలు వీళ్ళంతా ఎవరు, పలుచోట్ల పెత్తనం చేస్తున్నా ఎందుకు కట్టడిచేయలేకపోతురన్నారు ,వీరిని ఎవరు నియమించారనే సమాచారం కూడా టిటిడి అధికారుల వద్ద ఉండకపోవడం విస్మయం కలిగిస్తుంది. చిన్నాచితకా విషయాలకు సామాన్యభక్తులను భయభ్రాంతులకు గురిచేసే టిటిడి విజిలెన్స్ అధికారులు ప్రైవేట్ పిఆర్‌ఒ వ్యక్తులు చేస్తున్న అజమాయిషీ పెత్తనంపై నిఘా పెట్టలేకపోతుండటం వెనుక అసలు విషయం దేవుడికే ఎరుక అని పలువురు టిటిడి సిబ్బంది బాహాటంగా ఆరోపణలు. పిఆర్‌ఒల పేరుతో చలామణి అవుతున్న వ్యక్తులకు పద్మావతి విచారణ కార్యాలయం,ఎంబిసి విచారణ కార్యాలయాల వద్ద కొందరు అధికారులు,క్రిందిస్థాయి ఆఫీస్ సబార్డినేట్‌లు వారికి గేట్లు తెరిచి రాచమర్యాదలు చేయడంలో ఆంతర్యమేమిటనేది ప్రశ్నార్థకమే. మరీ ఏకంగా వాళ్ళు అడిగిన చోట గదులు కేటాయించడం వెనుక కూడా ఉన్న మతలబు ఏంటనేది టిటిడి విజిలెన్స్ వర్గాలకు తెలిసిన సత్యమే. అయినా కట్టడిచేయడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీలకు సంబంధించి ఎంపిలు, ఎమ్మెల్సీలు, మంత్రులు,ఎమ్మెల్యేలు తిరుమలలో వసతి, దర్శనాలకు సంబంధించి సేవలకు తమకు అనుకూలురైన వారిని కొంతమందిని నియమించుకుని పనిచే యించుకుంటున్నారు. మంత్రులు వారికి సంబంధించి శాఖల ప్రోటోకాల్ చూడటానికి తిరు పతి, చిత్తూరుజిల్లాల్లో ఆయాశాఖలకు చెందిన >>2



ఆదివారం ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ జలాంతర్గామి సిబ్బందితో రాష్ట్రపతి ముర్ము

# నేవీ ఏ సవాళ్లకైనా రెడీ

**బెంగళూరు, డిసెంబరు 28:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ సముద్ర తీరంలో ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ జలాంతర్గామిలో ప్రయాణించారు. నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి కూడా ప్రయాణించారు. ఆదివారం కర్ణాటకలోని కార్వార్ నావల్ హార్బర్‌లో జలాంతర్గామిని ఎక్కారు. రెండు గంటలకు పైగా ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో ప్రయాణించారు. కల్వరి–క్లాస్ సబ్‌మెరైన్ అయిన ఐఎస ఎస్ వాఘ్‌షీర్‌లో జలాంతర్గామి సిబ్బందితో సంభాషించారు. నావికాదళం కార్యాచరణ ప్రదర్శనలను వీక్షించారు. స్వదేశీ కల్వరి–క్లాస్ జలాంతర్గామిలో ఈ తొలి ఎంబార్కింగ్ సుప్రీం కమాండర్ సాయుధ దళాలతో కార్యాచరణ సెట్టింగ్‌లలో నిరంతం అప్రమత్తత ప్రతిబింబిస్తున్నదని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. 2024 నవంబర్ ప్రారంభంలో స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌లో భారత నావికాదళం చేసిన ఆపరేషనల్ డెమోన్‌స్ట్రేషన్‌ను రాష్ట్రపతి వీక్షించారు. తరువాత సందర్శకుల పుస్తకంలో రాష్ట్రపతి తన అనుభవాలను వ్యక్తం చేస్తూ సంక్షిప్తంగా రాశారు. "ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో మా నావికులు, అధికారులతో ప్రయాణించడం, డైవ్ చేయడం, సమయం గడపడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభవం. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ నిర్వహించిన బహుళ విజయవంతమైన కాల్పులు, సవాలుతో కూడిన కార్యకలాపాలు 'వీర్య వర్చస్వ విజయ' అనే దాని నినాదానికి అనుగుణంగా సిబ్బంది అసాధారణ సంసిద్ధత, అంకితభావాన్ని ప్రదర్శిస్తాయి. వాఘ్‌షీర్ సిబ్బంది క్రమశిక్షణ, విశ్వాసం ఉత్సాహాన్ని చూడటంవల్ల మన జలాంతర్గాములు, భారత నావికాదళం ఏదైనా ముప్పుకు, అన్ని పరిస్థితులలోనూ పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని హామీ ఇస్తుంది" అని సందర్శకుల పుస్తకంలో రాష్ట్రపతి రాసుకొచ్చారు. జలాంతర్గామిలో సముద్రంలోకి వెళ్లిన రెండో రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారు. అంతకు ముందు 2006లో జలాంతర్గామిలో ప్రయాణించిన తొలి రాష్ట్రపతిగా ఎపిజె అబ్దుల్ కలాం నిలిచారు.

**చరిత్ర సృష్టించిన రాష్ట్రపతి:** భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి నావికాదళ యూని ఫాం ధరించి, సబ్‌మెరైన్‌లోకి ప్రవేశించారు. "కార్వార్ నావల్ బేస్‌లో ఇండియన్ నేవీ స్వదేశీ కల్వరి క్లాస్ జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్స్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణించారు" అని రాష్ట్రపతి కార్యాలయం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పి75 స్కార్పీన్ ప్రాజెక్ట్‌లో చివరిదైన ఆరో జలాంతర్గామి అయిన ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌ను జనవరిలో భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టారు. నేవీ అధికారులు దీనిని ప్రపంచంలోనే అత్యంత నిశ్శబ్దమైన డీజెల్- ఎలక్ట్రిక్ జలాంతర్గాములలో ఒకటిగా అభివర్ణిస్తున్నారు. ఈ జలాంతర్గామిని అనేక రకాల మిషన్‌లను నిర్వహించడానికి రూపకల్పన చేశారు. శత్రువుల ఉపరితలనౌకలు (యాంటీ–సర్ఫేస్ వార్‌షేర్), శత్రు జలాంతర్గాములపై పోరాటం (యాంటీ–సబ్‌మెరైన్ వార్‌ఫేర్), గూఢచార సమాచారసేకరణ, ప్రత్యేక ఆపరేషన్లు, నిఘాకు ఉపయోగపడుతుంది. ఇదివైర్–గైడెడ్‌టార్పెడోలు, యాంటీ–షిప్‌క్షిపణులు, ఆధునిక సోనార్ వ్యవస్థలతో ఆయుధీకరించబడింది.

# స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలు

>> పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలి. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షి ంచాలి. క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫోటోతో కూడిన పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. మన ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తాం. రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తాం. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుంద"న్నారు. గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనబడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించాం. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయండి. ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోండి. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలి. పండగ 2.0ని విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. రూ.2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షి ంచాలన్నారు. పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మినష్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నాం. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలి. నీటి నాణ్యత పక్కగా ఉండాలి. అదే అందరి ప్రజల బాధ్యత కావాలన్నారు. ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న మంచి నీటి సరఫరా వ్యవస్థ వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తాను. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, మంచి నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించామన్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

# పట్టణాల తరహాలో గ్రామాల అభివృద్ధి

>> సుపరిపాలన దిశగా, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ శ్రీకాకుళాన్ని ఎన్నడూ లేని రీతిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ప్రజాసేవకునిగా నిరంతరం శ్రమిస్తూ నగర ప్రజలకే పరిమితం కాకుండా, జిల్లా వ్యాప్తంగా కుటుంబ సభ్యునిగా మారిపోయారని, ఆయన చేస్తున్న సేవలు, అభివృద్ధితోనే ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. అనంతరం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తుందంటే ముఖ్య కారకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు, మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి, శ్రీకాకుళం ముద్దు బిడ్డ కింజరాపు రామ్మోహన్ నాయుడుల సహకారాలని, కార్యకర్తలకు, బడుగు, బలహీన వర్గాలని తేడా లేకుండా, ప్రతీ ఒక్కరినీ కలుపుకుంటూ, అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పార్టీ టీడీపీ అని, అందరినీ సమన్వయం చేసుకుంటూ, అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రతీ సమస్యకు సత్వర పరిస్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా వైద్యాశాఖాధికారి అనిత, మండల, నగర టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, మండల, నగర పరిధి ప్రజలు, మహిళా నాయకులు, వైద్య, సచివాలయ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్యమే

>> మైందన్నారు. భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందని అన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్య నాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సాంకేతికంగా ముందుడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈరోజు అయోధ్యలోని దివ్యమైన, అద్భుతమైన శ్రీరామ జన్మభూమి మందిరంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునే భాగ్యం కలిగింది. మరోసారి ఇక్కడికి రావడం ఎంతో శాంతియుతంగా, ఆధ్యాత్మికంగా అనిపించింది. శ్రీరాముడి విలువలు, ఆదర్శాలు మనందరికీ శాశ్వతమైన పాఠాలు. అవి మనకు ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ, స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. అంతకుముందు, బాలరాముడి దర్శనార్థం అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు దేవాలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ఎన్డీఏ నాయకులు ఘన స్వాగతం పలికారు. శ్రీరాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ సామాజిక మాధ్యమం వేదికగాను స్పందించారు. శ్రీరాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింద్ధి అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ప్రైవేట్ పిఆర్‌ఒలదే 'కొండ' పెత్తనం!

>> కొందరు మాటతీరు, చక్కటి వ్యవహారశైలి కలిగిన ఉద్యో గులు ప్రోటోకాల్ చూసేందుకు ప్రత్యేకంగా కేటాయించబడుతారు. ఆయా మంత్రుల నుండి సిఫార్సులేఖలు వీరికి అందితే ప్రోటోకాల్‌కు నియమించబడ్డ ఉద్యోగులు ఆ లేఖలను తిరుమలలో అదనపు ఇఒ కార్యాలయంలోసమర్పిస్తుంటారు. అక్కడ కొందరు ఉద్యోగులు తగిన విధంగా దర్శనాలు, వసతి సౌకర్యం మంజూ రుచేస్తారు. ఇక ప్రముఖంగా న్యాయశాఖ, జిల్లా కలెక్టర్ కార్యాల యం, రెవెన్యూ విభాగం, మున్సిపల్ కార్పొరేషన్, కొన్ని ప్రభుత్వశాఖల్లో ఐఏఎస్, ఐపిఎస్ హోదాల అధికారుల ప్రోటోకాల్ చూడటానికి ఆయా శాఖల నుండి తగిన గుర్తింపుకార్డులతో సిఫా ర్సులేఖలు తీసుకువస్తుంటారు. కానీ ఎటువంటి గుర్తింపు కార్డుగానీ, అధికారికంగా తగిన ఆధారాలు లేకపోయినా ప్రైవేట్ పిఆర్‌ఒలు పెత్తనం మాత్రం తిరుమలలో పెరిగిపోయింది. దాదాపు యాభైఅరవైమంది వరకు ప్రైవేట్ పిఆర్‌ఒల పేరుతో పెత్తనం చేస్తున్నా విజిలెన్స్ కంటికి మాత్రం కనిపించరా అనేది ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. రెండునెలల క్రిందట నవంబర్‌నెలలో జరిగిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో కూడా ఓ భక్తుడు ప్రైవేట్ పిఆర్‌ఒ పేరుతో జరిగిన దందాపై ఫిర్యాదు చేయడం ఇందుకు నిదర్శనం. అయితే ఇఒ కూడా తనదైన శైలిలో వసతి, దర్శనాలకు కొండపై భక్తులు దళారులను ఆశ్రయించవద్దని, మాయమాటలు వినవద్దని, సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. అయినా అలా ప్రైవేట్ పిఆర్‌ఒల పేరుతో చలామణి అవుతున్న వ్యక్తులు ఎవరనేది ఇప్పటివరకు విజిలెన్స్ ఆరా తీయకపోవడం కొసమెరుపు.

**ప్రైవేటు పిఆర్‌వోల కట్టడి ఏదీ?:** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత తిరుమలలో బిఆర్‌నాయుడుబోర్డు ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసి టిటిడి ఇఒ , అదనపు ఇఒ అధికారులు పారదర్శకంగా సామాన్యభక్తులకు వసతి, దర్శనం చేయించేలా మార్పులు తీసుకువచ్చారు. గదులు దొరకని సామాన్యభక్తులకు యాత్రికుల వసతి సముదాయాల్లో సౌకర్యాలు అందుతూన్నాయి. కొంతకాలం క్రిందట సామాన్య భక్తుడు కనీసం గదిని కూడా పొందలేకపోయాడంటే ఆశ్చర్యం లేదు. ఆ విధానంలో ప్రస్తుత అధికారులు పూర్తిమార్పులు తీసుకువచ్చారు. అయినా అడపాదడపా పలు రకాలుగా సామాన్యభక్తులను మోసంచేయడానికి దళారులు ప్రయత్నాలు చేస్తున్నారనేది టిటిడికి ఫిర్యాదులు అందుతున్నాయి. తిరుమలలో ప్రైవేటు పిఆర్‌ఒల పేరుతో కొనసాగిస్తున్న పెత్తనాలకు మాత్రం బ్రేక్ వేయలేకపోతున్నారంటే ఏమిటనేది అర్థం చేసుకోవచ్చు. మూడునాలుగునెలల క్రిందట తిరుమలలో వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో చేపట్టిన తనిఖీలు కొంతవరకు ఫలితాన్నిచ్చినా ఎక్కువగా ప్రజాప్రతినిధుల లేఖలతో ఉన్న వారెవరనేది మాత్రం సైలెంట్.




సముద్రపు కోతకు గురి కాకుండా నిర్మిస్తున్న కరకట్టను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి నిర్మల

# పెదమైనవాని లంక డ్రోన్ శిక్షణలో టాప్

>> పొందిన యువత దేశ విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారని , వారంతా తమ అభిప్రాయాలను పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విశ్వకర్మ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ జరిగిందని, శిక్షణ ఎలా ఉంది, ఎలా జరిగింది అని దేశవ్యా ప్తంగా సర్వే చేయగా జమ్మూ కాశ్మీర్ మొదటి స్థానంలో ఉండగా రెండో స్థానంలో పీఎం లంక ఉండడం ఎంతో ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. రైతులు, మహిళలు డ్రోన్లు వినియోగించే స్థాయికి చేరుకోవాలన్నారు. పదేళ్ల కిందట ఇదే ప్రాంతంలో పెద్ద కొబ్బరి తోట ఉండేదని, అది సముద్రపు అలల కోతకు సముద్రంలో కలిసి పోయింద న్నారు. అలల తాకిడిని ఆపేందుకు అధునాతన టెక్నాలజీతో అడ్డుకట్ట నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పదేళ్ల తర్వాత ఇక్కడ ఎంతో మార్పు వచ్చిందని సైక్లోన్ వస్తే ఈ ప్రాంతాన్ని ఎలా రక్షి ంచాలని ఆలోచన నుంచి ఏఐ శిక్షణ వరకు అభివృద్ధి చెందిందన్నారు. పీఎం లంక వాసులకు పీఎం ఆవాస్ యోజన కింద 146 మందికి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, అవి రాబోయే 12 నెలలలో పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మత్స్యకారులకు బోట్లు అందించేందుకు ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అవి కూడా ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్ సూచించారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ దేశ ప్రగతికి, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ క్రియాశీలక పాత్ర నిర్వహిస్తున్నారన్నారు. 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి తీసుకురావడంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగా తీసుకున్న సంస్కరణలతో సాధ్యమైందన్నారు. పీఎం లంక, తూర్పు తాళ్ల గ్రామాలలో ఇంటింటా మరుగుదొడ్లు, స్కూలు భవనాల నిర్మాణాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పీఎం లంక సముద్రపు కోతకు గురి కాకుండా రక్షణ గోడకు 13.50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం త్వరలో పూర్తికానున్నట్లు తెలిపారు. పెదవైనవాని లంకలో డిజిటల్ భవనం నిర్మాణం పూర్తి చేసుకోవడం, వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యావంతులకు ఉపాధి కలుగుతుంది అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. అనంతరం పీఎం లంక సముద్ర తీరాన సముద్రపు కోతకు గురి కాకుండా సిఎస్ ఆర్ నిధులు రూ.13.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అడ్డుకట్ట నిర్మాణం పనులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి స్వయంగా పరిశీలించి, ప్రాజెక్ట్ చేపట్టిన ఎలైట్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి వివరాలను తెలుసుకుని, పనుల నిర్మాణం ప్రజెంటేషన్ ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అంతకుముందు అక్కడే ఉన్న శివాలయాన్ని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు.

# పూర్తి సాయం చేస్తాం

>> లంకలో పర్యటించారు. ఈ గ్రామంలో నిర్మించిన సైక్లోన్ భవనం అనేక విధాలుగా ఉపయోగపడటం సంతోషాన్నిస్తోందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఇక పెదమైనవానిలంకల గ్రామ పర్యటనలో భాగంగా అక్కడ ఆమె మాట్లాడుతూ తాను గ్రామాన్ని దత్తత తీసుకోవడం కాదు, గ్రామమే తనను దత్తత తీసుకుందని ఉద్వేగానికి లోనయ్యారు. గ్రామ మహిళల మద్దతులో సైక్లోన్ భవనం డిజిటల్ భవనంగా మారిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన అనేక మంది దేశ, విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. శిక్షణపై సర్వేలో పెదవానిలంక దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. డ్రోన్ల వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం (పెదమైనవానిలంక)లో శిక్షణ ఇస్తున్నారని నిర్మల అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అంతకుముందు పెదవానిలంకలో నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమంలో నిర్మల పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని డిజిటల్ భవన్‌ను సందర్శించారు. శిక్షణ కేంద్రాలకు సంబంధించిన వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని కోరారు.





# 'అల్లిక'జిగిబిగి

>> దీనిని ఎంతో ఓపికతో, నిశితమైన శ్రద్ధతో పరిరక్షించారు. నేడు ఈ సంప్రదాయం ఒక కొత్త కోణంలో ముందుకు తీసుకెళ్లబడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాబార్డ్ సంయుక్తంగా కళాకారులకు కొత్త డిజైన్లను నేర్పిస్తూ, మెరుగైన నైపుణ్య శిక్షణను అందిస్తూ, వారిని కొత్త మార్కెట్లతో అనుసంధానం చేస్తున్నాయి. నరసాపురం లేస్‌కు జిఐ ట్యాగ్ కూడా లభించింది. నేడు, దీని నుండి 500 కంటే ఎక్కువ ఉత్పత్తులు తయారు చేయబడుతున్నాయి. 250కి పైగా గ్రామాలలో సుమారు లక్ష మంది మహిళలు దీని ద్వారా ఉపాధి పొందుతున్నారు' అని మోడీ ఈ సందర్భంగా వివరించారు.

# ఇక రాష్ట్రంలో రెవెన్యూ క్లినిక్‌లు

>> చిన సీఎం చంద్రబాబు, దీనిని తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీసీఎల్ఏను ఆదేశించారు. ఈ నిర్ణయంపై కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "జిల్లాలో మేం ప్రవేశపెట్టిన విధానాన్ని ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా వినియోగిస్తున్నారు. అర్జీ నమోదు చేసిన వెంటనే, సమస్య పరిష్కారానికి పట్టే సమయం, బాధ్యతగల అధికారి వివరాలతో యాక్షన్ ప్లాన్ జనరేట్ అవుతుంది. అంతేకాకుండా, గడువు ముగిశాక ఐవీఆర్ఎస్ (ఃజులిళీ) ద్వారా అర్జీదారునికి ఆటోమేటెడ్ కాల్ వెళ్లి, సమస్య పరిష్కారమైందో లేదో ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు. ఈ నూతన విధానంతో రెవెన్యూ యంత్రాంగంలో జవాబు దారీతనం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# రూ.20కే కిలో గోధుమ పిండి

>> పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం.. 2,68,709 కేజీల ప్యాకెట్లను సివిల్ సప్లైస్ గోదాములలో నిల్వ ఉంచుతుంది. బాపట్ల జిల్లాకు 58,718 కేజీ ప్యాకెట్లు, పల్నాడు జిల్లాకు 1,19,677 ప్యాకెట్లను కేటాయించింది. గోధుమ పిండికి డీలర్ల నుంచి ముందుగానే నగదు చెల్లించుకుని సరఫరా చేసేందుకు సిద్ధమైంది. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి గోధుమపిండి ప్యాకెట్లను నెలాఖరులోగా రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి డీలర్లు రేషన్ సరుకుల్లో గోధుమ పిండి పంపిణీకి శ్రీకారం చుట్టనున్నారు. డీలర్లకు ఇచ్చే రూ.1 కమీషన్‌నూ రూ.20 ధరలోనే చేర్చారు. దీని వల్ల అదనంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరాదని రేషన్ డీలర్లకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కార్డుదారులు జనవరి నెల రేషన్ సరకుల కోసం డిపోలకు వెళ్లినప్పుడు డీలర్లను అడిగి బియ్యం, చక్కెర, జొన్నలు, గోధుమపిండి ప్యాకెట్ తీసుకోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం సబ్సిడీలను భరించి కార్డుదారుల కోసం ప్రత్యేకంగా జొన్నలు, గోధుమ పిండి కొనుగోలు చేసింది. వీటిని కార్డుదారులు సొంతానికి వినియోగించుకోవాలి. ఆయా సరకులను ఇతరులకు అమ్మడం నేరం. కార్డు దారులు ఎవరైనా అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గుంటూరు డీఎస్ఓ కోమలి పద్మ హెచ్చరించారు. గత నెలలో రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం బియ్యంతో పాటు జొన్నల పంపిణీని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందుకోసం గుంటూరు జిల్లాకు 17,70,982 కిలోలు, పల్నాడుకు 18,99,399 కిలోలను కేటాయిస్తోంది. ఒక్కో కార్డుదారులు 3 కేజీల వరకు జొన్నల్ని తీసుకునే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. అయితే.. అంతకు సమానంగా బియ్యం కోటాను తగ్గిస్తారు.

# త్రివిధ లక్ష్యాలతో సుపరిపాలన

## రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారానే నిర్ణయాలు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** "దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సీఎం చంద్రబాబునాయుడు అన్ని ప్రభుత్వరంగ కీలకశాఖలకు ఆదేశాలను జారీ చేసారు. ప్రభుత్వ పనితీరు అత్యంత ప్రయోజనాత్మకంగా ఉందనే సంతృప్తి ప్రజలకు కలగచేయాలన్నారు. సీఎంవో కార్యాలయం ద్వారా ఈ సమాచారం వెల్ల నెలవారీ, త్రైమాసికాల వారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వన్ విజన్‌వన్ డైరెక్షన్ ఇదే ప్రభుత్వ విధానమని.. దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవచ్చు...? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏ విధంగా అందించవచ్చనే అంశాలపై సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చంద్రబాబు చేసారు. ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామన్నారు.

## వారం - వర్జ్యం

29-12-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.10.10, పూర్వాషాఢ కార్తె
అశ్వని ఉ.6.04
వర్జ్యం : రా.2.20-రా.3.50
దు.మ.12.33-1.18
2) మ.2.46-3.32
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రజలతో సంబంధాలు మెరుగు పరచుకోవడానికి అవిరళ కృషి చేస్తారు. కీళ్ళ బాధలు ఇబ్బంది పెడతాయి.

**వృషభం:** స్త్రీల వలన చిక్కు సమస్యలు ఏర్పడతాయి. ఫలితాలు మాత్రం వెను వెంటనే రావు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**మిథునం:** శత్రువర్గంలోని అనైక్యతను గుర్తించి వారితో ముఖాముఖి పోరాడి లాభపడతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**కర్కాటకం:** ఎవ్వరినీ నమ్మకుండా మీ పనిని మీరే స్వయంగా చేసుకోవడం చెప్పదగినది. దైవానుగ్రహాన్ని ఎంతగానో నమ్ముకుంటారు.

**సింహం:** పని వత్తిడి అధికమవటం వలన క్షణం తీరికలేకుండా శ్రమిస్తారు. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తలు పాటించండి.

**కన్య :** పోటీ పరీక్షలలో అతికష్టం మీద విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి.

**తుల :** పై అధికారులతో మెలుకవగా వ్యవహరించండి. అకాల భోజనం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. కళారంగంలోని వారికి విదేశీ పర్యటనలు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులతో కలిసి దేవాలయ సందర్శనం చేసుకుంటారు. సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్టి సాగిస్తారు.

**మకరం:** సానుకూలంగా ఆలోచించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోండి. వాహన సౌఖ్యం.

**కుంభం:** మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు లాభించవు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే శ్రేయోదాయకం.

**మీనం :** సంఘంలో ఉన్నతమైన వారు మీకు అనుకూలంగా వ్యవహరించడం కొంత ఊరట కలిగించే అంశమవుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రేపు ఆగమోక్తంగా తెరచుకోనున్న వైకుంఠద్వారాలు!




## తెల్లవారుజామున 5 గంటల నుండి టోకెన్ భక్తులకు దర్శనం

తిరుమల, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: సాక్షాత్తు వైకుంఠంలో శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామికి ఆవిర్భవించి భక్తులకు దర్శనం ఇస్తున్నాడనేది పురాణాల కథనం. కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి(రేపు), ద్వాదశి (ఎల్లుండి) ఘడియల సందర్భంగా వైకుంఠవాకిలి ద్వారాలు మంగళవారం వేకువజామున (రేపు) 1.35-1.40 గంటలకు తెరచుకోనున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం శ్రీవారి ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరవనున్నారు. ఆ తరువాత ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి కైంకర్యాలు ముగించిన తరువాత రేపు తెల్లవారుజామున 2గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, ఐఏఎస్, ఐపిఎస్‌లు, టిటిడి బోర్డు సభ్యులు వారివారి కుటుంబాలతో వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని లఘుదర్శనం కల్పిస్తారు. 3గంటల్లోపే ప్రముఖుల దర్శనాలు ముగించి ఉదయం 5గంటలకు ఇడిప్‌లో ఆన్‌లైన్ టోకెన్లు కలిగిన భక్తులను క్యూలైన్‌లలో వదలి లోపలకు అనుమతించనున్నారు. ఇప్పటికే తిరుమలలో ఆలయం పరిసరాలు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయం ముందు రంగనాథ మండపం సెట్టింగ్ ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. నేటి సాయంత్రానికి తిరుమలకు చేరుకునే ప్రముఖులకు పద్మావతి విచారణ కార్యాలయం సమీపంలోని వెంకటకళానిలయం వద్ద న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు వసతి, దర్శన టిక్కెట్లు మంజూరు కౌంటర్లు ఏర్పాటుచేశారు. వీరికి పద్మావతి ఏరియాలోనే గదులను కేటాయిస్తారు. ఇతరరాష్ట్రాల ప్రజాప్రతినిధులకు, సిఎం కార్యాలయం లేఖలకు నారాయణగిరి విశ్రాంతి గృహాల్లో వసతి కల్పిస్తారు. ఐఏఎస్, ఐపిఎస్ లేఖలకు నందకం, వకుళమాత విశ్రాంతి గృహాల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, సత్రానాయక్, సూపరింటెండెంట్‌లకు బాధ్యతలు అప్పగించారు.

**రేపు స్వర్ణరథం:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామి స్వర్ణరధాన్ని అధిరోహించి మాఢవీదుల్లో భక్తులను కటాక్షించనున్నారు. ఆలయ మాఢవీధుల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు.

## విద్యుత్ సమస్యలపై నేడు
# డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి



తిరుపతి, డిసెంబరు 28 ప్రభాత వార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిదిలోని తొమ్మిది జిల్లాల్లో వినియోగదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిం చేందుకు నేటి ఉదయం "డయల్ యువర్ ఎస్పి డిసిఎల్ సిఎండి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిఆర్‌ఓ మధుసూదన తెలిపారు. తొమ్మిది జిల్లాల్లోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను సిఎండి శివశంకర్ లోతేటికి నేరుగా ఫోన్ ద్వారా 89777 16661నంబర్‌కు తెలియ జేయాలని తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ సర్వీస్ నంబర్‌ను అందుబాటులో ఉంచుకోవాలని టి.మధుసూదన తెలిపారు. విద్యుత్ సమస్యలను విన్నవించాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మధుసూదన వివరించారు.

## టోకెన్ కలిగిన భక్తులకు అసౌకర్యం లేకుండా
# వైకుంఠ దర్శనాలు
### పార్కింగ్ ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు

తిరుమల, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో రేపటి నుండి జనవరి 8వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను భక్తులకు సౌకర్యవంతంగా కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ముఖ్యంగా తొలి మూడు రోజులు (30, 31, జనవరి 1)రేపు, ఎల్లుండి, గురువారం వరకు ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న భక్తులను మాత్రమే ఆయా రోజుల్లో స్లాట్ సమయానికి ముందు క్యూలైన్లలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో తొలి మూడురోజులు టోకెన్లు పొందిన 1.75లక్షల మంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, అదనపు సౌకర్యాలు కల్పించడంలో టిటిడి విజిలెన్స్, టిటిడి ఉద్యోగులు, పోలీసులతో సమన్వయం చేసుకున్నామన్నారు. ఈ ఏడాది భక్తులకు అదనంగా వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించేలా స్థలాలను సిద్ధంచేయడం జరిగిందన్నారు. ఈ మూడురోజులు టోకెన్ కలిగిన భక్తులను క్యూలైన్లలోనికి నిర్దేశిత సమయం ప్రకారం ఆయా రోజుల్లోనే అనుమతించేలా ఆదేశాలిచ్చామన్నారు. జనవరి 2నుండి 8వరకు ముక్తిద్వారం కోసం తరలివచ్చే భక్తులకు సురక్షిత దర్శనం, ప్రశాంత వాతావరణం కల్పించడంలో పోలీసులు, విజిలెన్స్ కీలక పాత్ర పోషిస్తారని అదనపు ఇఒ చౌదరి పేర్కొన్నారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. టోకెన్లతో మూడురోజులు దర్శనం కోసం వచ్చిన భక్తులకు సాఫీగా క్యూలైన్ల నిర్వహణ, రద్దీ ప్రాంతాల్లో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది నియామకం, భక్తుల రద్దీ చేరినా తగినట్లు సామరస్యంగా వ్యవహరించి నియంత్రించడం జరుగుతుందన్నారు. టోకెన్ లేని భక్తులను తిరుమలపైకి అనుమతించినా ఆలయం ముందు వరకే, అఖిలాండం వరకే పరిమితం చేయడం వంటి వాటిపై దృష్టి పెట్టామన్నారు. ఈ పదిరోజులు ప్రతి అధికారి, ఉద్యోగి, సిబ్బంది అంకితభావంతో నిబ్ధదతో సేవలందిస్తారని ఆయన తెలిపారు. ఆలయంలో భక్తులకు మహాలఘు దర్శనంలో వైకుంఠవాకిలి దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.



ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 1.20లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను వారంరోజులకు ఏడువేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడం జరిగిందన్నారు.

వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు దర్శనాలు చేయించేలా చూస్తారు.

## తిరుమల సమాచారం



## జనవరి 3న మొగలిచెర్ల
# దత్తమందిరంలో సుదర్శనహోమం

తిరుపతి, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: వేదశాస్త్రాల ప్రకారం పుష్యమాసంలో నిర్వహించే సుదర్శనహోమం ద్వారా శ్రీమహావిష్ణువు సుదర్శనచక్ర శక్తి సక్రియమై, గ్రహదోషాలు, శత్రుబాధలు నివృత్తి అవుతాయని వేదపండితుల వాక్కు. జనవరి 3వ తేదీ పుష్యమాస పౌర్ణమి ఘడియల్లో నెల్లూరు జిల్లా లింగసముద్రం మొగలిచెర్ల గ్రామంలోని దత్తాత్రేయ మందిరంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్, కన్వీనర్ పవని విష్ణుకౌశిక్ తెలిపారు. ఈ హోమంలో ప్రత్యక్షంగా పాల్గొనే భక్తులు 3వ తేదీ ఉదయం 8గంటలకు మందిరం వద్దకు చేరుకోవాలని కోరారు. పరోక్షంగా పాల్గొనే భక్తులు గోత్రనామాలతో 99089 73699, 91828 82632 నంబర్లకు సంప్రదించాలని కోరారు.





## శ్రీవారి మెట్లమార్గంలో
# ప్రాథమిక చికిత్స కేంద్రం

తిరుమల, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి గోవింద నామస్మరణతో భక్తితో తిరుమలకు నడచుకుని వచ్చే యాత్రికుల సౌకర్యార్థం అలిపిరి నడకమార్గంలో ఏడోమైలు వద్ద ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని టిటిడి ఏర్పాటుచేసింది. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ కేంద్రాన్ని ఆదివారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. నడకదారి భక్తుల సౌకర్యార్థం ఇక్కడ ప్రాథమిక చికిత్సా కేంద్రం నెలకొల్పడంతో అత్యవసర పరిస్థితుల్లో భక్తులు ఈ కేంద్రం వద్ద వైద్యసేవలను వినియోగించుకోవచ్చన్నారు. ఇప్పటికే శ్రీవారి మెట్టు మార్గంలో కూడా ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ తిరుమలలో వైద్యసౌకర్యాలను విస్తృతం చేయడంలో భాగంగా అలిపిరి నడకమార్గంలో ఆధునిక సౌకర్యాలతో ప్రాథమిక చికిత్సా కేంద్రం భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో 30వేల వరకు భక్తులు నడుచుకుంటూ వస్తారని తెలిపారు. వారికి ఏదేని అనారోగ్య సమస్యలు తలెత్తితే ఈ కేంద్రంలో వైద్యసహాయం పొందవచ్చని చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, టిటిడి సిఎంఒ డాక్టర్ బి.కుసుమకుమారి, మెడికల్ అధికారిణి డాక్టర్ ఎస్.కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పిపిపి పేరిట ప్రైవేటు వ్యక్తులకు
# ప్రభుత్వ ఆస్తులు
### సిఎంకు సిపిఐ రామకృష్ణ బహిరంగ లేఖ

విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి: మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని విరమించుకోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. పీపీపీ పేరుతో ఏపీలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే యోచనను విరమించుకోవాలని సూచించారు. మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ముఖ్యమంత్రి అత్యుత్సాహం చూపిస్తూ, మొండిగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు అందరూ ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటుకు అప్పగించడంతోపాటు, రెండేళ్ల పాటు సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమవటం తగదని అన్నారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునేందుకు మాత్రమే ప్రైవేటుకు అవకాశం కల్పించడం విచారకరమని తెలిపారు.

## తిరుపతి జిల్లా గంజాయి, డ్రగ్స్ రహితమే లక్ష్యం
# భద్రతకే తొలి ప్రాధాన్యత
### - వార్షిక నివేదికలో తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: యాత్రాస్థలం, ప్రసిద్ధపుణ్యక్షేత్రంకు నిలయమైన తిరుపతి జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడమే ముందున్న లక్ష్యమని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఉద్ఘాటించారు. జిల్లా ప్రజలకు, నిత్యం ప్రపంచనలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు భద్రత కల్పించడం తొలి ప్రాధాన్యత అన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు పలు రకాలుగా నేరాలకు పాల్పడిన పలువురు నేరస్తులపై పిడియాక్టు నమోదు చేశామన్నారు. మొత్తం 16మందిపై నమోదు చేసి కేంద్ర కర్మాగారానికి తరలించామన్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా నూతన పోలీస్ కార్యాలయంలో 2025 వార్షిక నివేదిక వెల్లడించారు. తిరుపతి జిల్లా అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, శ్రీనివాసులు, నాగభూషణం, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ, సిఐ విక్రమ్‌తో కలిసి వివరాలు తెలిపారు. పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాను ప్రశాంత వాతారణంలో చూడటమే ముఖ్యమన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో డిజిపి హరీశ్‌కుమార్ గుప్త సూచనలతో తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంతో పాటు తిరుమలకు వచ్చే ప్రముఖులకు భద్రతలో రాజీపడకుండా విధులు నిర్వహిస్తున్నామన్నారు. అధునాతక సాంకేతికతను వినియోగించుకుని పలు రకాల నేరాలను నియంత్రించడం చేస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 2024లో జిల్లాలో 9,118 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 9,253 కేసులు నమోదయ్యాయన్నారు. 0.71శాతం కేసులు స్వల్పంగా పెరిగాయి. 2025లో సైబర్ కేసుల్లో 14,45,13,864 రూపాయలు నగదును సైబర్ నేరస్తులు దోచుకోగా 3,53,01,114 రూపాయలు తిరిగి స్వాధీనం చేసుకోవడం, బాధితులకు నేరుగా రీఫండ్ చేయించారు. 2,485 మొబైల్‌ఫోన్లను రికవరీ చేశారు. పటిష్టమైన కోర్టు మానిటరింగ్ వ్యవస్థతో నేరాల పై విచారణలను ప్రత్యక్షంగా పర్యవేక్షించి ముద్దాయిలకు శిక్షపడేలా చూశారు. జిల్లాలో 10వరకు ఫోక్సో కేసులు నమోదయ్యాయి. 9 హత్య కేసులు, హత్యాయత్నం 3కేసులు నమోదుచేశారు. గంజాయి నిర్మూలనకు, మహిళలు, బాలికల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. 258 మందిపై వివిధ రకాల షీట్లు తెరిచారు. సాంకేతికతను వినియోగించి సంచలన కేసులను శోధించామని ఎస్పీ వివరించారు.



హోంమంత్రి అనితను సన్మానిస్తున్న పోలీసు అధికారులు

# నేర నియంత్రణలో మరింత పట్టుదలతో వ్యవహరించాలి
### - పోలీసులకు హోంమంత్రి అనిత ఆదేశం

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: నేర నియంత్రణలో పోలీసు మరింత పట్టుదలతో వ్యవహరించాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత 18 నెలల కూటమి పాలన క్రైమ్ నేరాలను అదుపుచేసిన పోలీసుకు ఆమె అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో సైబర్ నేరస్తులను గుర్తించి. అరెస్ట్ చేస్తున్న క్రైమ్ విభాగాన్ని ప్రశంసించారు. తాడేపల్లిలో రాష్ట్ర స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తుత ఏడాదిలో నమోదైన నేరాలు, వాటిపై విధించిన శిక్షలు, కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నేరాల నియంత్రణ, కేసుల త్వరిత పరిష్కారం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సైబర్ క్రైమ్, క్రిప్టో కరెన్సీ దుర్వినియోగం, బ్లాక్ చైన్ టెక్నాలజీ, డీప్ ఫేక్ టెక్నాలజీ వంటి ఆధునిక సవాళ్లను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన నివారణ చర్యలపై మంత్రి అనిత అధికారులతో చర్చించారు. సమావేశంలో భాగంగా నేర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మంది అధికారులను సన్మానించారు. వారి సేవలను ప్రశంసిస్తూ, ఇతరులకు ప్రేరణగా నిలవాలని సూచించారు. నూతన సంవత్సరంలో కేసుల పరిష్కారానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించి, నిందితులకు త్వరగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు. మంత్రి అనితను పోలీసు అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, నిపుణులైన ప్రొఫెసర్లు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సమన్వయంతో కూడిన కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు. సిఐడి డిజి డాక్టర్ రవిశంకర్, లీగల్ అడ్వైజర్ లక్ష్మణరావు, సిఐడి ఎస్పీలు పాల్గొన్నారు.




# పిపిపిపై తీవ్ర ప్రజా వ్యతిరేకత

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పీపీపీ విధానంలో చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపై తొలి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా అధికార పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం నిర్వహించిన టెండర్లకు మిశ్రమ స్పందన రావడానికి వైసీపీ నేతలే కారణమని అధికార పార్టీ నాయకులు విమర్శిస్తుంటే వారికి వైసీపీ శ్రేణులు అదే స్థాయిలో స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. అంతేకాదు మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ చేయొద్దని, ప్రభుత్వమే నిర్మించి పేదలకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. మాజీ మంత్రి పేర్ని నాని ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. తాజాగా సైతం విరుచుకుపడ్డారు. వైద్యాన్ని ప్రైవేట్‌పరం చేయాలని సర్కార్ చూస్తోందని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులు వాయపారం మాత్రమే చేస్తారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను చంద్రబాబుకు పట్టడం లేదని విమర్శించారు. 'పీపీపీ, పీ4తో ఎవరు బాగుపడ్డారో వారికే తెలియాలి.90 పైసలకే 50 కోట్ల విలువైన భూములు కట్టబెడుతున్నారు. గూగుల్, టిసిఎస్ ఇంత చౌకగా ఎక్కడైనా భూములు తీసుకుందా? పెద్దోళ్ళ పేరుతో భూములు దోచుకుంటున్నారు. రాజధాని రైతులను సిఆర్డీఏ పట్టించుకోవడం లేదు' అని పేర్ని నాని ఆరోపించారు.

## ధార్మిక కేంద్రాలను రాజకీయాలకు
# వాడుకోవద్దు
### రాష్ట్ర ప్రభుత్వంపై వైసిపి నేతల మండిపాటు

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వ పాలనలో ధార్మిక సంస్థలపై దాడులు జరుగుతున్నాయని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. హిందువుల మనోభావాలతో ప్రస్తుత ప్రభుత్వం ఆటలాడుతోందని విమరి శించారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం, పరకామణిలో చోరీ కేసులతో టీటీడీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం జరుగు తోందన్నారు. కేవలం వైసిపిపై బురదజల్లేందుకు ప్రభుత్వంలోని కొందరు పనిగట్టు కుని దేవాలయాలను మాధ్యమాలుగా వాడుకోవడాన్ని తప్పుబట్టారు. ధార్మిక కేంద్రాలను రాజకీయాలకు ఆయుధాలుగా వాడుకోవద్దన్నారు. ప్రఖ్యాతి గాంచిన విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేవాలయానికి ఆదాయం వస్తున్నా ఇటువంటి పరిస్థితి నెలకొనడం పట్ల విస్మయానికి గురయ్యారు. హిందువులకు అన్యాయం చేస్తున్నవారు హిందూ ధర్మ పరిరక్షణ విషయంపై వైసీపీ విమర్శించే అర్హత కల్గిఉండరని స్పష్టం చేశారు. పేదల ఇళ్ళపై సిఎం చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ కీకల నేత మాజీ మంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ళను కూటమి ప్రభుత్వ హయాంలో నిర్మించామని కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందన్నారు. అమరావతిలో ప్యాలెస్ కట్టుకునే ఆలోచన తప్ప పేదల ఇళ్ళపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఇళ్ళ నిర్మాణంలో అవినీతి జరిగిందనే అనుమానాలున్నాయని, వాటిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటే జైలుకు పంపిస్తున్నారని టిడిపి శ్రేణులు చేసిన దాడులపై చర్యలెందుకు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జైళ్ళు, కేసులకు వైసిపి శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.



## సోషల్ మీడియాలో
# ప్రకాష్‌రాజ్ వర్సెస్ విష్ణువర్ధన్‌రెడ్డి

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: సామాజిక మాధ్యమం వేదికగా సినీ నటుడు ప్రకాష్‌రాజ్, బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి నడుమ ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి ఈ మధ్యన ఓ మీడియా సమావేశంలో ప్రకాష్‌రాజ్ మాట్లాడుతూ కేంద్రం మావోయిస్టులను హతమార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం పాపం చేశారని అలా చంపేస్తున్నారని ప్రశ్నించారు. వాళ్లు కూడ ప్రజలే కదా... జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని అడగాలి కానీ చంపడం ఏంటి అని ప్రశ్నించారు. కాగా ఆ వీడియోను విష్ణువర్ధన్‌రెడ్డి షేర్ చేస్తూ ప్రకాష్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చారు. మావోయిస్టులు ఎంతో మంది అమాయకులను చంపారు. అందులో ఎక్కువ మంది గిరిజనులు కూడా ఉన్నారని పోలీసులు, రాజకీయ నేతలు కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఏ కారణంతో చంపినా అసలు చంపే హక్కు ఉందని ఎప్పుడైనా మీరు ప్రశ్నించారా? అని అడిగారు. నేడు జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టు నేతలే అడవిలో ఉన్న తోటివారి తుపాకులు హింసను ఆపమంటున్నారని పేర్కొన్నారు. ఇక తాజాగా విష్ణువర్ధన్‌రెడ్డి ట్వీట్‌పై ప్రకాష్‌రాజ్ స్పందించారు. వెంటనే రియాక్ట్ అయ్యారు కాలిందా? జస్ట్ ఆస్కింగ్ అంటూ ట్వీట్ చేశారు. దీంతో విష్ణువర్దన్‌రాజు ఎలాంటి రిప్లై ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# సుంకిలో ఏనుగులు విధ్వంసం

గరుగుబిల్లి (పార్వతీపురం మన్యం జిల్లా), డిసెంబరు 28, ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండల పరిధిలోని సుంకి గ్రామపంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సంబంధిం చిన పోల్స్ను శుక్రవారం ఏనుగులు ధ్వంసం చేశాయి. సుంకి గ్రామ పరిసరాల్లోకి ప్రవేశించిన ఏనుగులు గుంపు గ్రామ సమీపంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం చుట్టూ ఏర్పాటుచేసిన స్తంభాలను ధ్వంసం చేశాయని పంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర తెలిపారు.

కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ మండలాల్లో సంచరిస్తున్న గజరాజులు సుంకి గ్రామ పరిసరాల్లోకి ప్రవేశించాయి. దీంతో సుంకి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుంకి గ్రామ పరిసరాల్లో ఏనుగులు సంచరి స్తుండటంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతం నుంచి ఏనుగులు గుంపును తరలించేం దుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వార్త

లోకంలో నిన్ను గురించి భూషిస్తున్నారా? దూషిస్తున్నారా? అనేది ముఖ్యం కాదు. చర్చిస్తున్నారా? లేదా అనేది ముఖ్యం.

-చర్చిల్

# బంగ్లా వైఖరి బయటపడేది ఎన్నికల తర్వాతే!

**ప్రస్తుతం తారిఖ్ రెహ్మాన్ ఎన్నికలలో గెలవటానికి తగ్గట్టుగా మాట్లాడుతున్నట్లు అనిపిస్తున్నది. భారత్ పట్ల ఇంతవరకూ వ్యతిరేకంగా మాట్లాడలేదు కానీ షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇచ్చిన నేపథ్యంలో పూర్తిగా భారత్‌తో స్నేహాన్ని అభిలషిస్తాడని చెప్పడం కష్టమే. 1971లో బంగ్లాదేశ్ విముక్తికి షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు కానీ, ఇందిరా గాంధీకి కాని 'క్రెడిట్' ఇవ్వకుండా 'జియా'కు ఇవ్వడం రాజకీయం చేసే నాయకుడు మాట్లాడే విధంగానే ఉంది. అందుచేతనే భారత్ పట్ల రహమాన్ ధోరణిలో స్పష్టత లేదు. నిప్పుల కొలిమిలా ఉన్న బంగ్లా ఎన్నికల తర్వాతనే భారత్ పట్ల స్పష్టమైన వైఖరితో బయటపడగలదు. అంతవరకూ బంగ్లాదేశ్ మనకు ప్రశ్నార్థకమే!**



రావులపాటి సీతారాం రావు

పొరుగు దేశం బంగ్లాదేశ్, పాకిస్థాన్ మాదిరే భారత్‌కు మరో తలనొప్పిగా మారే సూచనలు ప్రగాఢంగా కనిపిస్తున్నాయి. ఇప్పటి నుంచే భారత దేశ దౌత్య నిపుణులూ విదేశాంగ శాఖ నిర్వహణలో ఆరితేరిన వారు తగు జాగ్రత్త చర్యలు తీసుకొని సముచిత రీతిలో రెండు దేశాల సంబంధాలను గాడిన పడేయకపోతే అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ఆటంకాలు ఏర్పడతాయి. బంగ్లాదేశ్ నేషలిస్టు పార్టీ (బి.యస్‌పి) ఛైర్‌మెన్ ఒకప్పటి ప్రధాన మంత్రి ఖలీదా జియా, కుమారుడు తారిక్ రెహ్మాన్ (18 సంవత్సరాలు లండన్‌లో అజ్ఞాత వాసంలో ఉన్న నాయకుడు) స్వదేశానికి ఈ నెల వచ్చిన సందర్భంగా తాత్కాలిక నాయకుడుగా వ్యవహరిస్తున్న మహమ్మద్ యూనస్ అట్టహాసంగా స్వాగత ఏర్పాట్లు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఢాకాలో అతని రాకను ప్రతిపక్షాలు హిందూ నాయకులతో సహా తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఉపద్రవాలూ, అలజడులూ జరగబోతాయో అని ఆ దేశ ప్రజలు భయపడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడుపుతున్న యూనస్‌కు చట్టపరంగా బంగ్లాదేశ్‌కు సారధ్యం వహించటానికి ఎలాంటి హక్కూ లేదు. కొన్ని రోజుల క్రితం షరీఫ్ ఉస్మాన్‌హాదీ అనే యువ నాయకుడును చంపేసిన సందర్భంగా మరోసారి దేశంలో అలజడులు చెలరేగాయి. హాదీ ప్రధాన మంత్రి షేక్ హసీనా ప్రభుత్వానికి ప్రస్తుతం పదవీచ్యుతురాలై భారత్‌లో తలదాచుకుంటున్నది) వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన వాడు! ప్రస్తుతం మరింత మార్పును రాజకీయ పార్టీలకు (జమల్ ఇస్లామీ పార్టీ లాంటి వాటికి) వెసులుబాటు కల్పించే విధంగా ఉండాలని లిబరేషన్ మూమెంట్ తర్వాత ఆలోచించిన నాయకుడు దారుణంగా డిసెంబరు 12 నాడు ఒక గన్‌మన్ కాల్పులకు గురై చంపబడ్డాడు. ఈ సందర్భంగా మీడియా సంస్థలపై అల్లరిమూకలు దాడులు కూడా చేశాయి. అవామీ లీగ్ ఆఫీసులు, కల్చరల్‌సెంటర్స్, మాజీ మంత్రుల గృహాలు ఇలా చాలా ఆస్తులపై దాడులు జరిగాయి. బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చిన ముజిబూర్ రెహ్మాన్ ఇంటిని కాల్చి వేశారు. అంతేకాదు ఒకహిందువును (25 సంవత్సరాల యువకుడ్ని) కూడా కిరాతకంగా చంపటాన్ని, దహనం చేయటాన్ని దారుణానికి పాల్పడ్డవారు ఫిల్మ్ తీశారు. షేక్ హసీనా నిష్క్రమణ జరిగి 15 నెలలు అవుతున్నది. అయినా బంగ్లాదేశ్‌లో అల్లరిమూకల దాడులు నిరాఘాటంగా సాగుతూనే ఉన్నాయి. ఒక విధంగా హసీనా నిష్క్రమణ, బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మించుకోటానికి అవకాశాన్ని కల్పించినా అక్కడి అల్లరి మూకలు సాగన్వికుండా అలజడుల్లో మునిగితేలుతూనే ఉన్నారు. అవామీలీగ్ కార్యకర్తల మీద, హిందువుల మీద, మైనార్టీ వారి మీద ఇంకా అప్రతిహతంగా దాడులు జరుగుతూనే ఉన్నాయి. అవామీ లీగ్ మీద, స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ మీద నిషేధం విధించి జమ్మత్- ఇ- ఇస్లామ్ మీద నిషేధం ఎత్తివేయడం గమనార్హం. బియన్‌పి లీడర్ రావడంతో రాజకీయాలు బంగ్లాదేశ్‌లో ఎలాంటి మార్పు తీసుకురాబోతాయో ఊహించటం కష్టం. ఎన్నికలు నిర్వహిస్తే కొంతలో కొంత ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన ప్రభుత్వం సాధారణ పరిస్థితులు ఈ దేశంలో నెలకొల్పే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంలోని ఆర్థిక సలహాదారు సలీహుద్దీన్ అహ్మద్ మాత్రం భారత్‌తో సత్సంబంధాలు ఏర్పరుచుకొనే దిశగా ఆలోచిస్తున్నామని ఢాకాలో ఈ తరుణంలో ప్రకటించడం ఆలోచించదగ్గ విషయంగానే మారింది. మహమ్మద్ యూనస్ ఆ దిశగా ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధు



లు యూనస్, భారత ప్రభుత్వ ప్రతినిధులతో ప్రత్యక్షంగా మాట్లాడారా అని అడిగితే లేదనిచెబుతూ, ఇతర స్టేక్‌హోల్డర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. ఎంతవరకు నమ్మాలో కానీ భారత్‌తో స్నేహసంబంధాలు పునరుద్ధరించుకోవాలనే ప్రయత్నాలు చేయాలని అనుకోవటం కూడా ఆహ్వానించదగ్గ పరిణామమే. పొరుగుదేశమైన బంగ్లాదేశ్ అనిశ్చిత పరిస్థితులలో ఉండటం భారత్‌కు మంచిది కానే కాదు. బంగ్లాదేశ్, భారత్‌కు తలనొప్పిగా మారుతున్నదని ఎందుకు విశ్లేషించాల్సి వస్తున్నదంటే అమెరికా ప్రభుత్వంలోనిన్యాయ నిపుణులు బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ నాయకులతో దేశంలో ఎన్నికలు ఏవిధంగా జరుపుతే బాగుంటుందన్న విషయంలో సలహాలు, సూచనలు ఇచ్చిన సందర్భంలో ఢాకాలోని ప్రభుత్వ నాయకులు షేక్‌హసీనా పార్టీ అవామీ లీక్ మీద నిషేధం ఎత్తివేశారు. 2026 ఎన్నికల్లో ఆపార్టీ పాల్గొనే ప్రసక్తే లేదని ఖండితంగా చెప్పటంతో అక్కడ రాబోయే ఎన్నికలను ఒక తంతుగా మార్చే సూచనలు బహిర్గతమవుతున్నాయి. అదే జరిగితే 1971లో ఏర్పడిన అవామీలీగ్ పార్టీ ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండటం మొదటిసారి అని భావించాలి. హసీనా మీద మరణశిక్ష విధించడం కూడా బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ నవంబరు 17 నాడు చేసింది. ఫిబ్రవరి 12, 2026 నాడు జరిగే ఎన్నికలలో దేశ బహిష్కృతులు, వలస పోయినవారు పాల్గొనే అవకాశం లేదని కూడా ప్రభుత్వ సలహాదారులు చెబుతున్నారు. ఈ సందర్భంగా హసీనా రాతపూర్వకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలలో అవామీలీగ్‌ను సపోర్టు చేసే ఎవరూ ఈ జరగబోయే ఎన్నికలలో (తమ పార్టీపై నిషేధం అమలులో ఉన్న పక్షంలో) ఓటువేయరని చెప్పటం కూడా ఈఎన్నికలు ఏ విధంగా జరగబోతున్నాయనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోక తప్పదు. బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ నాయకుడు తారిఖ్ రహమాన్ ఢాకా రాగానే బ్రహ్మాండమైన ర్యాలీనుద్దేశించి ప్రసంగించాడు. ముఖ్యంగా వాక్ స్వాతంత్ర్యం ఉండాలని ప్రజలనుద్దేశించి చెప్పటాన్ని చాలామంది మెచ్చుకుంటున్నారు. అంతేకాకుండా బంగ్లాదేశ్ అన్ని జాతుల వారు నివసించడానికి భద్రత ఉండాలని ప్రత్యేకంగా చెప్పటం విశేషం. దేశంలో శాంతి భద్రతలను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని గురించి ప్రత్యేకంగా ఆయన ప్రస్తావించారు. కొండల్లో ఉండేవారు, మైదాన ప్రాంతాల్లో ఉండేవారు, ఎవరైనా ఈ దేశంలో నివాసయోగ్యులే అని చెప్పారు. అన్ని మతాల వారు హిందువులతోసహా ఉండటానికి సురక్షిత బంగ్లాదేశ్ నిర్మించుకోవాలని కూడా చెప్పారు. అయితే షేక్ హసీనాను మాత్రం బాగా ఈ ర్యాలీలో విమర్శించారు. 2024లో దేశస్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటానికి ప్రజలందరూ సమాయత్తమై, 1971లో మాదిరి పోరాడారని రెండు సంఘటనలను పోల్చటంతోపాటు జనరల్ జియాకు బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని మార్చి 26,1971 నాడు ప్రకటించారని ఆ ఘనత ఆయనకు ఆపాదించారు. అంతేకాదు 'ఆపరేషన్ సెర్చ్ లైట్' పేరిట స్వాతంత్ర్యయోధులను సంహరించడానికి పాకిస్థాన్ బలగాలు సిద్ధపడినప్పుడు స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, బంగ్లా స్వాతంత్ర్య సమరయోధులను కాపాడారని చెప్పారు. ఏదిఏమైనా 2026లో బంగ్లాలో జరగబోయే ఎన్నికలు ఏ ఫలితాలతో బయటకు వస్తాయో ఊహించటం ఎవరికీ సాధ్యంకాని పరిస్థితి ప్రస్తుతం ఉన్నది. షేక్‌హసీనా గెలిచిన సీటులో ఒక హిందూ నాయకుడు పోటీకి దిగుతున్నాడని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎన్నికల్లో మైనార్టీలు ముఖ్యంగా హిందూ మతస్తులు కూడా పాల్గొనటానికి సిద్ధంగా ఉండటం ప్రజాస్వామ్యానికి శుభసూచకంగా పరిగణించాలి. అయితే ప్రస్తుతం తారిఖ్ రెహ్మాన్ ఎన్నికలలో గెలవటానికి తగ్గట్టుగా మాట్లాడుతున్నట్లు అనిపిస్తున్నది. భారత్ పట్ల ఇంతవరకూ వ్యతిరేకంగా మాట్లాడలేదు కానీ షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇచ్చిన నేపథ్యంలో పూర్తిగా భారత్‌తో స్నేహాన్ని అభిలషిస్తాడని చెప్పడం కష్టమే. 1971లో బంగ్లాదేశ్ విముక్తికి షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు కానీ, ఇందిరా గాంధీకి కాని 'క్రెడిట్' ఇవ్వకుండా 'జియా'కు ఇవ్వడం రాజకీయం చేసే నాయకుడు మాట్లాడే విధంగానే ఉంది. అందుచేతనే భారత్ పట్ల రహమాన్ ధోరణిలో స్పష్టత లేదు. నిప్పుల కొలిమిలా ఉన్న బంగ్లా ఎన్నికల తర్వాతనే భారత్ పట్ల స్పష్టమైన వైఖరితో బయటపడగలదు. అంతవరకూ బంగ్లాదేశ్ మనకు ప్రశ్నార్థకమే! ●

## ఆరావళీ! ఇదేమి కేళి!

రేపోమాపో మాయమవుతాయనుకున్న ఆరావళీ పర్వత పంక్తులకు ఇప్పుడు బోలెడంత రక్షణ దొరుకుతోంది. గుట్టలు తవ్వడమంటే మామూలే. పర్వతాలను కూడా తవ్వేసుకునే తిమింగళాలున్నాయంటే కాస్త సరిపెట్టుకోవచ్చు. అవి చదునైతే జీవ జాతులు బతుకుతాయనీ సర్దేసుకోవచ్చు. గుట్టలు మింగే బకాసురుల వలన ప్రభుత్వ ఖజానాకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. వాటిని ఏలిన వారు చూసుకుంటారులే అని సరిపెట్టుకునేలా విషయం లేదు. ఇప్పుడా ఏలిన వారి నుంచే చరిత్ర ప్రసిద్ధి కలిగిన ఆరావళీ పర్వతాలకు ముప్పు ఏర్పడింది. గగ్గోలు పెట్టాక కేంద్రమే కాస్త తగ్గి ఇకపై ఆరావళీ పర్వతాలు తవ్వుకునేందుకు అనుమతించబోమని గద్గద స్వరంతో ప్రజలకు ఓవిజ్ఞప్తిని జారీచేశారు. గతంలోనే వాటిని యధేచ్ఛగా కాకపోయినా కొంత ప్రాంతాన్ని మైనింగ్‌కిచ్చేసింది. ఇది మునుపటి మాట. చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఆరావళీ పర్వతాలు ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు దాదాపు 700 కిలోమీటర్ల మేర వ్యాపించి ఉంది. వాటికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తొలుత కొత్త నిర్వచనాన్ని చెప్పగా విపక్షాలు వ్యతిరేకించాయి. కేవలంవంద మీటర్ల ఎత్తు ఉన్నవి మాత్రమే ఆరావళీ పర్వతపంక్తుల లోకి వస్తాయని కేంద్రం ప్రకటించింది. దేశవ్యాప్తంగా కేంద్రం ఇచ్చిన ఈ నిర్వచనాన్ని జనం ఎండగట్టారు. నిజానికి అక్కడ విచ్చలవిడిగా జరుగుతున్న మైనింగ్, రియాల్టీ కార్యకలాపాల కారణంగా ఆ పర్వతాల ఉనికికే భంగం వాటిల్లింది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ఆ ప్రాచీన పర్వతాల శ్రేణులను విశ్లేషించి నిర్వచించిందో కానీ దాదాపు ఆ పర్వతశ్రేణులు ఎప్పటికైనా కనుమరుగవుతాయని, వాటివల్ల పర్యావరణం బాగా దెబ్బ తింటుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు. మైనింగ్ అక్రమాలను అడ్డుకోవాల్సిన కేంద్రప్రభుత్వం తన బాధ్యతను మరచిపోయిందో ఏమోకానీ ఆరావళీ పర్వతాల భౌగోళిక స్వరూపాన్నే మార్చచూసింది. దాంతో పర్యావరణవేత్తలు, కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ ఆఖరికి కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్ కూడా ప్రభుత్వం అలా చేయకుండా ఉండాల్సిందంటూ నిరసన వ్యక్తంచేశారు. ఆరావళీ నిలువునా అడవులు, నీటివనరులు ప్రఖ్యాతి చెందిన రాజస్థాన్‌ల శిధిలాలు, చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలున్నాయి. అంతే ప్రాధాన్యత ఉన్న అరుదైన ఖనిజాలు కూడా ఈ పర్వతాల మాటున దాగి ఉన్నాయి. రాగి, జింక్, జిప్సమ్, క్వార్ట్జ్, పాలరాయి, రాక్‌సల్ఫేట్ వంటి వన్నీ ఇందులో దాగిఉన్నాయి. దీన్ని హస్తగతం చేసుకోవాలని ఎదురు చూస్తున్న మైనింగ్ మాఫియాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం కదిలిరాలేదు. పైగా ఆరావళీ పర్వతాలను పరిధిని కుదిస్తూ కేంద్ర పర్యావరణ శాఖ సుప్రీంకోర్టుకు ఓ నివేదిక సమర్పించింది. దాని ప్రకారం 100 మీటర్లకంటే లోపు ఎత్తు ఉన్న పర్వతాలను ఆరావళీ పరిధి నుంచి మినహాయింపు కోరింది. ఈ లేఖ సారాంశంపైసుప్రీంకోర్టు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ ఈ ప్రతిపాదన ఆమోదించలేదు. ఇదే నిర్ణయాన్ని నివేదిక రూపంలో సుప్రీంకోర్టుకు దాఖలుపరచగా దాదాపు ఆమోదించింది. అయితే సైంటిఫిక్ మ్యాపింగ్ పూర్తయ్యేదాక ఎటువంటి కొత్త లీజులు ఇవ్వరాదని షరతుపెట్టింది. ఫారెస్టుసర్వే ఆఫ్ ఇండియా అధ్యయనం ప్రకారం ఆరావళిలోని మొత్తం 12,081 పర్వతాల్లో 1,048 పర్వతాలు మాత్రమే 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులోఉన్నాయి. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను బట్టి ఆరావళీ పర్వతశ్రేణుల్లో 90 శాతం మైనింగ్‌కు అనుకూల పరిధిలోకి మారతాయి. దాంతో ఆ పర్వతాలు పిండవుతాయి. బోలెడంత ఖనిస సంపద దళారుల పాలవుతుంది. ఈవిధమైన అంచనాలతో పర్వతాలలో పది శాతం మాత్రమే పర్వతాలుగా పనికివస్తాయి. గతంలో 1975-2019 వరకు జరిగిన అక్రమ మైనింగ్ వలన ఇప్పటికే 8శాతం మేరకు ఆరావళీ మైనింగ్ తరలి వెళ్లిపోయింది. దాదాపు కనుమరుగైనట్లే. తాజాగా కేంద్రం ఇచ్చిన ప్రతిపాదనలలో ఆరావళీ మరింత కుదించుకుపోతాయి. అంతేకాదు ఈ పర్వతశ్రేణుల వైశాల్యం తగ్గిపోయే కొద్దీ ఢిల్లీ, తదితర మహానగరాలకు నష్టం కలుగుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక తుఫానులు ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్‌ల వైపు పయనించకుండా ఆరావళీ పర్వతాలే రక్షణ గోడలుగా కాపాడుతున్నాయి. అందుకే ఢిల్లీ (ఎన్‌సిఆర్) వంటి జనాభా ఎక్కువగా ఉన్న నగరాలకు ఇసుక రేణువులు తోడైతే అక్కడ ఆప్రాంతంలో బతికే పరిస్థితి మృగ్యమవుతోంది. ఈ పర్వతాలను స్వచ్ఛమైన గాలిని అందించే ఊపిరితిత్తులుగా 'గ్రీన్ లంగ్స్'గా పిలవడం కద్దు. ఈ పర్వతాలపై ఉండే దట్టమైన అడవులు రాళ్లు, భూగర్భ జలాల పెంపుతోపాటు వరదలను ఆపగలుగుతున్నాయి. ఈ కారణం గురుగ్రామ్, ఫరీదాబాద్, దక్షిణ ఢిల్లీ, అల్వార్ జైపూర్‌లకు ఇంతదాకా వరద తాకిడి లేదు. ఆరావళీ అనగానే అరుదైన వృక్ష జంతు జాతులకునెలవు. కాగాకేంద్రం ఇటీవల తీసుకున్న నిర్ణయం పర్యావరణ సమతుల్యతను దెబ్బ తీస్తుందన్న భయాందోళనలు తలెత్తాయి. భౌగోళిక పరిస్థితులు, వాటికి ప్రయోజనాలు కలిగించే అంశాలపై అధ్యయనం చేయకుండానే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, దానిని దేశ అత్యున్నత ధర్మాసనం కాకతాళీ యంగా ఆమోదించడమూ జరిగిపోయాయి. ఆందోళనలను ఎదుర్కొనే క్రమంలో మళ్లీ ఇప్పుడు కేంద్రం నాలిక్కరుచుకుని కొత్త మైనింగ్ అనుమతులేవీ ఇవ్వరాదని నిర్ణయించింది. స్థానిక నైసర్గిక స్వరూపం, జీవవైవిధ్యత, పర్యావరణ సున్నిత త్వాన్ని దృష్టిలో ఉంచుకుని తమ తాజా ఆదేశాలను ఆరావళీలోని మరికొన్నిగుట్టలు మైనింగ్ నుంచి రక్షణ పొందడం ఆహ్వానించదగిన నిర్ణయమే!

విజయం మేధావిని వినయవంతుణ్ని చేస్తుంది. సామాన్యుడిని ఆశ్చర్యపరుస్తుంది. అవివేకిని అహంభావిగా మారుస్తుంది.



స్వామి వివేకానంద

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### వార్తా పత్రికలను చదవాలి

**చరవాణి** చేతులలోకి విస్తృతంగా వచ్చి చేరిన తరువాత చాలామంది పిల్లలు, పెద్దలు వాటిఉచ్చులో పడి పుస్తకాలను, వార్తా పత్రికలను చదవడం తగ్గించారని అనాలో లేక మానేశారని అనాలో. ఇప్పటి విద్యార్థులు ముఖ్యంగా టెక్నికల్ కోర్సులు చదివేవారికి దేశ కాల, మాన పరిస్థితులు తెలుసుకోవాలనే జిజ్ఞాస కూడాలేదు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంఅన్ని గవర్నమెంట్ స్కూళ్లలో ప్రతిరోజూ విద్యార్థులచే వార్తా పత్రికలలో వచ్చిన ముఖ్యమైనవి చదివి తీరాలనే నిర్ణయం కొన్ని రోజుల క్రితం తీసుకున్నది. మన తెలుగు రాష్ట్రాలలో కూడా ఈ నిర్ణయాన్ని అమలు పరచాలి. ఇంజినీరింగ్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో వారి సబ్జట్ మీద పూర్తి అవగాహన ఉన్నా జనరల్ నాలెడ్జ్ దాదాపు సున్నా. చరవాణిలో చదవడం కంటి, ఒంటి ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సర్దుబాటు ముఖ్యం

**బంగ్లా** సంక్షోభం తారా స్థాయికి చేరింది. దానికి ప్రధాన కారణం యూనిస్‌అంటే అతిశయోక్తికాదేమో. శాంతి దూత కష్ట కాలంలో దేశాన్ని నడపడంలో విఫలం అయ్యారు. చైనా, పాకిస్థాన్ చెంతన చేరి బలమైన మూలాలు కలిగిన భారత్‌తో బంధాలు ఇరుకున పెట్టుకున్నారు. 4096 కిలోమీటర్ల సరిహద్దుకలిగిన మనదేశంతో చారిత్రక జాతీయ వాదాస్నేహం కలిగిఉన్న ఆ దేశంపాకిస్థాన్ నుండి విముక్తి పొందడంలో భారత్ చేసిన సహాయాన్ని కూడా మరిచినట్టు ఉంది. అస్సాం, బెంగాల్ లాంటి రాష్ట్రాలలో మళ్ళీ వలసలు పెరిగే అవకాశం ఉంది. భారత్ కూడా బంగ్లాలో ఎవరు అధికారంలో ఉన్నవాళ్లతో సర్దుబాటు చేసుకోవాలి.

- భారత అవినాష్, జనగామ

### వికలాంగులకు న్యాయం చేయాలి

**వికలాంగులు** కష్టపడి సంపాదించిన డబ్బులు పొదుపు చేసుకుంటే అవసరానికి అప్పుతీసుకొన్నవారు, సకలాంగులు తిరిగిఇవ్వాడంలో చాలా ఇబ్బందులు పెడుతున్నారు. వికలాంగుల నుండి అప్పులు తీసుకొన్నవారు కూడా అడిగితేదాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారు. వికలాంగులు చాలా కష్టపడి సంపాదించిన డబ్బులు అప్పుగా తీసుకున్నవారు తిరిగి ఇవ్వడంలో వివక్షత చూపుతున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

### రైల్వేలు ప్రజాసేవా వ్యవస్థలు

**భారతీయ** రైల్వేలు ఒకప్పుడు సామాన్యుడి జీవనరేఖగా వెలుగొందాయి. కానీ ప్రస్తుత పరిణామాలు ఆ ప్రజాస్వామ్య స్వరూపాన్ని మసకబారుస్తున్నాయి. గత జూలైనుంచి రాబోయే మార్చి వరకు విడతల వారీగా పెంచిన చార్జీల వల్ల ప్రయాణికులపై దాదాపు రూ.1,300కోట్ల అదనపు భారం పడనుంది. ప్రభుత్వానికి ఇది ఆదాయ వనరుగా కనిపించినా, సామాన్యుడి జేబుకు ఇది పెద్ద చిల్లు. ఆధునికీకరణ పేరుతో సాధారణ రైళ్లను తగ్గించి, ఖరీదైన వేగవంతమైన రైళ్లను పెంచడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రయాణం భారంగా మారుతోంది. చార్జీలు పెరుగుతున్నా రైళ్ల జాప్యం, శుభ్రతలోపం, రద్దీ వంటి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. దీనికి తోడు రైల్వే సేవల్లో ప్రైవేటు భాగస్వామ్యం పెరగడం వల్ల నిర్వహణ వ్యయం పెరిగి, ఆభారం చివరకు ప్రయాణికులపైనే పడుతోంది. రైల్వేలు కేవలం లాభనష్టాల కోసం నడిచే వాణిజ్య సంస్థలు కావు, అవి ప్రజాసేవా వ్యవస్థలు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పరిశ్రమ విద్యాసంస్థల అనుసంధానం

**ప్రస్తుతం** ఉన్న డిగ్రీ, పీజీ సిలబస్‌లో కాలానికి అనుగుణమైన మార్పులు అత్యవసరమయ్యాయి. ఉద్యోగమార్కెట్ పెద్దఎత్తున మారిపోయింది. పరిశ్రమలు నైపుణ్యాలు, ప్రాక్టికల్ పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కోరుతున్నాయి. కానీ మన సిలబస్‌లో ఇంకా పాతసిద్ధాంతాలు, కాలంచెల్లిన మాడ్యూల్స్, ప్రయోగాత్మక శిక్షణకు తక్కువ అవకాశాలు ఉన్నాయి. విద్యార్థి పుస్తక జ్ఞానంతో బయటకు వస్తున్నాడు. కానీపరిశ్రమ అవసరాలకు సిద్ధంగా ఉండటంలేదు. ఫలితంగా చదువుకున్న నిరుద్యోగం పెరుగుతోంది. ప్రభుత్వంముందుగా పరిశ్రమ-విద్యాసంస్థల అనుసంధాన విధానాన్ని బలోపేతం చేయాలి.

- కె.రామారావు, నల్గొండజిల్లా

### సీట్ల కొరత

భారత దేశంలో డిమాండ్ ఉన్న కోర్సులు చదువుకునేందుకు సీట్ల కొరత అలాగే చదివిన చదువులకు ఉద్యోగాల కొరత ఉంది. ఎంబీబీఎస్ , ఇంజనీరింగ్ , ఎంబీఏ, తదితర ఉన్నత చదువులు విదేశాల్లో చదవలసిన పరిస్థితి ఉంది. డిమాండ్ ఉన్న కోర్సుల సీట్‌లను భారత్‌లో పెంచితే విదేశాలకు వెళ్లే అవకాశం ఉండదు. చదివిన చదువులకు తగ్గట్టుగా ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలి.

-డి చాంద్ బాషా, కర్నూలు

## యాసంగికి సన్నద్ధమవుతున్న రైతన్న


బైరబోయిన వెంకటేశ్వర్లు

రాష్ట్రంలో యాసంగి సాగు ఊపందుకుంది. వానాకాలం పంటకు మొంథా తుఫాన్ చేసిన బీభత్సం నుండి తేరుకుంటూ యాసంగి పంటకు రైతులందరూ సన్నద్ధమవుతున్నారు. సాధారణంగా తుఫానులు జూలై, ఆగస్టు నెలలో ఎక్కువగా సంభవిస్తాయి. అప్పుడు పంటవయసు పెట్టిన పెట్టుబడి తక్కువ ఉంటుంది. కానీ ఈసంవత్సరం మొంథా తుఫాన్‌మాత్రం అక్టోబర్ నెల చివరన వచ్చి రైతు చేతికందే పంటను నేలపాలు చేసింది. రైతు ఆరు నెలల కష్టాన్ని బూడిద పాలు చేసింది. ఈ తుఫాన్ రాష్ట్రంలో దాదాపుగా ఆరులక్షల ఎకరాలకు పైగా పంట నష్టం చేసింది. అందులో వరి మూడులక్షల ఎకరాలు, పత్తి లక్షన్నర ఎకరాలు, మొక్కజొన్న, మిగతా పంటలు అన్నికలసి 50 వేలా ఎకరాల వరకు నష్టం చేసింది. ఒక వరంగల్ జిల్లాలోనే రెండు లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం చేసిందని అంచనా వేశారు. వానాకాలం పంట కాలంలో యూరియా కోసం రైతులు పడ్డ తిప్పలు అందరికీ తెలిసేఉంటుంది. ఎరుపెక్కిన పంటను తిరిగి పచ్చగా మార్చి నేలలో నత్రజని శాతాన్ని పెంచడానికి కావాల్సిన యూరియా కోసం పడినపాట్లు అన్నీ ఇన్నీకావు. ఇంతటి కష్టాన్ని గట్టెకి యూరియా సంపాదించి పంటను కాపాడుకుంటే తీరా చేతికొచ్చేసరికి తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయి. ఈ పంట నష్టానికి రైతులకు ప్రభుత్వాల నుండి వచ్చే పరిహారం అంతంత మాత్రమే అని చెప్పాలి. సూర్యుడు అస్తమించిన తిరిగి ఉదయించినట్టుగానే భూమినే నమ్ముకునే రైతులు సాగు చేయాడం ఆపరు. రైతులకు ప్రత్యామ్నాయం లేకనే ఎంత నష్టం జరిగిన మళ్ళీ భూమినే నమ్ముకుంటాడు. వానాకాలం పంటల సాగు వర్షాలపై ఆధారపడిన యాసంగి సాగుకు మాత్రం బోర్లు, బావులు, చెరువులు, రిజర్వాయర్ల ద్వారా వచ్చే నీటి పారకం పైన ఆధారపడుతుంది. వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం ఈ సంవత్సరం సగటు సాధారణ వర్షపాతం 850 మీ.మీగా పడాల్సి ఉంటే ఇప్పటివరకు 1178 మి.మి వర్షపాతం పడింది. ఇది సాధారణం కన్నా 39శాతం ఎక్కువగా నమోదైంది. గత సంవత్సరంతో పోలిస్తే 1045మి.మి కన్నా ఎక్కువ. రాష్ట్రవ్యాప్తంగా 4జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైతే 29 జిల్లాలో అధిక వర్షపాతం నమోదైంది. ఈ అధిక వర్షపాతం వల్ల భూగర్భ జలాల నీటిమట్టంకూడా పెరిగింది. ప్రస్తుతం బావులు, చెరువులు, రిజర్వాయర్లు నీటితో కలకలలాడుతున్నాయి. అలగే రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యం గత ఏడాది డిసెంబర్ చివరి నాటికి 790 టీఎంసీలు ఉంటే అది ప్రస్తుతానికి 840 టీఎంసీలుగా ఉంది. రాష్ట్రంలో సరాసరి భూగర్భ జలలా నీటి మట్టం నవంబర్ చివరి నాటికి అత్యల్పంగా నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రౌండ్ లెవల్ నుండి 1.89 మీటర్ లోతులో ఉంటే అత్యధికంగా భూపాలపల్లి జిల్లాలో 7.71 మీటర్ లోతులో ఉన్నాయి. రాష్ట్ర సరాసరి భూగర్భ జలాల నీటి మట్టం 4.41 మీటర్‌గా ఉంది. ఇది గతడేది నవంబరు చివరినాటికి 6.05 మీటర్‌గా ఉండేది. ఈ గణాంకలన్నీ యాసంగి సాగుకు కావాల్సిన నీటిలభ్యత పుష్కలంగా ఉంది అనే చెబుతున్నాయి. ఒకప్పుడు పత్తి ఏడాది పంటగా ఉండేది ఇప్పుడు ఆరు నెలల పంటగా మారింది. గత పది సంవత్సరాలుగా వర్షాలు పుష్టిగా పడటంతో పత్తి పంట వానాకాలానికే పరిమితమై యాసంగిలో మొక్కజొన్న పంటను వేస్తున్నారు. ఇప్పుడు యాసంగిలో వరి, మొక్కజొన్న ప్రధాన పంటలుగా సాగవుతున్నాయి. యాసంగిలో సాధారణ సాగు భూమి 68.67 లక్షలుగా అంచనా వేస్తే డిసెంబరు ముడోవారానికి 8.20 ఎకరాలలో పంట సాగు మొదలైంది. వరి పంట 51 లక్షల ఎకరాలకు గాను లక్ష ఎకరాలు, మొక్కజొన్న ఆరున్నర లక్షల ఎకరాలకు గాను నాలుగులక్షల ఎకరాలలో సాగు మొదలైంది. లక్షన్నర ఎకరాలు శనగ సాగు ఐతే మిగిలినవి పప్పుధాన్యాలు సాగు అవుతున్నాయి. ఇప్పటివరకు 26 జిల్లాలో 25 శాతం లోపు 6 జిల్లాలో 25 శాతం పైగా సాగు జరుగుతుంది. పంట చేతికందే వరకు రైతు ముందున్నవి ప్రకృతి విపత్తులు ఒక సమస్య ఐతే మానవ విపత్తులు మరో సమస్య. యాసంగి పంట చేతికొచ్చే వేసవికాలంలోనే ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయి. ఇవి వరి మొక్కజొన్న పంటలతో పాటు మామిడి తోటలకు తీవ్ర నష్టం చేస్తాయి. స్వార్థం లేని పుడమి పంటనివ్వడానికి సిద్ధంగా ఉన్న ధన దాహానికి మానవ స్వార్థపూరితమైన ఆలోచనలు రైతులకు ఎక్కువ నష్టం చేస్తున్నాయి. పంట ప్రారంభంలోనే నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల సమస్య ఒక వైపు ఐతే దిగుబడి అయిన పంటకు గిట్టుబాటు ధర లేక దళారుల మధ్య మోసపోవడం మరోసమస్య. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి సాయం క్రింద రైతు భరోసా అందిస్తున్న, ప్రధానంగా నకిలీ విత్తనాల తయారీని నిర్మూలిస్తు యాసంగిపంటకు కావాల్సిన ఎరువులు, యూరియా, విద్యుత్‌ను అందుబాటులో ఉంచడంపై దృష్టిపెట్టాలి. అలాగే వానాకాలంలాగా యూరియా కొరత లేకుండా చూస్తూ అవసరానికి కావాల్సిన యూరియా సరఫరాచేస్తూ పరిమితికి మించి వాడితే భూమిలో ఆమ్లశాతం పెరుగుతుందని, దాని పర్యవసానాల పైఅలాగే పంటకు తగ్గట్టుగా నేలలోపోషకాలు వృద్ధిపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరంఉంది. ●

## గ్రామీణాభివృద్ధికి అడుగులు పడేనా?

తిప్పర్తి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కొలువుదీరిన 12,702 మంది సర్పంచులు, 1,11,803 మంది వార్డు సభ్యులు గ్రామ పాలనలో కీలక బాధ్యతలు చేపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీ అనేది పునాదివంటిది. గ్రామ పంచాయతీ బలంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధిబాటలో నడు స్తుంది. అలాంటి గ్రామ పంచాయతీలకు నాయకత్వం వహించే సర్పంచుల పాత్ర అత్యంత కీలకం. అయితేగ్రామాభివృద్ధి అనేది మాటల్లో కాకుండా కార్యరూపంలోకి రావాలంటే సర్పంచులు అనేక సవాళ్లను ఎదుర్కొని, అవగాహనతో, నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ సర్పంచుల ముందు నిలిచే మొదటి పెద్ద సవాలు అభివృద్ధి పట్ల సరైన అవగాహన లేకపోవడం. చాలా మంది సర్పంచులు ప్రజాభిమానంతో ఎన్నికైనా, పాలనా విధానాలు, ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగం, చట్టపరమైన అంశాలపై పూర్తి స్థాయి అవగాహన లేకపోవడం కనిపిస్తోంది. ఫలితంగా గ్రామానికి రావాల్సిన నిధులను సద్వినియోగం చేయలేకపోవడం, లేదా పథకాలను పూర్తిగా అమలు చేయలేకపోవడం జరుగుతోంది. కాబట్టి గ్రామాభివృద్ధి కోసం ముందు సర్పంచులే శిక్షణపొందాల్సిన అవసరంఉంది. నిధుల కొరత మరో ప్రధాన సమస్య. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు వస్తున్నా అవి చాలవు. రోడ్లు, తాగు నీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాలు వంటి అనేక అవసరాలకు ఒకేసారి నిధులు అవసరం అవుతాయి. కానీ పరిమిత నిధులతో అన్ని పనులు చేయడం సర్పంచులకు పెద్ద సవాలుగా మారుతోంది. అంతేకాకుండా, కొన్నిసార్లు నిధులు ఆలస్యంగా రావడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. నిధులు వచ్చినా వాటి సరైన వినియోగం కూడా ఒక పెద్దసమస్యే. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, అధికారులపై ఆధారపడాల్సి రావడం వల్ల కొన్ని చోట్ల అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఇది గ్రామాభివృద్ధికి పెద్దఅడ్డంకిగా మారుతోంది. సర్పంచులు నిజాయితీగా ఉన్నా, వ్యవస్థలోని లోపాలవల్ల ప్రజల్లో వారి మీదనమ్మకం తగ్గేపరిస్థితి ఏర్పడుతోంది. గ్రామాభివృద్ధిలో మరోసవాలు ప్రజల భాగస్వామ్యం లేకపోవడం. అభివృద్ధిఅనేది కేవలం సర్పంచి బాధ్యత మాత్రమే కాదు. గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలి. కానీ చాలా గ్రామాల్లో ప్రజలు సమావేశాలకు రాకపోవడం, గ్రామసభలను పట్టించుకోకపోవడం కనిపిస్తోంది. ఫలితంగా సర్పంచులు తీసుకునే నిర్ణయాలకు పూర్తిమద్దతు లభించడంలేదు. ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. రాజకీయ జోక్యం కూడా సర్పంచుల పనితీరును ప్రభావితం చేసే అంశం. గ్రామస్థాయిలోనే వర్గపోరులు, రాజకీయ విభేదాలు సర్పంచుల ముందున్న పెద్ద సమస్య. అభివృద్ధి పనులను రాజకీయ కోణంలో చూసి అడ్డుకోవడం, వ్యక్తిగత లాభనష్టాల కోసం పనులను నిలిపివేయడం జరుగుతోంది. దీనివల్ల గ్రామానికి మేలు చేసే పనులు కూడా ఆలస్యమవుతున్నాయి. ఇక అధికారులతో సమన్వయం లోపించడం కూడా ఒక సవాలే. గ్రామ పంచాయతీకి సంబంధించిన పనుల్లో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీర్లు, ఇతర శాఖల అధికారులు కీలక పాత్ర పోషిస్తారు. వీరితో సమన్వయం సరిగా లేకపోతే పనులు ముందుకు సాగవు. కొన్నిసార్లు అధికారుల నిర్లక్ష్యం, ఆలస్యంవల్ల సర్పంచులు ప్రజల విమర్శలకు గురవుతున్నారు. అయితే ఈ సవాళ్ల మధ్య సర్పంచులు చేయాల్సిన బాధ్యతలు మరింత పెరుగుతున్నాయి. కేవలంప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా స్థానికంగా నిధులు సృష్టించుకోవడం నేటి అవసరం. గ్రామపంచాయతీ పరిధిలోని మార్కెట్లు, వారపుసంతలు, దుకాణాలు, ప్రకటనల ద్వారా ఆదాయం పెంచుకోవచ్చు. ఆస్తిపన్ను, నీటి పన్నువంటి వాటిని సమర్థవంతంగా వసూలు చేయడంద్వారా కూడా గ్రామానికి ఆదాయం సమకూర్చుకోవచ్చు. ఈ విషయంలో సర్పంచులు ధైర్యంగా, పారదర్శకంగా వ్యవహరించాలి. అలాగే సాంకేతిక పరిజ్ఞానం వినియోగం కూడా ఎంతో అవసరం. డిజిటల్ పాలన, ఆన్‌లైన్ దరఖాస్తులు, పారదర్శక లెక్కల నిర్వహణ ద్వారా గ్రామపాలన మరింత సమర్థవంతంగా మారుతుంది. యువతను గ్రామాభివృద్ధిలో భాగస్వాములుగా చేయడం ద్వారా కొత్త ఆలోచనలు, కొత్తమార్గాలు ముందుకువస్తాయి. మొత్తంగా చూస్తే, తెలంగాణ గ్రామ సర్పంచుల ముందు ఉన్న సవాళ్లు అనేకమైనా, అవి అధిగమించలేనివి కావు. సరైన అవగాహన, నిజాయితీ, ప్రజల భాగస్వామ్యం, అధికారులతో సమన్వయం, స్థానిక నిధుల సృష్టివంటి అంశాలపై దృష్టి సారిస్తే గ్రామాభివృద్ధిసాధ్యమే. గ్రామం అభివృద్ధిచెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆ అభివృద్ధికి పునాది వేయాల్సిన బాధ్యత గ్రామ సర్పంచులదే. ●




మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దేశ భద్రతలో రాజీ లేదు



## 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచానికి చాటిచెప్పాం

ప్రగతి సంవత్సరంగా నిలిచిన 2025

దేశ భవిష్యత్తుకు యువతే ప్రధాన బలం

యువశక్తితోనే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యం

మన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

నరసాపురం అల్లికలు ప్రత్యేకంగా ప్రస్తావన



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీపడబోమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. 'మన్‌కీ బాత్'129వ ఎపిసోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. ఇందులో భాగంగా 2025లో భారతదేశం సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచ దేశాలకు తన బలాన్ని చూపించిందని చెప్పారు. దేశంలోని ప్రతిపౌరుడికి ఈ ఆపరేషన్ గర్వకారణంగా మారిందన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌ను మారుతున్న భారతావనిగా అభివర్ణించి, సైనిక విజయాన్ని దేశవ్యాప్త దేశభక్తిని పెంచిన ఘటనగా ప్రధాని ప్రశంసించారు. ఈ ఏడాది భారత్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చూపిన ధైర్యం, స్వదేశీ ఆయుధాలు, టెక్నాలజీ ఉపయోగం ద్వారా సాధించిన విజయాలను మోడీ ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశం ఉగ్రవాదాన్ని రూపుమాపే నిర్ణయాన్ని చాటిందని, ఇది కేవలం సైనిక చర్య కాదు.. మారుతున్న భారత్ బలాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. నేటి భారత్ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చిందని అన్నారు. అంతేకాకుండా, గిర్ అడవుల్లో ఆసియాటిక్ సింహాల సంఖ్య పెరుగుదల, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలను కూడా ప్రధాని ప్రస్తావించారు.

2025 సంవత్సరం అన్ని రంగాల్లో భారత్ గణనీయమైన ప్రగతిని సాధించిన సంవత్సరంగా నిలిచిందని ప్రధాని తెలిపారు. దేశ భవిష్యత్తుకు యువతే ప్రధాన బలమని, యువశక్తితోనే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని పేర్కొన్నారు. స్టార్టప్‌లు, వ్యవసాయం, ఫిట్‌నెస్ వంటి రంగాల్లో యువత వినూత్న ఆవిష్కరణలతో ముందుకు వస్తోందని, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని సూచించారు. క్రీడల్లో కూడా ఈ ఏడాది భారత్ గణనీయమైన విజయాలు సాధించిందని తెలిపారు. నూతన సంకల్పాలు, స్పష్టమైన లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్:2026 జనవరి 12న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ రెండో ఎడిషన్ జరగనున్నదని ప్రధాని తెలిపారు. యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలను ఎలా పంచుకోవాలో సూచించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇందులో ప్రధాన మంత్రి స్వయంగా పాల్గొననున్నట్లు వివరించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు యువత ఆలోచనలను ఆచరణలోకి తేవడానికి దోహదపడుతున్నాయని తెలిపారు. ఐఐఎస్‌సీకి చెందిన గీతాంజలి, దుబాయ్‌లోని కన్నడ పాఠశాల, జమ్మూ-కాశ్మీర్ సాంస్కృతిక వారసత్వంవంటి అనేక ప్రేరణాత్మక ఉదాహరణలను ప్రధాని ప్రస్తావించారు.

వందేమాతరం గేయం 150 ఏళ్ల పూర్తి చేసుకున్నప్పుడు కూడా దేశ ప్రజల్లో ఇదే స్ఫూర్తి కనిపించిందని ప్రధాని చెప్పారు. క్రీడలపరంగా కూడా ఈ ఏడాది చిరస్మరణీయమని మోడీ అన్నారు. 12 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకుందని, మహిళల క్రికెట్ జట్టు మొదటిసారి వన్డే ప్రపంచకప్ గెలుచుకుందని తెలిపారు. మహిళల అంధుల జట్టు టీ20 ప్రపంచ కప్పు గెలుచుకొని చరిత్ర సృష్టించిందని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలోనూ ఈ ఏడాది భారత్ తన ప్రతిభను చాటుకుందని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాను ఆయన ప్రశంసించారు. మహా కుంభమేళాకు కోట్లాదిమంది తరలివచ్చారని, ఆ సంఖ్యను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని ప్రధాని తెలిపారు. అయోధ్య రామాలయంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం ప్రతి హిందువు గర్వపడేలా చేసిందని చెప్పారు.

ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలను గుర్తుచేశారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపిస్తున్నారని, వోకల్ ఫర్ లోకల్‌ను మరింత బలోపేతం చేయాలని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగంలో శుభాంశు శుక్లా సాధించిన విజయాలతో దేశకీర్తి మరింత పెరిగిందని కొనియాడారు. భారతీయ భాషల ప్రోత్సాహానికి ప్రత్యేకంగా తమిళ భాషకు కాశీ తమిళ సంగమం వంటి కార్యక్రమాల ద్వారా జరుగుతున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు పర్బతి గిరి జీకి నివాళి అర్పించారు. యాంటీబయాటిక్స్ దుర్వినియోగంపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఆరోగ్యంపై జాగ్రత్త అవసరమని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ కళాకారులను అభినందించగా, కచ్ వైట్ రణ్ను భారతదేశ సహజ సౌందర్యానికి ప్రతీకగా పేర్కొన్నారు. ప్రజలకృషి, ప్రేరణాత్మక కథలతో భారత్ 2026 లోకి మరింత ఉత్సాహంగా అడుగుపెడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. 2025లో దేశ ప్రజలు ఏ విధంగా ఐక్యతతో సామరస్యంగా ఉన్నారో అదేవిధంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## ఖాప్ పంచాయతీ కఠిన నిర్ణయాలు

18యేళ్లలోపు వారికి స్మార్ట్‌ఫోన్ నిషేధం

యువతీయువకులు బయటకు వస్తే షార్టులు, హాఫ్ పాంట్లు నిషేధం

సామాజిక బాధ్యతలు గుర్తుచేస్తున్న గ్రామపెద్దలు



**భాగ్‌పట్,(యుపి), డిసెంబరు 28:** సామాజిక విలువల పరిరక్షణ పేరుతో ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్ జిల్లాకు చెందిన థాంబా పట్టి మెహర్ దేశ్ ఖాప్ పంచాయతీ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. యువత దారి తప్పుతోందని, క్రమశిక్షణ లోపిస్తోందని భావించిన ఖాప్ నేతలు విద్యార్థులు, యువత జీవనశైలిపై కఠిన ఆంక్షలు విధించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్లు వాడటం వల్ల చదువుపై శ్రద్ధ తగ్గడమే కాకుండా పెద్దల పట్ల అవిధేయత పెరుగుతోందని ఖాప్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. టీనేజర్లకు మొబైల్ ఫోన్లను నిషేధించారు. బహిరంగ ప్రదేశాల్లో అబ్బాయిలు హాఫ్ ప్యాంట్లు, అమ్మాయిలు షార్ట్స్ ధరించకూడదని ఆదేశించారు. అబ్బాయిలు కుర్తాపైజమా, అమ్మాయిలు సల్వార్‌కమీజ్ వంటి సంప్రదాయ దుస్తులే ధరించాలని సూచించారు. ఇంట్లో ఎలాంటి దుస్తులైనా వేసుకోవచ్చని, కానీ బయటకు వచ్చేటప్పుడు మాత్రం సామాజిక నిబంధనలు పాటించాలని హుకుం జారీ చేశారు. కేవలం యువతపైనే కాకుండా వివాహ వేడుకల విషయంలోనూ ఖాప్ పంచాయతీ కీలక మార్పులు సూచించింది. వివాహాలు మ్యారేజ్ హాళ్లలో కాకుండా గ్రామాల్లో లేదా సొంత నివాసాల్లోనే జరుపుకోవాలని పేర్కొంది. మ్యారేజ్ హాల్ కల్చర్ వల్ల కుటుంబ బంధాలు బలహీనపడుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. పెళ్లి పత్రికల ముద్రణ ఖర్చును తగ్గించేందుకు వాట్సాప్ ద్వారా ఆహ్వానాలు పంపడం ఉత్తమమని స్పష్టం చేశారు. ఖాప్ పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయాలకు రాజకీయ నాయకుల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత చౌదరి యశ్‌పాల్ సింగ్, ఆర్ ఎల్‌డీ ఎంపీ రాజ్‌కుమార్ సాంగ్వాన్ ఈ నిర్ణయాలను సమర్థించారు. సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడేందుకు ఇటువంటి నిర్ణయాలు అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ నియమాలను ఉత్తరప్రదేశ్ అంతటా అమలు చేసేందుకు ఇతర ఖాప్ కౌన్సిళ్లతో కూడా చర్చలు జరుపుతామని ఖాప్ ప్రతినిధులు తెలిపారు.

## పెళ్లికాకుండానే గర్భం దాలిస్తే రూ.38 వేలు జరిమానా

చైనాలోని యునాన్ గ్రామపెద్దల కఠిన కార్యాచరణ



**యునాన్(చైనా)డిసెంబరు 28:** నగరాలలో నాగరికత పేరుతో సహజీవనం, వివాహానికి ముందే గర్భం దాల్చడం, ప్రేమ పెళ్లిళ్లు సాధారణంగా మారిపోయాయి. ఇలాంటి వ్యవహారాలను తమ గ్రామంలోకి అడుగుపెట్టకుండా చేసేందుకు చైనాలోని యునాన్ రాష్ట్రం లిన్‌కాంగ్ జిల్లాలో ఓ గ్రామస్థులు కఠినమైన నిబంధనలను పెట్టుకున్నారు. సామాజిక బాధ్యతలను గుర్తుచేస్తూ గ్రామపెద్దలు కఠిన కార్యాచరణ అమలుచేసేందుకు నడుం బిగించారు. ఈమేరకు గ్రామ పెద్దలు ఓ తీర్మానం చేసి కొన్ని రూల్స్ నిర్ణయించారు. గ్రామంలో ఎవరైనా వివాహం కాకుండా కలిసి ఉంటే ఏటా 500 యువాన్లు భారత కరెన్సీలో సుమారు రూ.6 వేలు జరిమానాగా చెల్లించాలని నిర్ణయించారు. అదేవిధంగా, పెళ్లి కాకుండానే గర్భం దాల్చిన యువతి 3,000 యువాన్లు అంటే రూ.38,472, పెళ్లి అయిన తర్వాత 10 నెలల లోపే బిడ్డకు జన్మనిచ్చినా ఇంతే మొత్తం ఫైన్ కట్టాలని పేర్కొన్నారు. ఇతర ప్రాంతానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంటే 1,500 యువాన్లు మన కరెన్సీలో సుమారు రూ.19 వేలు, దంపతులు గొడవపడి గ్రామ పెద్దల వద్దకు వస్తే ఇద్దరూ చెరో 500 యువాన్లు సుమారు రూ.6 వేలు, మద్యం సేవించి గ్రామంలో గొడవ చేస్తే 3 వేల నుంచి 5వేలయువాన్లు రూ.8,472 నుంచి రూ.64,120, నిరాధార ఆరోపణలు, పుకార్లు సృష్టిస్తే 500 నుంచి 1,000 యువాన్లు రూ.6,412 నుంచి రూ.12,824 జరిమానా చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఓబోర్డును తయారు చేసి గ్రామంలోని కార్యాలయం ముందు ఏర్పాటు చేశారు. సంప్రదాయ కుటుంబ విలువలు, నైతికతను కాపాడాలనే ఉద్దేశంతో ఈ నియమాలు అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో వెంటనే ఆ బోర్డును తొలగించారు.

## పుణే మున్సిపల్‌ఎన్నికల్లో గ్యాంగ్‌స్టర్

పోలీస్ బందోబస్తుతో వచ్చి నామినేషన్



**పూణె, డిసెంబరు 28:** పుణెలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు చర్చనీయాంశంగా మారాయి. స్థానిక గ్యాంగ్‌స్టర్, మనవడి హత్య కేసులో ప్రధాన నిందితుడైన బందు అందేకర్ శనివారం నామినేషన్ దాఖలు చేశాడు. ప్రస్తుతం ఎరవాడ సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న అతడు భారీ పోలీసు భద్రత నడుమ ప్రభుత్వ కార్యాలయానికి చేరుకున్నాడు. పోలీసు వ్యాన్‌లో వచ్చిన బందు అందేకర్ చేతులకు తాళ్లు కట్టి ఉండగా, ముఖానికి నల్లటి గుడ్డ కప్పి ఉంది. భవానీ పేటలోని నామినేషన్ కేంద్రానికి తీసుకురాగానే పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ లోపలికి వెళ్లాడు. మనవడు ఆయుష్ కోమ్కర్ హత్య కేసులో అందేకర్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రత్యేక కోర్టు అనుమతి ఇవ్వడంతో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగాడు. అందేకర్ మాత్రమే కాకుండా, ఇదే కేసులో నిందితులుగా ఉన్న అతడి సోదరుడి భార్య లక్ష్మి అందేకర్, కోడలు సోనాలి అందేకర్ కూడా కోర్టు అనుమతితో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పుణె మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు మరో 28 సంస్థలకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి. మాజీ కార్పొరేటర్, బందు అందేకర్ కుమారుడు వనరాజ్ అందేకర్ గతంలో హత్యకు గురయ్యాడు. దీనికి ప్రతీకారంగానే మనవడు ఆయుష్ కోమ్కర్‌ను సెప్టెంబర్ 5న కాల్చి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ దారుణ హత్య వెనుక అందేకర్ గ్యాంగ్ ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి.


## వేధిస్తున్న బిజెపి నేతకు పోలీసులు చెక్



**భోపాల్, డిసెంబరు 28:** అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, బాధితురాలిని బెదిరించాడో నాయకుడు. ఫిర్యాదు చేసినా తనను ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశాడు. మధ్యప్రదేశ్ లోని సత్నా జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. అత్యాచారం చేస్తూ వీడియోలు తీసి నెలల తరబడి వేధింపులకు గురిచేశాడంటూ బాధితురాలు కన్నీళ్లతో న్యాయం చేయాలని వేడుకుంటోంది. తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ నిందితుడు విర్రవీగుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్నా జిల్లా రాంపూర్ బాఘేలన్ నగర్ పరిషత్ కౌన్సిలర్ భర్త అశోక్ సింగ్ అధికార బిజెపికి చెందిన స్థానిక నాయకుడు. ఆరు నెలల క్రితం అశోక్ సింగ్ ఓ మహిళ ఇంట్లోకి చొరబడి, కత్తితో బెదిరించి ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ దృశ్యాలను తన మొబైల్‌లో రికార్డు చేశాడు. అత్యాచారం చేసిన విషయాన్ని బయటకు చెబితే వీడియోను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. ఆమెతో పాటు ఆమె కుటుంబం మొత్తాన్నీ అంతమొందిస్తానని హెచ్చరించాడు. భయంతో బాధితురాలు మౌనంగా ఉండడాన్ని అలుసుగా తీసుకున్న అశోక్ సింగ్ ఆ తర్వాత కూడా వేధింపులకు గురిచేశాడు. ఈ నెల 20న మరోసారి బాధితురాలిని వేధిస్తూ తాను చెప్పినట్లు వినకపోతే వీడియోను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. దీంతో అశోక్ సింగ్‌ను బాధితురాలు నిలదీసింది. వీడియో రికార్డు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పగా అశోక్ సింగ్ అహంకారంతో మాట్లాడాడు. ఎవరికి ఫిర్యాదు చేసినా తనకేమీ కాదని ధీమా వ్యక్తంచేశాడు. తనను అడిగే వారు లేరని విర్రవీగడం వీడియోలో కనిపిస్తోంది. నీ ఇష్టం వచ్చిన చోట ఫిర్యాదు చేసుకో పోలీసులే కాదు ఎవరూ నన్నేమీ చేయలేరు. నాకేం కాదు అంటూ బాధితురాలిని హేళన చేశాడు. బాధిత మహిళ ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ అశోక్ సింగ్ నుంచి తనను కాపాడాలని, అతడికి తగిన శిక్ష పడాలని విజ్ఞప్తి చేసింది. ఈ వీడియో చూసిన స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అశోక్ సింగ్‌కు నేరచరిత్ర ఉందని, అయినా అధికార పార్టీ అండతో అతడు యథేచ్ఛగా తిరుగుతున్నాడని ఆరోపించింది. ఐదు రోజుల క్రితమే పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. నిందితుడి నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణాపాయం ఉందని తమకు ఏమైనా జరిగితే పోలీసులదే బాధ్యతని ఆమె హెచ్చరించింది. బాధితురాలి వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో పోలీసులు సీరియస్‌గా స్పందించారు. నిందితుడు అశోక్ సింగ్ పై కేసు నమోదు చేశారు. దీనిపై సత్నా ఎస్పీ హంసరాజ్ సింగ్ స్పందిస్తూ డిప్యూటీ ఎస్పీ మనోజ్ త్రివేది ఆధ్వర్యంలో ఈ కేసు విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. నిందితుడిని న్యాయస్థానం ముందు నిలబెడతామని, చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చూస్తామని చెప్పారు.


## హమాస్ నిరాయుధీకరణను ఒప్పుకోం

అమెరికా ప్రణాళికలో పాక్ మెలిక



**ఇస్లామాబాద్, డిసెంబరు 28:** గాజాలో ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్‌లో భాగంగా తమ దళాలను పంపించడానికి సానుకూలంగా స్పందించిన పాక్ ఇందుకు ఓ మెలిక పెట్టింది. అమెరికా ప్రతిపాదిత 20 అంశాల ప్లాన్‌లో హమాస్‌ను నిరాయుధీకరించాలన్న పాయింట్‌ను తొలగించినప్పుడే తాము భాగమవుతామంది. ఈ మేరకు పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ (ఐఎస్‌ఎఫ్)లో తమ దేశం భాగం కావడం చాలా సున్నితమైన అంశంగా అభివర్ణించారు. శాంతిని పరిరక్షించే దళంగానే పాకిస్థాన్ కొనసాగుతుందన్నారు. 'మమ్మల్ని శాంతి నెలకొల్పే చర్యలు లేదా హమాస్ నిరాయుధీకరణలో భాగంగా చేయకుండా కేవలం శాంతి పరిరక్షణ చేసేందుకు అయితే ఆ దళంలో సంతోషంగా భాగం అవుతాం. శాంతిని కొనసాగించడంలో మా పాత్ర చాలా పరిమితం' అని పేర్కొన్నారు. అమెరికా ప్రతిపాదిత శాంతి ప్రణాళిక రెండో దశలో హమాస్‌ను నిరాయుధీకర చేయడమే ప్రధాన అంశంగా ఉంది. గాజాలో శాంతి స్థాపించడంలో ఇదే ముఖ్యమైన దశగా అమెరికా విశ్వసిస్తోంది. ఇటీవల అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ గాజాకు బలగాలు పంపుతామని పాకిస్థాన్ ఆఫర్ చేసినట్లు పేర్కొన్నారు దీంతోపాటు పలు దేశాలు కూడా దీనిలో భాగం అయ్యేందుకు ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు.

## 1 నుంచి గుజరాత్‌లో అంతర్జాతీయ పుష్పప్రదర్శన



**అహ్మదాబాద్, డిసెంబరు 28:** కొత్తసంవత్సరం జనవరి మొదటితేదీనుంచీ గుజరాత్‌లోని అహ్మదాబాద్ రివర్‌ఫ్రంట్ వెంబడి అంతర్జాతీయ పుష్పాల ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. రకరకాల పూలతో ఈ నెలరోజులు సందర్శకులను ఆకర్షించేదిశగా గుజరాత్‌లో ప్రతి ఏటా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఉదయంనుంచి సాయంత్రంవరకూ ఈ ప్రదర్శననిర్వహిస్తారు. అహ్మదాబాద్ మున్సిపల్‌కార్పొరేషన్ ఈ ఎగ్జిబిషన్ నిర్వహణను పర్యవేక్షిస్తోంది. సబర్మతి రివర్‌ఫ్రంట్‌వద్ద ఎల్లిస్‌బ్రిడ్జ్, సర్దార్ బ్రిడ్జిల మధ్యలో ఈ పూల ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. ఆటో, క్యాబ్, సిటీబస్సులకు సైతం ఈ ప్రాంతం అనువుగా ఉంటుంది. ప్రపంచంలోని వివిధ రకాల పూలమొక్కలు, పుష్పాలతోపాటు వివిధ జంతువులు, పక్షుల రూపంలో అలంకరించిన పుష్పాలు, గార్డెనింగ్ వంటివి సందర్శకులను కనువిందుచేస్తాయి. ప్రకృతి ప్రేమి కులకు ఈ ఫ్లవర్‌షో వీనుల విందుచేస్తుందని నిర్వాహకులు చెపుతున్నారు.

## దౌత్యం విఫలమైతే ఇక ఉక్రెయిన్‌పై సైనిక చర్యలే..



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరిక

**మాస్కో, డిసెంబరు 28:** ఉక్రెయిన్‌పాలకులకు శాంతియుత మార్గంలో వివాదాన్ని పరిష్కరించుకోవడం ఇష్టం లేదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విమర్శించారు. ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ దౌత్యం విఫలమైతే ప్రత్యేక సైనిక చర్య తప్పదని, లక్ష్యాలన్నింటినీ బలప్రయోగం ద్వారానే సాధిస్తామని హెచ్చరించారు. పుతిన్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలోనే రష్యా దళాలు ఉక్రెయిన్‌పై కనీవినీ ఎరుగని రీతిలో దాడులకు తెగబడ్డాయి. రాత్రంతా జరిగిన ఈ దాడుల్లో సుమారు 500 డ్రోన్లు, 40 క్షిపణులను రష్యా ప్రయోగించింది. ఈ భీకర దాడిలో ఒకరు మృతి చెందగా, 27 మంది గాయపడ్డారు. రష్యాకు యుద్ధం ఆపే ఉద్దేశంలేదనడానికి ఈ 10 గంటల విధ్వంసమే నిదర్శనమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధానికి ముగింపు పలికే మార్గాలను వెతకడానికి జెలెన్‌స్కీ నేడు అమెరికాలో డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఫ్లోరిడాలో జరగనున్న ఈ సమావేశంలో భద్రతా హామీలు, వివాదాస్పద ప్రాంతాలపై చర్చించనున్నారు. ట్రంప్‌తో భేటీకి ముందు కెనడా చేరుకున్న జెలెన్‌స్కీ శాంతి స్థాపన కోసం తాము చేస్తున్న ప్రయత్నాలకు రష్యా అడ్డుతగులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా జరుపుతున్న దాడులను కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ఆయన అమానవీయమైనవ్విగా అభివర్ణించారు. శాంతి స్థాపన జరగాలంటే రష్యా సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ఉక్రెయిన్ పునర్నిర్మాణం కోసం కెనడా ప్రభుత్వం 2.5 బిలియన్ కెనడియన్ డాలర్ల సుమారు 1.82 బిలియన్ యూఎస్ డాలర్లు భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.


## పాక్‌తో అమెరికా 'ఖనిజ' బంధం

యుఎస్ లోకోమోటివ్‌లను కొనుగోలు చేయనున్న పాక్



**ఇస్లామాబాద్, డిసెంబరు 28:** అమెరికా-పాకిస్థాన్ వాణిజ్య బంధం మరింత బలపడుతోంది. ఈ క్రమంలో అమెరికా తన లోకోమోటివ్ రైళ్లను పాక్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేపట్టినట్లు తెలుస్తోంది. దీంతోపాటు పాకిస్థాన్‌లో అరుదైన ఖనిజాల అన్వేషణకు కూడా సమష్టిగా కృషి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని పాక్ పత్రిక ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ తన కథనంలో పేర్కొంది. ఈ యేడాది అక్టోబరులో పాక్ ఆర్థికమంత్రిమహమ్మద్ ఔరంగజేబు వాషింగ్టన్‌ను సందర్శించినప్పుడు వీటిపై చర్చలు మొదలయ్యాయి. ఆ తర్వాత నుంచి అమెరికాక ప్రయోజనాలు కల్పించేలా పాక్ అధికారులు చర్చలు చేపట్టారు. అధ్యక్షుడు ట్రంప్‌నకు సలహాదారు అయిన రేమాండ్ ఎమోరి కాక్స్, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల విషయంలో సలహాదారు అయిన రికీ గిల్ స్వయంగా పాక్‌తో చర్చలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అమెరికా తయారీ లోకోమోటివ్‌లను పాక్ కొనుగోలు చేయాలని గిల్ కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాక్ ఆ దేశం తయారీ 55 లోకోమోటివ్‌లను వాడుతోంది. కాకపోతే ప్రస్తుతం పాక్ రైల్వే వద్ద తగినంత నగదు లేదు. స్టార్‌లింక్ ఇంటర్నెట్ అనుమతులను కూడా సానుకూలంగా పరిశీలించాలని కూడా రికీ గిల్ కోరినట్లు సమాచారం. ఈ క్రమంలో అమెరికన్ కంపెనీలపై పాకిస్థాన్ 5 శాతం డిజిల్ పన్నును కూడా తొలగించింది. ఖనిజాల రంగంలో పెట్టుబడి పెట్టేందుకు అమెరికా 135 బిలియన్ డాలర్లను సిద్ధం చేసింది. ఈ క్రమంలో బలోచిస్థాన్‌లోని రెకో డిక్ మైనింగ్ కంపెనీకి 1.25 బిలియన్ డాలర్లను తమ దేశ ఎగ్జిమ్ బ్యాంక్ ద్వారా అమెరికా మంజూరు చేయించింది. ఇక పాకిస్థాన్ ఖనిజాల నిల్వలను గుర్తించే విషయంలో, కృత్రిమ మేధ అభివృద్ధిలో అమెరికా-పాక్ కలిపి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ యేడాది పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ అమెరికా పర్యటనతో ఇరు దేశాల సంబంధాల్లో భారీ మార్పులు చోటుచేసుకొన్నాయి.

## ప్రపంచంలోనే అత్యంత పొడవైన చేతిరాత బైబిల్



**తిరువనంతపురం, డిసెంబరు 28:** ప్రపంచంలోనే అత్యంత పొడవైన, చేతితో రాసిన బైబిల్ ఆవిష్కరణకు సిద్ధమైంది. ఏకంగా 100కిలోమీటర్ల పొడవున్న ఈ బృహత్తర బైబిల్‌ను కేరళలోని త్రిసూర్‌లో ఆది వారం కార్డినల్ మార్ జార్జ్ కూవక్కాడ్ ఆవిష్కరించనున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి సేక్రేడ్ హార్ట్ ఆఫ్‌అవర్ లేడీ ఆఫ్ సారోస్ బసిలికా ప్రాంగణం వేదిక కానుంది. 2025 జూబ్లీ ఇయర్ వేడుకలు, త్రిసూర్ బసిలికా శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మొత్తం 2,025 మంది భక్తులు, ప్రతినిధులు కలిసి ఈ బైబిల్‌ను చేతితో రాయడం విశేషం.


## సంక్షిప్తంగా..

### 'సిందూర్' వేళ బంకర్‌లో దాక్కోమన్నారు: పాకిస్థాన్ అధ్యక్షుడు




**ఇస్లామాబాద్, డిసెంబరు 28:** పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే ఈ క్రమంలోనే అక్కడ అగ్ర నాయకత్వానికి వణుకుపట్టినట్లు తెలిసింది. భారత్ ఆపరేషన్ నేపథ్యంలో బంకర్‌లోకి వెళ్లిపోవాలని తమ సైన్యం సూచించిన మాట వాస్తవమేనని పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ అంగీకరించారు. ఇటీవల ఓ బహిరంగ సభలో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. 'మిలటరీ సెక్రటర నా దగ్గరకు వచ్చి ఆపరేషన్ సిందూరు పేరుతో బారత్ దాడులు చాస్తోంది. యుద్ధం ప్రారంభమైంది. బంకర్లోకి వెళ్దాం' అని తనను అప్రమత్తం చేసినట్టు జర్దారీ వెల్లడించారు. అయితే, ఆయన సలహాను తాను తిరస్కరించానని చెప్పారు. పాక్, పిఒకెలలోని సైనిక, ఉగ్ర శిబిరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ సైన్యం మే7న ఆపరేషన్ చేపట్టింది. పలు ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.

### ఆధ్యాత్మిక యాత్రను పూర్తిచేసిన ఎంపి కంగనా రనౌత్




**సిమ్లా, డిసెంబరు 28:** ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తన దశాబ్దకాల ఆధ్యాత్మిక యాత్ర ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 12 జ్యోతిర్లింగాలను ఆమె దర్శించుకున్నారు. భీమశంకర జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడంతో తన యాత్ర పూర్తయిందని ఆదివారం సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. కంగనా తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కొన్ని ఫొటోలను పోస్ట్ చేశారు. సంప్రదాయ దుస్తుల్లో శివలింగానికి పాలాభిషేకం చేస్తూ, పూజల్లో పాల్గొన్న చిత్రాలను పంచుకున్నారు. మహాదేవుడి దయ, నా పూర్వీకుల పుణ్య కర్మల వల్ల ఈరోజు నేను 12 జ్యోతి ర్లింగాల దర్శనాన్ని పూర్తి చేశాను. పదేళ్లకు పైగా సాగిన నా యాత్ర భీమశంకర దర్శనంతో ముగిసింది. మొదట్లో ప్రయాణాల్లో యాదృచ్ఛికంగా దర్శనాలు జరిగాయి. కానీ ఇటీవల గట్టి నిర్ణయం తీసుకుని అన్నింటినీ పూర్తి చేయాలనుకున్నానని కంగనా తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

### హిందువుల నిరసనను అడ్డుకున్న ఖలిస్థానీలు



**లండన్,డిసెంబరు 28:** లండన్ లోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బంగ్లాదేశ్‌లో ఇటీవల మైనారిటీ హిందువులపై మూకదాడులు, హత్యలు జరుగుతున్న విషయం తెలిసిందే. హిందువులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ దాడులను నిరసిస్తూ లండన్‌లోని హిందువులు బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. బంగ్లాదేశ్ లోని మైనా రిటీలకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన హిందువులు ఈ నిరసన కార్యక్రమం చేపట్టగా ఖలిస్థానీ వేర్పాటువాదులు దీనిని అడ్డుకున్నారు. పెద్ద సంఖ్యలో బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం వద్దకు చేరుకుని భారత వ్యతిరేక నినాదాలు చేస్తూ భయాందోళనలు సృష్టించారు. ఖలిస్థానీ జెండాలు ఎగురవేస్తూ నినాదాలు చేశారు. రెండు గ్రూపులు పోటాపోటీగా నినాదాలు చేస్తుండడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

### మంచు తుపానుతో అమెరికాలో ఎమర్జెన్సీ విధింపు



**న్యూయార్కు, డిసెంబరు 28:** అమెరికాలోని ఈశాన్య ప్రాంతం, గ్రేట్ లేక్స్ పరిసరాల్లో మంచుతుపాను బీభత్సం సృష్టిస్తోంది. శుక్రవారం సాయంత్రం నుంచి మొదలైన మంచువర్షం తీవ్ర రూపందాల్చింది. దీనితో ఈశాన్యప్రాంతాల్లోతుపాను అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. మధ్యాహ్న సమయానికి అమెరికావ్యాప్తంగా దాదాపు5,580 విమానాలు ఆలస్యంగా నడవగా, కనీసం 860విమానాలు పూర్తిగా రద్దయ్యాయి. ముఖ్యంగా న్యూయార్క్ మెట్రోపాలిటన్ పరిధిలోని మూడుప్రధాన విమానాశ్రయాలపై దీనిప్రభావం తీవ్రంగా పడింది. పరిస్థితి తీవ్రతను గమనించిన న్యూయార్క్, న్యూజెర్సీ గవర్నర్లు ఆయా రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ (అత్యవసర స్థితి) ప్రకటించారు.

### కొడుకు కావాలన్న కోరికతో కూతుర్ని హత్యచేసిన తల్లి

**నవీముంబయి, డిసెంబరు 28:** నవీ ముంబైలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. కొడుకు కావాలన్న బలమైన కోరికతో ఓ తల్లి తన ఆరేళ్ల కన్నకూతురిని కిరాతకంగా హత్య చేసింది. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన ఆమెను కళంబోలి పోలీసులు అరెస్ట్‌చేశారు. గురుసంకల్ప్ సొసైటీలో నివసించే సుప్రియా మహాముల్కర్ (30)ఈ నెల 23న తన కుమార్తె మాన్సి(6) అనారోగ్యంతో చనిపోయిందని పోలీసులకు తెలిపింది. పాప మృతిపై అనుమానం వచ్చిన పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. ఊపిరాడకుండా చేయడంవల్లే చిన్నారి చనిపోయినట్లు పోస్టుమార్టం నివేదికలో తేలడంతో పోలీసులు హత్య కేసునమోదు చేశారు. అనంతరం సుప్రియను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించింది. కొడుకు పుట్టాలనే కోరికతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు ఆమె ఒప్పుకుంది.



## ఎఐ కళ్ల జోళ్లు పంపిణీ

వెల్లవ (నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా వెల్లవ మండలం మాముదూరు గ్రామంలోని అబ్బూరి మహాలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్, అచల గ్రూప్ ఆధ్వర్యం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కళ్ళ జోళ్ళను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్ళ జోళ్ళ నిర్వహణలో కిమ్స్ ప్రతినిధులు అచల గ్రూప్ ప్రతినిధులు సంయుక్తంగా కొన్ని రోజులు శిక్షణ ఇస్తారని తెలిపారు. అంధత్వం కలిగిన వారు మరొకరి సహాయంతో వారి పనులు చేసుకుంటారని అన్నారు. అయితే నేడు అంధత్వం కలిగిన వారికి ఎలాంటి సహాయకులు లేకుండా వారే వారి పనులు చేసుకోవడానికి ఏఐ గ్లాసులు ఎంతో ఉపయోగ పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచల గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ రవితేజ, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ సంస్థ నుండి వెంకటరావు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ జిల్లా సెక్రటరీ కోటేశ్వరరావు, ఆత్మకూరు ఆర్డీఓ బి.పావని, ప్రముఖ వైద్యనిపుణులు బొల్లినేని భాస్కరరావు, బొల్లినేని శ్రీనివాసులు, ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళూరి గిరినాయుడు, బొల్లినేని ఆసుపత్రి సిబ్బంది, అచల గ్రూప్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



## చెట్టును ఢీకొన్న కారు

### విశాఖ వాసులు ఇద్దరు దుర్మరణం

### గజపతినగరం రైల్వే జంక్షన్ వద్ద ఘటన

గజపతినగరం (విజయనగరం జిల్లా), డిసెంబరు 28 ప్రభాతవార్త: విజయనగరం జిల్లాలోని గజపతినగరం రైల్వే స్టేషన్ జంక్షన్ సమీపంలో 26వ నెంబర్ జాతీయ రహదారి వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చింత చెట్టును బలంగా ఢీకొనడంతో, కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులిద్దరూ విశాఖపట్నంలోని కంచరపాలెం ప్రాంతానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నంలోని కంచరపాలెం ఏరియాకు చెందిన పొట్నూరు వినయ్ కుమార్(35) యల్లబిల్లి దినేష్ (24)లు తమ వ్యాపారంలో భాగంగా బేకరీ ఐటమ్స్ తీసుకుని ఏపీ39డి 2851 నెంబర్ గల వ్యాన్‌లో 27వ తేదీ(శనివారం) సాయంత్రం ఒరిస్సా రాష్ట్రంలోని రాయగడకి వెళ్లారు. అక్కడ బేకరీ ఐటమ్స్ అప్పగించి, తిరిగి ప్రయాణంలో విశాఖపట్నం బయలు దేరారు. ఈ క్రమంలో 28 వ తేదీ (ఆదివారం) తెల్లవారు జాము 4 గంటల ప్రాంతంలో గజపతినగరం రైల్వే స్టేషన్ జంక్షన్ సమీపంలో చింత చెట్టుని బలంగా ఢీకొన్నారు. దీంతో డ్రైవింగ్ చేస్తున్న పొట్నూరు వినయ్ కుమార్, పక్క సీట్లో కూర్చున్న దినేష్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కారు నుజ్జునుజ్జయింది. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకొని, ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కారులో చిక్కుకున్న ఇద్దరి మృతదేహాలను బయటికి తీసి పోస్ట్ మార్టం నిమిత్తం విజయనగరం పెద్ద ఆస్పత్రికి తరలించారు. మృతులు వినయ్ కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు కాగా, దినేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎల్లబిల్లి శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

## మట్టి అక్రమార్కుల దాష్టీకం

### అడ్డుకునేందుకు వెళ్లిన అధికారులపై ప్రొక్లెయిన్‌తో దాడి... తమిళనాడు కృష్ణగిరి జిల్లాలో ఘటన

కుప్పం, డిసెంబరు 28 ప్రభాతవార్త: జిల్లా కలెక్టరు ఆదేశాలతో చెరువు వద్ద మట్టి అక్రమ రవాణా అడ్డుకునేందుకు వెళ్లిన ఓ తహశీల్దార్, ఉప తహశీల్దార్‌లపై ఓ డ్రైవర్ ప్రొక్లెయిన్‌తో దాడి చేసి ఎక్కించబోయి హత్యాయత్నంకు పాల్పడిన సంఘటన తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి జిల్లా పోచంపల్లి సమీపంలోని చెంగంపట్టి గ్రామం వద్ద ఆనందూర్ చెరువు ఉంది. ఆ ప్రాంతంనుంచి భారీగా సారవంతమైన మట్టిని కొందరు స్మగ్లర్లు తరలిస్తున్నారని కృష్ణగిరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ విషయంగా మట్టి అక్రమ రవాణా అరికట్టాలని కలెక్టరు ఊతంగరై తహశీల్దార్ రజలత్‌సుమి, ఉప తహశీల్దార్లు సహదేవ, జయపాల్‌లను ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులబృందం సంఘటనా స్థలంకు చేరుకోగా అక్కడ మట్టిని ప్రొక్లెయిన్ సాయంతో లారీలో ఎక్కిస్తుండడాన్ని అధికారులు గుర్తించారు. అక్కడున్న కొందరు అధికారులను చూసి పరారు కాగా ప్రొక్లెయిన్ డ్రైవర్ వాహనంతో వేగంగా వచ్చి తహశీల్దార్, ఉప తహశీల్దార్లపై ప్రొక్లెయిన్‌తో ఢీకొట్టి వారిపై ఎక్కించాలని హత్యాయత్నంకు పాల్పడ్డాడు. అనంతరం అతను పరారవుతుండగా అధికారులు పట్టుకునే యత్నం చేయగా తప్పించుకున్నాడు. పోచంపల్లి పోలీసులు అధికారుల ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలికి చేరుకుని అక్కడున్న లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈసంఘటన కృష్ణగిరి జిల్లాలో కలకలం రేకెత్తించింది.

## ఆత్మకూరులో రూ.144.5 కోట్ల అభివృద్ధి పనులు

### - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూరు (నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ద్వారా సుమారు 144.5కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని వాసిలి గ్రామంలో జాతీయ రహదారి నుంచి వాసిలి గ్రామం వరకు సుమారు 49లక్షల రూపాయలతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్మించనున్న సిసిరోడ్లకు మంత్రి ఆనం శంఖుస్థాపన చేశారు. అనంతరం పూర్తయిన రోడ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ఆత్మకూరు మండలంలో 19కోట్ల రూపాయలతో 76పనులను ప్రారంభించామన్నారు. కొన్ని టెండరు ప్రక్రియ సాగుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 336 పనులకు 65కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో 1.4కోట్ల రూపాయల నిధుల కొరత ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గ పరిధిలో సుమారు 5లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలద్వారా చివరి ఆయకట్టు భూములు కూడా వ్యవసాయ ఆమోదయోగ్యం పొందడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేశారన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవసాయంలో అంతర్భాగమన్నారు. మరికొన్ని నూతన పథకాలను కూడా ప్రారంభిస్తామన్నారు. ఎన్‌డిఎ చేసిన వాగ్ధానాల మేరకు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేస్తున్నారు. ఈనెల 31వ తేదీనే పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. ఇంటింటికి మూడు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా నూతన గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని, అదనంగా నూతన గ్యాస్ కనెక్షన్ 200 ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. నియోజకవర్గ పరిధిలో 761 పనులకు 50కోట్ల 72లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు నియోజకవర్గ ప్రజల శ్రీకారం చుట్టి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. 9బిటి రోడ్లు 47కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసేందుకు 26.9 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. వాసిలి ఎస్సీ కాలనీలో 69.3లక్షల రూపాయలతో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. మండల పరిధిలో జలజీవన్ మిషన్‌కింద 76.19కోట్ల రూపాయలతో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని నియోజకవర్గ పరిధిలో 336 పనులకు 6588 లక్షల రూపాయలతో శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి బి.పావని, మండల రెవెన్యూ అధికారి పద్మజ, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీరాజ్ శాఖఅధికారులు, స్థానిక అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

### - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



వరదయ్యపాళెం, డిసెంబరు 28 ప్రభాతవార్త: వరదయ్యపాలెం మండలం సత్యవేడు, సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో సూళ్లూరుపేటలోని పూజిత ఆగ్రో సర్వీస్ సెంటర్‌లో సుమారు రూ.1500లకు కల్తీ విత్తనాలను కొని నారు పోసి నాటగా 15 రోజుల్లోనే ఎన్నులు తీయడం, పైకి ఎదగకపోవడం వల్ల కల్తీ విత్తనాలతో నష్టపోయిన సుమారు 250 మంది రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.62000 నష్టపరిహారం చెల్లించాలని. ఈ కల్తీ విత్తనాల అమ్మిన సుళ్లూరుపేట పూజిత ఆగ్రో సర్వీస్ సెంటర్ యాజమాని శ్రీధర్ రెడ్డిపై చట్టప్రకారం చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కన్వీనర్ సుధాకర్ రెడ్డి, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరదయ్యపాలెం మండలంలోని మావిళ్ళపాడు కలతూరు కొవ్వాకొల్లి మరదవాడ అంగూరు సాతంబేడు తదితర గ్రామాల రైతులు సుమారు 250 మంది విత్తనాలు నారుపోసి నాటి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎక్కువ మంది రైతులు భూములను కౌలుకు తీసుకొని ఈ వ్యవసాయ సాగు చేస్తున్నారని, కల్తీ విత్తనాల వల్ల నష్టపోయిన భూమి గల యజమానులకు కవులు డబ్బులు చెల్లించాల్సి వస్తుందని రైతులు తీవ్ర ఆవేదనకు గురి ఆందోళన చెందుతున్నారని తెలిపారు. సుధాకర్‌రెడ్డి చిన్నిరాజ్ నాయకత్వాన వరదయ్యపాలెం మండలంలోని గ్రామాల పొలాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో కలిసి పరిశీలించడం జరిగిందని ఆ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గుత్తకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న మాకు ఈ కల్తీ విత్తనాలు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూములను సరియైన నిర్వహించి రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని లేకుంటే ఆత్మహత్య చేసుకోవడమే తప్ప వేరే గత్యంతరం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధనుంజయులు శెట్టి చంద్ర, ధనంజయల్ నాయుడు, చలపతి నాయుడు, విజయ ఉప్పరపాటి, మునిరాజా, యువరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో కసాపురం దేవస్థానం అభివృద్ధి

### - అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ

### - ఎంపిని కలిసిన కసాపురం దేవస్థానం ఇఓ విజయరాజు



అనంతపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం పట్టణంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కసాపురం దేవస్థానం (గుంతకల్) కార్యనిర్వాహణ అధికారి విజయరాజు మర్యాదపూర్వకంగా కలుసుకొని, వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కసాపురం దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించాను. జిల్లా స్థాయిలో దేవస్థానం మరింత మంచి స్థానం సంపాదించుకునేలా అభివృద్ధి చేయాలని, ఎంపీ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నాను. ఇప్పటికే గ్రామం మరియు దేవాలయానికి బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు దేవాలయానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని, బస్ షెల్టర్, నక్షత్రవనం, రహదారులు, నీటి వసతి, గది వసతులు, ఆర్చ్, పార్కింగ్, షెడ్స్, ఆధ్యాత్మిక వసతులు వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కసాపురం దేవస్థానం అధికారులు, ప్రధాన అర్చకుల బృందం, ఆలయ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతలో శంబాల నటుల సందడి

### మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో ఘన సన్మానం



అనంతపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త: ఈనెల 24వ తేదీ విడుదలైన శంబాల సినిమా నటులు ఆదివారం అనంతలు సందడి చేసింది. హీరో తండ్రి సాయికుమార్, హీరో ఆది, హీరోయిన్ అర్చన అయ్యర్, మధుసూదన్, ఇంద్రనీల్, అనంతపురం పట్టణానికి చెందిన మరో నటుడు, మటకశిర ఎమ్మెల్యే, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు కలిసి మాసినేని గ్రాండ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో త్రివేణి థియేటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ భారీగా బాణ సంచులు పేలుస్తూ స్వాగతం పలికారు. అక్కడ శంబాల సినిమా ఆడుతున్న త్రివేణి హాల్లోకి వెళ్లి సందడి చేశారు. ప్రేక్షకులు కూడా సినీ నటులను చూసి ఆనందంతో కేకలు వేస్తూ విజిల్స్ వేశారు. శంభాల సినిమా ఈనెల 24వ తేదీ ప్రపంచవ్యాప్తంగా విడుదల అయిందని, ఈ సినిమాని అందరూ ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సినీనటులు తెలియజేశారు. పైరసీను ప్రోత్సహించకుండా థియేటర్లలోనే సినిమాలు చూడాలని కోరారు. అనంతరం గజమాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ మెంబర్ వెంకటప్ప, టిడిపి నాయకులు రాయల్ మురళి, దేవల మురళి, ఎంఆర్పిఎస్ నాయకులు పెద్దన్న, టిసి నాగేంద్రతో పాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి నేరం

### అటువంటి ఉన్మాదులను ప్రోత్సహించం

### - హోంమంత్రి వంగలపూడి అనిత

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరం అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైఎస్సార్సీపీ నేతలు అనేకచోట్ల జంతుబలులు చేసి తమ ఉన్మాదాన్ని చాటుకున్నారని .ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ నేతలు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పలేదు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా?. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణం. రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారుచేస్తున్నారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలి. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టినవారు మీ పిల్లల్ని రక్షిస్తారా?. పిల్లలు రోడ్డుపైకి వచ్చి నరుకుతాం, చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని చెప్పలేరా జగన్. జగన్ అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా?. నేరాలు ప్రోత్సహించే పరిస్థితి నీది, వాటిని అరికట్టే బాధ్యత మాది. రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే ఎవరినీ వదిలేది లేదు. ఫ్లెక్సీలపై రక్తం చల్లినవారందరినీ అరెస్టు చేశాం. నేరగాళ్లు, రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపుతాం. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తుపై ఆలోచన చేయాలని మంత్రి సూచించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు కత్తులు పట్టుకుని రోడ్డెక్కుతుంటే తప్పు అని చెప్పేందుకు కూడా మనసు రాలేదా? అని నిలదీశారు. జగన్ పుట్టినరోజు నాడు వైఎస్సార్సీపీ వికృత చేష్టలు మానవత్వం ఎటు పోతోందో అనే రీతిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ ముసుగులో వైఎస్సార్సీపీ సైకోలు చేపట్టే చర్యలు రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా ఉందని మండిపడ్డారు. జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు, జంతు బలులపై హోంమంత్రి అనిత వీడియో విడుదల చేశారు. గతంలో మాదిరి నిందితులకు ముసుగు వేయకుండా వారిని అందరి ముందు బహిర్గతం చేస్తామని మంత్రి అనిత వెల్లడించారు. ఆడపిల్లల జోలికి వస్తే రోడ్డుపై నడిపించి స్టేషన్‌కు తీసుకెళ్తామని హెచ్చరించారు. శృతి మించి ప్రవర్తిస్తే రాష్ట్ర బహిష్కరణకు వెనుకాడమని వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్ సినిమా చూసినట్లుగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు ఉన్నాయని, నేతల్ని ఉన్మాదుల్లా ఆపార్టీ నాయకుడు ఎలా తయారు చేస్తున్నాడో ప్రజలు గమనించాలని సూచించారు. జగన్ ఆదేశాలతోనే ఈ తరహా కార్యక్రమాలు జరిగాయా? అని మంత్రి అనిత ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీని కాలుతో తన్నే ఉన్మాదుల్ని ఏమనాలని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం అడ్డం పెట్టుకునే చేసే కుట్రలు స్పష్టమవుతున్నాయని తెలిపారు. అధికారంలో ఉండగా గంజాయ్‌ని ప్రోత్సహించిన జగన్ యువత భవిష్యత్తుని నాశనం చేశారని అనిత ఆక్షేపించారు. తాజా వికృత చేష్టలతో 18ఏళ్ల లోపు యువత జీవితాల్ని నాశనం చేయటమే జగన్ పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ ముసుగులో యువత భవిష్యత్తును నాశనం చేయాలనుకుంటున్న జగన్ అసలు మనిషేనా అని అనిత ధ్వజమెత్తారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే ఇక్కడ ఉంది సీఎం సీబీఎన్ అని జగన్ గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి విమర్శించారు. జంతుబలులతో రక్తాభిషేకం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జగన్ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో పలుచోట్ల ఆ పార్టీ నేతలు మూగజీవాల్ని బలి ఇచ్చి చేసిన రక్తాభిషేకంపై మండిపడ్డారు. రోడ్లపైకి వచ్చి కత్తులు పట్టుకుని తిరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. రక్తాభిషేకం చేసిన వాళ్లంతా కటకటాల్లో ఉన్నారని చెప్పారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఆవేదన వ్యక్తం చేశారు.



ప్లాస్మా జాతీయ సింపోజియంలో మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

### పారిశ్రామిక, బయో మెడికల్ రంగాల్లో

## ప్లాస్మా సైన్స్ కీలకం

### తిరుపతి ఐఐటిలో ప్లాస్మా 40వ జాతీయ సింపోజియం

శ్రీకాళహస్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త: ఫ్యూజన్ ఎనర్జీ, స్పేస్, ఆస్ట్రోఫిజికల్, ప్లాస్మాలు, తక్కువ ఉష్ణోగ్రత ప్లాస్మాలు, ప్లాస్మా డయాగ్నస్టిక్ మెటిరీయల్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో నేడు ప్లాస్మా సైన్స్ కీలకంగా మారిందని తిరుపతి ఐఐటిలో జరుగుతున్న ప్లాస్మా 40వ జాతీయ సింపోజియంలో పలువురు వక్తులు ప్రసంగించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సింపోజియంకు తిరుపతి ఐఐటి అతిధ్యం ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించిన ఆలోచనాత్మక సమావేశాలకు డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఉత్కల్ యూనివర్శిటి మాజీ విసి ప్రొఫెసర్ ఎకె దాస్, ఎంటిఆర్‌డిసికి చెందిన డాక్టర్ ఎస్‌కె దత్, కాంచిపురం ఐఐటిడిఎం ప్రొఫెసర్ ఎంవి.కార్తికేయన్, నెట్‌కార్ లిమిటెడ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అరుణ్ శర్మ తదితరులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇక్కడి భౌతిక శాస్త్రం, సివిల్, పర్యావరణ ఇంజనీరింగ్ విభాగం తిరుపతి ఐసర్, ప్లాస్మాసొసైటీ ఆఫ్ ఇండియా కలసి ఈ సింపోజియంను నిర్వహిస్తున్నట్లు వివరించారు. టెక్నాలజీలో ఇటీవల చోటు చేసుకుంటున్న పురోగతులు ఉద్భవిస్తున్న ధోరణులపై చర్చించటమే సింపోజియం లక్ష్యం అన్నారు. అంతర్ విభాగం పరిశోధనలు, శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రోత్సహించటానికే తిరుపతి ఐఐటి ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. భారత దేశ ప్లాస్మా పరిశోధన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఇటువంటి సింపోజియంలు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సింపోజియంలో ఆదివారం పలు అంశాలకు సంబంధించి చర్చలు జరిగాయి. అలాగే ప్యానెల్ చర్చలతో పాటు పలు పోస్టర్స్ ప్రెజంటేషన్ చర్చలు సుధీర్ఘంగా జరిగాయి. ఈ వాతావరణం విద్యాసంస్థలు, జాతీయ ప్రయోగశాలలు పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించుటకు దోహద పడుతుందన్నారు.



చిత్తూరులో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ ఉత్సవంలో నాయకులు, కార్యకర్తలు

## మరో స్వాతంత్ర్య సమరానికి కాంగ్రెస్ సై

### - చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్

చిత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త: దేశంలో కాంగ్రెస్ పార్టీ మరో స్వాతంత్ర్య సమరానికి సిద్ధం అవుతోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించి 141 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో డిసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్ కాంగ్రెస్ పతాకంను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశం నుండి తెల్ల దొరలను తరిమికొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసిందన్నారు. దేశంలో ప్రస్తుతం వున్న ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలు, ముస్లీంలకు అన్యాయం చేసి ఆదానీ, అంబానీలకు ప్రయోజనం కలిగే నిర్ణయాలు తీసుకుని సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. చిత్తూరు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్కి రాయల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ బీద ప్రజల వైపు నిలిచి వారి అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేసిందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి నాయకుడి నుండి కార్యకర్తల వరకు పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యవేడులో రేషన్ దందా

### సరిహద్దు దాటుతున్న రేషన్ బియ్యం

సత్యవేడు (చిత్తూరు జిల్లా), డిసెంబరు 28 ప్రభాతవార్త: విజిలెన్స్ దాడులు... మూడు చోట్ల పోలీసుల మెరుపు దాడులు... బియ్యం స్వాధీనం... వాహనాలు సీజ్... ఇది గత కొంత కాలంగా పేదోడికి ఇంటికి చేరాల్సిన ప్రభుత్వ సబ్సిడీ బియ్యం విషయంలో అధికారుల స్పందన. అయినా మళ్లీ బియ్యం అక్రమ రవాణా మాఫియా విజృంభణ సత్యవేడులో మొదలైంది. తమిళనాడుకు సరిహద్దులో సత్యవేడు ఉండడం వల్ల ఇటు తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల సబ్సిడీ బియ్యాన్ని కొనుగోలు చేసి శ్రీకాళహస్తి, పలమనేరు ప్రాంతాలకు తరలించి అక్కడ బియ్యాన్ని పోలీసు చేసి ఏకంగా 25 కేజీల బస్తా బియ్యం సుమారు 1300 రూపాయలు విక్రయిస్తున్నారు. సత్యవేడులో ఓ నలుగురు ఏకమై పోలీసులు, ఇతర అధికారులను వారు మచ్చిక చేసుకుని ఈ వ్యాపారం మూడు బస్తాలు.. ఆరు రకాల ఆదాయ వనరులుగా మార్చుకుని లబ్ధిపొందుతున్నారు. సత్యవేడు కేంద్రంగా తమిళనాడు రాష్ట్రంలోని ఊత్తుకోట, గుమ్మిడిపూండి, మాధరపాకం, ఎగుమదురె, పాలవాకం, అచ్చిమనాయుడు కండ్రిగ, ఎన్ఎం కండ్రిగ ప్రాంతాలు నుంచి అక్కడ తమిళనాడు ప్రభుత్వం పేదలకు ఉచితంగా సరఫరా చేసేప్పుడు బియ్యాన్ని కేజీ 5 నుంచి 10 రూపాయల చొప్పున ఇక్కడికి తీసుకుని వచ్చి నిల్వ చేసుకుంటున్నారు.

### పట్టించుకుంటే ఒట్టు... అక్రమార్కుల కనికట్టు....

సత్యవేడు నియోజకవర్గంలోని సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు మండలాల నుంచి మన రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ బియ్యాన్ని సత్యవేడుకు చేరవేసుకుంటారు. ఇక్కడ ప్రభుత్వం ఇంటి పరిసరాలకే టెంపోల ద్వారా కొన్ని సందర్భాల్లోను, డీలర్ల వద్ద కొన్ని సందర్భాల్లో ఉచిత, కేజీ రూపాయి చొప్పున బియ్యాన్ని అందిస్తున్నారు. రెవెన్యూ అధికారులు పూర్తిగా ప్రజా పంపిణీ వ్యవస్థపై పర్యవేక్షణ మరచిపోవడంతో ఈ అక్రమ రవాణా మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. క్షేత్ర స్థాయిలో ఏడాది కాలంగా ఏ ఒక్క తహసీల్దార్ ఏ వీధికి కానీ, గ్రామానికి కాని వెళ్లి బియ్యం అందిందా.. లేదా.... అని ప్రశ్నించిన దాఖలాలు లేవు. దాంతో ఏకంగా డీలర్లు నుంచి 4.6 రూపాయల చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసుకుంటున్నారు. తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల నుంచి సేకరించిన బియ్యాన్ని సత్యవేడులోని జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న మంచినీటి ట్యాంకు సమీపంలో కొందరి ఇళ్ళలో ఉంచి లారీ మొత్తంలో నిల్వ చేరిన వెంటనే శ్రీకాళహస్తి, పలమనేరు ప్రాంతాలకు తరలించి భారీగా ఆదాయం పొందుతున్నారు. కొందరిపై వరుస కేసులు నమోదు అవుతున్నా ప్రయోజనం లేకపోతుంది. అటు కోర్టుకు వెళ్లామా... బెయిల్‌పై వచ్చి వెంటనే మరో ఇంటికి గోడౌన్‌గా మార్చి తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. మొత్తం మీద పేదోడి సర్కారు సబ్సిడీ బియ్యం అక్రమార్కులకు సిరులు కురిపిస్తున్నా అధికార యంత్రాంగం ప్రేక్ష పాత్ర వహించడం ఆలోచించాల్సి ఉంది.

# నరసాపురం లేస్.. ప్రస్తావన గర్వకారణం

### - మన్‌కీ బాత్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్



నరసాపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త:మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నరసాపురం లేస్ పరిశ్రమ, లేస్ పని చేసే మహిళల గురించి గర్వంగా ప్రస్తావించడం మన జిల్లాకు ఎంతో గర్వకారణమని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన ప్రసంగంలో నరసాపురం మహిళలు తమ చేతివృత్తి ద్వారా తయారు చేసే లేస్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఇది లోకల్ ఫర్ వోకల్ అనే నినాదానికి ఒక చక్కని ఉదాహరణ అని కొనియాడారు. 250 గ్రామాలలో లక్షలాది మంది గ్రామీణ మహిళలు ఈ కళ ద్వారా స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా ఎదగడం పట్ల ప్రధాని ప్రశంసలు కురిపించారు. మహిళలు ఇలాంటి పురాతన కళలను కాపాడుకుంటూ వృత్తిలో రాణించడం దేశానికి గర్వకారణమని చెప్పారు. ఇక్కడ తయారైన 500 రకాల క్రోచెట్ లేస్ ఉత్పత్తులు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయని, ఇది భారతీయ సంస్కృతి, నైపుణ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తోందని ప్రధాని పేర్కొన్నారు. నరసాపురం లేస్ పరిశ్రమకు ఇటీవల జిఐ ట్యాగ్ కూడా లభించిన నేపథ్యంలో, ప్రధాని ప్రసంగంలో నరసాపురం లేస్ మహిళల కోసం ప్రస్తావించడం స్థానికలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నరసాపురం లెస్ అభివృద్ధికి గత సంవత్సర కాలంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎంతో కృషి చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెద్దమైన వానిలంక గ్రామంలో పలు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ మనకి బాత్ కార్యక్రమాన్ని స్వయంగా వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు సమర్థనీయం

### ● ఎమ్మెల్సీ కె.నాగబాబు ● పెనుగొండ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో జనసేనలో భారీగా ఆర్యవైశ్యులుచేరిక



విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగు మాట్లాడే వారిని చులకనగా చూస్తున్న కాలంలో వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలి అని ఆమరణ నిరాహార దీక్ష చేసి త్యాగధనుడు ఎమ్మెల్సీ, జనసేన ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు కీలక భూమిక పోషించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం అనేకమందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అలాంటి మహానుభావుడు పేరు పోలవరం ప్రాజెక్టుకు పెట్టి ఆయనను గౌరవించుకోవాలని జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన సూచనను బలంగా సమర్థిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆదివారం, మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో జెఎస్పీనేత ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ పెనుగొండ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో పలువురు ఆర్య వైశ్యులు జనసేన పార్టీలో చేరారు. వారిని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ కలసి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అనగానే ప్రథమంగా గుర్తుకొచ్చేది అమరజీవి పొట్టి శ్రీరాములు, నెల్లూరులో డిగ్రీ విద్యనభ్యసిస్తున్నప్పుడు కళాశాలలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఉండేది, ప్రతి రోజూ ఆయనకు నమస్కరించి తరగతి గదిలో అడుగుపెట్టేవాళ్ళం. హిస్టరీ విద్యార్థిగా అమరజీవి గురించి చదివి ఆయన జీవన విధానం గురించి తెలుసుకున్నాం. ఆయన జీవితం అనేకమందికి ఆదర్శంగా నిలుస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ పథకాలకు, ప్రాజెక్టులకు రాజకీయ నాయకుల పేర్లుపెట్టే ఆనవాయితీని తోసిపుచ్చి గోదావరి జిల్లాలకు శుద్ధి చేసిన మంచి నీరు అందించే నీటి ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టి ఆయన త్యాగాలను భవిష్యత్ తరాలు కూడా చెప్పుకొనేలా చేశారు" అన్నారు.

# జనసేన పార్టీ మూల సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలి

### ● శాసన మండలిలో ప్రభుత్వ విప్, జెఎస్పీ నేత పిడుగు హరిప్రసాద్



విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన ప్రాంతీయ పార్టీ అయినప్పటికి, జాతీయవాదం పనిచేయాలన్నదే పార్టీ అధినేత ఆదేశమని శాసన మండలిలో. ప్రభుత్వ విప్, జెఎస్పీ నేత పిడుగు హరిప్రసాద్ అన్నారు. పార్టీలో పలువురు ఇతర పార్టీల నుంచి ఆర్యవైశ్య సంఘాల నుంచి చేరిన సందర్భంలో హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సేవే పరమావధిగా బతికే అతికొద్ది మంది నాయకుల్లో పవన్ కల్యాణ్ ముందు వరుసలో ఉంటారు. మహోన్నత ఆశయాలు కలిగిన పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి 14 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులు, ఆటుపోట్లు ఎదుర్కోవడం నేను స్వయంగా చూశాను. కూటమి ఏర్పాటు చేసి పార్టీని ప్రభుత్వంలోకి తీసుకురావడానికి చాలా కష్టపడ్డారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. సప్తాశ్వాలు, సప్తరుషులు, సప్తగిరులకు ఎంత విశిష్టత ఉందో జనసేన మూల సిద్ధాంతాలకు అంతటి విశిష్టత ఉంది. ఈ సూత్రాల ఆధారంగా జనసేన ముందుకు వెళ్తుంది. పార్టీలో కొత్తగా చేరిన వారు ఆ మూల సూత్రాలను అర్థం చేసుకుని ముందుకు వెళ్లాలి" అన్నారు. కొత్తగా పార్టీలో చేరుతున్న వారితో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, మాజీ శాసన సభ్యులు కిలారి రోశయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ పంచకర్ల సందీప్, శ్రీశైలం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవకీ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు గంజి చిరంజీవి, కందే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా సూర్య ఆరాధన



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 28 ప్రభాతవార్త: శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం నాడు వేదోక్తంగా సూర్యోపసన సేవను నిర్వహించారు. లోక సంక్షేమార్థం నిర్వహించిన ఈ సేవలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**దుర్గమ్మవారి సేవలో మంత్రి సంధ్యారాణి:**

దుర్గమ్మవారిని మంత్రి సంధ్యారాణి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. మంత్రికి ఇఒ శ్రీనా నాయక్ దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం మంత్రికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందిం చారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్‌లో సూర్య చరిష్మకు స్వర్ణం



### ● అసాధారణ ఘనత అంటూ సిఎం చంద్రబాబు ప్రశంసలు
### ● రాష్ట్ర క్రీడాకారుల ప్రతిభకు ఇది నిదర్శనమని వెల్లడి
### ● జట్టు విభాగంలో ఎపి టీమ్‌కు తొలిసారిగా రజతం

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన ఆంధ్రప్రదేశ్ షట్లర్ సూర్య చరిష్మపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సూర్య చరిష్మ సాధించిన విజయం అసాధారణమైన ఘనత అని, ఇది రాష్ట్ర క్రీడాకారిణుల ప్రతిభకు గొప్ప నిదర్శనమని ఆయన కొనియాడారు.

విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్2025 పోటీల్లో ఈ ఘనత నమోదైంది. మహిళల సింగిల్స్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన సూర్య చరిష్మ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.

ఇదే టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు కూడా చరిత్ర సృష్టించింది. తొలిసారిగా టీమ్ విభాగంలో రజత పతకం సాధించి సత్తా చాటింది. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో విజయాలతో వెలిగిపోతూ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తెస్తున్నారని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్య చరిష్మ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్షి ంచారు. ఈ విజయాలు రాష్ట్ర క్రీడారంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని, యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**సూర్య చరిష్మను చూసి గర్వపడుతున్నా: మంత్రి లోకేష్**

ఆంధ్రప్రదేశ్‌కు ఇది చారిత్రక క్షణమని, 87వ యోనెక్స్ సన్‌రైజ్ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన సూర్య చరిష్మను చూసి గర్వపడుతున్నానని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి మహిళల సింగిల్స్‌లో ఇదే మొట్టమొదటి జాతీయ స్వర్ణ పతకం అని ఆయన కొనియాడారు. ఇదే టోర్నీలో ఏపీ మహిళల జట్టు తొలిసారి రజతం గెలవడం కూడా గర్వకారణమని తెలిపారు. మహిళా శక్తి, పట్టుదల, సమష్టి కృషికి ఇది నిదర్శనమని, ఆంధ్ర ఆడబిడ్డలు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తూ భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు.




నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలో రజత పతకం గెలుచుకున్న ఆంధ్ర జట్టు

# విజయవాడలో నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

### ● క్రీడాకారిణి తమిరి సూర్య చరిష్మ మహిళల సింగిల్స్ టైటిల్ ● పురుషుల సింగిల్స్‌లో రిత్విక్ సంజీవి టైటిల్

విజయవాడ. డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ వేదికగా ఆదివారం ముగిసిన సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో స్థానిక క్రీడాకారిణి తమిరి సూర్య చరిష్మ మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. పురుషుల సింగిల్స్‌లో రిత్విక్ సంజీవి ఛాంపియన్‌గా నిలిచాడు. మహిళల సింగిల్స్ ఫైనల్‌లో 19 ఏళ్ల సూర్య చరిష్మ 1721, 2112, 2114తో తన్వి పత్రిపై అద్భుత విజయం సాధించింది.

తొలి గేమ్‌లో ఓడిపోయినప్పటికీ, స్థానిక క్రీడాకారిణి కావడంతో ప్రేక్షకుల నుంచి లభించిన గట్టి మద్దతుతో పుంజుకుని అద్భుతంగా పునరాగమనం చేసింది.

ఇక పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో రిత్విక్ సంజీవి 2116, 2220 తేడాతో భరత్ రాఘవ్‌పై గెలుపొందాడు. ఇతర విభాగాల్లో, మహిళల డబుల్స్‌లో శిఖా గౌతమ్‌అశ్విని భట్ జోడీ, పురుషుల డబుల్స్‌లో హరిహరన్‌రుబన్ కుమార్ జంట విజేతలుగా నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సాత్విక్ రెడ్డిరాధిక శర్మ జోడీ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

# జనవరి 4న బిసి, ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం మహాసభ

విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త: జనవరి 4న ఏపీ బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహాసభ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు ఆల్ ఏపీ బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల. వీర బ్రహ్మం తెలిపారు. ఆదివారం ఆయన విజయవాడలో జరిగిన ప్రెస్మీట్లో మాట్లాడుతూ న్యూఇయర్ డైరీ, కాలండర్‌ను మంత్రి నారా లోకేష్, పలువురు మంత్రులు, పల్లా శ్రీనివాస రావు ఆవిష్కరిస్తారన్నారు. ఏపీలో బీసీ ఓబీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, జ్యోతిరావు పూలే రెండు వందల జయంతిని శెలవు ప్రకటించడంతోపాటు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆ కార్యక్రమ వేదికపై డిమాండ్ చేస్తామని ఈ కార్యక్రమానికి అటెండర్ స్థాయి ఉద్యోగి నుంచి డిపార్టుమెంట్ హెడ్‌ల వరకు రాష్ట్ర బీసీ ఓబీసీ ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావలన్నారు. కార్యక్రమంఓ గౌరవాధ్యక్షులు బత్తుల అప్పారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ కేదారేశ్వర రావు, జనరల్ సెక్రెటరీ పక్కిభూషణరావు, కోశాధికారి వై శంకర రావు, మహిళా అధ్యక్షురాలు హేమలత, వివిధ జిల్లాల, వివిధ సంఘాల ప్రముఖ నాయకులు హాజరైనారు.

# గ్యాస్ లీక్... అగ్నికీలలు

### - వృద్ధురాలికి తీవ్ర గాయాలు
### - నెల్లూరు నగరంలో ఘటన

నెల్లూరు క్రైమ్, డిసెంబరు 28 ప్రభాతవార్త: గ్యాస్‌లీకై మంటలు వ్యాపించి వృద్ధురాలికి తీవ్రగాయాలైన ఘటన పెద్దబజారు కుమ్మరవీధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.... కుమ్మరవీధిలో షేక్ నజీనబేగం తన రెండోకుమారుడు ముత్తాహర్‌తో కలిసి ఉంటోంది. ఆదివారం కుమారుడు బయటకు వెళ్లాడు. ఆమె వంటచేసి గ్యాస్‌ను ఆపడం మర్చిపోవడంతో గ్యాస్‌లీకవుతోంది. ఈవిషయం గమనించని వృద్ధురాలు సాయంత్రం ఆమె టీ పెట్టుకునేందుకు స్టవ్‌వెలిగించగా మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో ఆమె కిందపడిపోయింది. మంటలు ఆమెను చుట్టుముట్టడంతో కాళ్లు, చేతులు, వీపు కాలాయి. ఈవిషయాన్ని గమనించిన స్థానికులు నజీనబేగం కుమారుడికి ఫోన్‌చేసి సమాచారం అందించారు. అనంతరం దుప్పటితో మంటలను ఆర్పి తీవ్రగాయాలైన ఆమెను చికిత్స నిమిత్తం 108సాయంతో జీజీహెచ్‌కు తరలించారు. ఈమేరకు ఆమె చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


# బీహార్‌లో గూడ్స్‌కు పెను ప్రమాదం



**పాట్నా, డిసెంబరు 28:** బీహార్ రాష్ట్రంలోని జాముయి జిల్లాలో తెల్వా బజార్ హాల్ట్‌వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో రైల్వే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఝూఝా జసిధీ రైల్వేసెక్షన్‌లో జరిగిన ఈప్రమాదంలో సుమారు 10 వ్యాగన్లు బ్రిడ్జి సమీపంలో పడిపోయాయి. మొత్తం 34కిపైగా రైళ్లరాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ వాగన్లు ట్రాక్‌పైనుంచి పక్కకు ఒరిగిపోయాయి. యుపి, బీహార్ సెక్షన్లలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. జసిదీనుంచి ఝూఝాకు గూడ్స్ రైలు ప్రయాణిస్తోంది. భారీ శబ్దంతో ఒక్కసారిగా వ్యాగన్లు పట్టాలు తప్పిపోయాయి. ఈ రైలులో సిమెంట్ బస్తాలు రవాణా అవుతున్నాయి. వంతెనపైనా, పరిసరాల్లో ఈ బస్తాలన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంతో అనేక ప్యాసింజర్‌రైళ్లు, కియుల్‌జసిద్ధి రైల్వే సెక్షన్ మధ్యలో పలు స్టేషన్లలో నిలిచిపోయాయి. అయితేఎలాంటిప్రాణాపాయం జరిగినట్లు సమాచారం లేదని అధికారులు తెలిపారు. వంతెనపై రైలు బోగీలను తప్పించి ట్రాఫిక్‌పునరుద్ధరణ చేపట్టినట్లు తూర్పురైల్వే అధికారులు తెలిపారు. పనులు పూర్తయ్యేంతవరకూ రైళ్లను ఇతర మార్గాలమీదుగా మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఝూఝా స్టేషన్‌నుంచి మాత్రం నిర్ణీత మార్గంలోనే నడుస్తాయని చెప్పారు. అసన్‌సోల్,మధుపూర్, ఝూఝా స్టేషన్లనుంచి రిలీఫ్ రైళ్లను వెంటనే ఆప్రాంతానికి పంపించామన్నారు.

# ఇక సినిమాలకు గుడ్‌బై! పూర్తికాలం రాజకీయాలకే..!!

### జననాయకన్ ఆడియో వేడుకలో విజయ్ సంచలన ప్రకటన



కౌలాలంపూర్,డిసెంబరు 28: తమిళ సూపర్‌స్టార్, దళపతి విజయ్ తన సినీ జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టేందుకు నటన నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో, దాదాపు 90,000 మంది అభిమానుల మధ్య జరిగిన జన నాయగన్ చిత్ర ఆడియో విడుదల వేడుకలో విజయ్ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ప్రజాసేవ కోసమే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. నా కోసం థియేటర్లలో నిలబడిన అభిమానుల కోసం, రాబోయే ముప్పయి 33 ఏళ్లు నేను నిలబడతాను. ఈ విజయ్ ఫ్యాన్స్ కోసమే నేను సినిమాను వదిలేస్తున్నానని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. తన మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో అభిమానులు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. నేను ఇసుకతో చిన్న ఇల్లు కట్టుకుందామని సినిమాలోకి వస్తే, మీరంతా నాకు ఒక రాజమహల్ ఇచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలని విజయ్ పేర్కొన్నారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న జన నాయగన్ తన 69వ మరియు చివరి చిత్రమని విజయ్ ఈ వేదికగా తేల్చిచెప్పారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది. విజయ్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న తమిళగ వెట్రి కళగం (టివికె) పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2026లో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా ఆయన పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. ఈ ప్రకటనతో ఆయన పూర్తి సమయం రాజకీయ నేతగా మారనుండటం తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

# మహనీయుల పోరాటాలకు వేదిక కాంగ్రెస్ పార్టీ

### వ్యవస్థాపక దినోత్సవంలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కేంద్ర కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన నాయకులకు ఘననివాళి అర్పించారు. ఎందరో మహనీయుల త్యాగాలతో మనం స్వాతంత్ర్యం సమకూర్చుకోగలిగామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఈసందర్భంగా పేర్కొన్నారు. పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, కార్యాచరణను మరింతగా మనం ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటంలో అనేకమంది కార్యకర్తలు ప్రాణత్యాగంచేసారని, వందలాదిమంది జైళ్లకు వెళ్లారని గుర్తుచేసారు. 1885లో స్థాపించిన పార్టీ అప్పటినుంచి భారత్‌కు గుండెకాయలా మారిందని అన్నారు. మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపుతోనే స్వాతంత్ర్య పోరాటంలోకి మహిళలు, నిరుపేదలు అన్నివర్గాలప్రజలు పాలుపంచుకున్నారని అన్నారు. ఇదే సంవత్సరం మనం రాజ్యాంగం అమలు 75 ఏళ్లరాజ్యాంగ అమలు దినోత్సవం కూడా జరుపుకున్నామన్నారు. శతాధిక వర్ష పార్టీకి ఆనాడు తొలి మహిళా అధ్యక్షురాలిగా సరోజిని నాయుడు వ్యవహరించిన అంశాన్ని గుర్తుచేసారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, ఆటోమొబైల్, ఐటి రంగాల విస్తరణ, కమ్యూనికేషన్స్ రంగంలో విప్లవం కాంగ్రెస్‌వల్లనే సాధ్యం అయిందన్నారు. యుపిఎ హయాంలో సోనియా గాంధీ నాయకత్వంలో పౌర హక్కులను బలోపేతంచేసామన్నారు. మన్మోహన్‌సింగ్ హయాంలో భారత్‌కు ప్రపంచ గుర్తింపు లభించిన అంశాన్ని గుర్తుచేసారు. కాంగ్రెస్ నిర్మించిన రాజ్యాంగ సంస్థలను 11 ఏళ్లలో ప్రస్తుత మోడీ సర్కారు నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. దేశంలోని జల్, జంగిల్, జమీన్‌లకు ముప్పు ఏర్పడుతోందని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగ విలువలను ఆర్‌ఎస్‌ఎస్ తక్కువచేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ అనేది ఒక పార్టీ మాత్రమే కాదని, దేశప్రజలకు కార్యకర్తలకు గుండెకాయ వంటిదని పేర్కొన్నారు. అణగారిన, నిరుపేదల వాణిని నిరంతరం వినిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలతోపాటు జైరామ్‌రమేష్, పార్టీ ఎంపిలు కెసి వేణుగోపాల్, శశిథరూర్, దిగ్వి జయసింగ్ వంటి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# టెన్నిస్ టోర్నమెంట్‌లో వైదేహికి టైటిల్

## అంకిత-వైష్ణవి జోడీకి డబుల్స్ టైటిల్

**న్యూఢిల్లీ:** డబ్ల్యూ35 షోలాపూర్ 2025 టెన్నిస్ టోర్నమెంట్‌లో వైదేహి చౌదరి మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. అలాగూ మహిళల డబుల్స్ విభాగంలో అంకిత-వైష్ణవి జోడీ డబుల్స్ టైటిల్‌ను సాధించింది. ఆదివారం మహారాష్ట్రలో జరిగిన ఈ టెన్నిస్ టోర్నీలో భారత స్టార్ టెన్నిస్ క్రీడాకారిణి వైదేహిచౌదరి మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది.






టోర్నమెంట్‌లో ఆరో సీడ్‌లో ఉన్న 25 ఏళ్ల ఈ క్రీడాకారిణి, మూడు సెట్ల హోరాహోరీ పోరు తర్వాత ఫైనల్‌లో జపాన్‌కు చెందిన దిగువ ర్యాంక్‌లో ఉన్న మిచికా ఒజెకిని 3-6, 6-3, 6-4 తేడాతో ఓడించింది. ఇది వైదేహి కెరీర్‌లో నాల్గవ ఐటీఎఫ్ సింగిల్స్ టైటిల్. అంతకు ముందు, ఆమె సెమీఫైనల్స్‌లో జాతీయ ఛాంపియన్ వైష్ణవి అడ్కర్‌ను ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించుకుంది, ఓజెకి తన సెమీస్‌లో రెండవ సీడ్ శ్రీవల్లి భమిడిపాటిని ఓడించింది. గత ఏడాది జూన్ లో చైనీస్ తైపీలో జరిగిన జూ35 తైపీ ఫార్మోసా కప్ టైటిల్‌ను ఆమె గెలుచుకున్న తర్వాత మొదటిది. మరోపక్క సెమీఫైనల్స్ లో ఓడిపోయిన వైష్ణవి డబుల్స్ లో బలంగా పుంజుకుంది. అనుభవజ్ఞురాలైన అంకితా రైనాతో కలిసి మహిళల డబుల్స్ టైటిల్ ను గెలుచుకుంది. సూపర్‌టైబ్రేక్‌ల తర్వాత ఫైనల్‌లో ఇండోరష్యన్ జంట జీల్ దేశాయ్-ఎలినా నెప్లీని 4-6, 7-5, 10-6 తేడాతో ఓడించి టైటిల్‌ను సాధించింది. 21 ఏళ్ల వైష్ణవికి ఇది తొలి సీనియర్ అంతర్జాతీయ టైటిల్ కాగా, 32 ఏళ్ల అంకిత తన 33వ డబుల్స్ టైటిల్‌ను (2025లో నాల్గవది) గెలుచుకుంది.

### దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో..

# సన్‌రైజర్స్ ఘన విజయం

## 42 రన్స్‌కే కుప్పకూలిన రాయల్స్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా టీ20 లీగ్ 2025-26 సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ అనుబంధ సంస్థ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఘనంగా ప్రారంభించింది. ఈ టోర్నీలో భాగంగా బోలాండ్ పార్క్ వేదికగా పార్ల్ యారల్స్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 137 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పార్ల్ రాయల్స్ 11.5 ఓవర్లలో



కేవలం 42 పరుగులకే కుప్పకూలింది. ఒక్కరంటే ఒక్కరు కూడా పట్టుమని పది నిముషాల కూడా క్రీజులో నిలవలేకపోయారు. మొత్తం తొమ్మిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. కెప్టెన్ మిల్లర్ (7) కూడా ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాడు. సన్‌రైజర్స్ స్పీడ్ స్టార్ అన్రిచ్ నోర్జే 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, ఆడమ్ మిల్నే, తరించు రత్నాయకే తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 186 పరుగుల భారీ స్కోర్ సాధించింది. జోర్డాన్ హెర్మన్ (5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 62) టాప్ స్కోరర్‌గా నిలవగా, క్వింటన్ డికాక్ (42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కాగా ఈ మ్యాచ్‌లో 49 పరుగులకే ఆలౌట్ అయిన పార్ల్ రాయల్స్ అత్యంత చెత్త రికార్డును తమ పేరిట లిచంచుకుంది. సౌతాఫ్రికా టీ20 లీగ్ చరిత్రలోనే అత్యల్ప స్కోరు నమోదు చేసిన జట్టుగా లిచంచుకుంది. ఇంతకు ముందు ఈ రికార్డు ప్రిటోరియా క్యాపిటల్స్ (520 పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో ప్రిటోరియాను రాయల్స్ అధిగమించింది.




### షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో

# తిలోత్తమకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఫైనల్‌లో తిలోత్తమ సేన్ అద్భుతమైన ప్రదర్శనతో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె 466.9 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. కర్ణాటక షూటర్ ఫైనల్ పోటీలో ముందంజలో నిలిచింది. కేరళకు చెందిన విదర్స కె. వినోద్ 462.9 పాయింట్లతో రజతాన్ని సాధించగా, రైల్వేస్‌కు చెందిన అయోనికా పాల్ 451.8 పాయింట్లతో కాంస్య పతకం సాధించింది. అంతకుముందు, తిలోత్తమ 591-29+తో అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో నిలువగా, విదర్స 589-29+తో రెండవ స్థానంలో, కర్ణాటకకు చెందిన అనుష్క హెచ్ థోకూర్ 588-33+తో అర్హత రౌండ్‌లో మూడవ స్థానంలో నిలిచింది. ఫైనల్లో, అనుష్క 441.2 పాయింట్లతో నాల్గవ స్థానంలో నిలిచి పతకాన్ని తృటిలో కోల్పోయింది. జూనియర్ మహిళల 50 మీటర్ల రైఫిల్ 3పి టీమ్ ఈవెంట్‌లో ఆర్మీకి చెందిన రీతుపర్ణ సతీష్ దేశ్‌ముఖ్ ఫైనల్‌లో 458.6తో బంగారు పతకాన్ని గెలుచుకుంది. క్వాలిఫికేషన్‌లో నాల్గవ స్థానం నుండి రీతుపర్ణ 584-31+తో ఎగబాకి, ఫైనల్‌లో గరిష్ట స్థాయికి చేరుకుంది. హర్యానాకు చెందిన నిశ్చల్ బలమైన సవాలును ఎదుర్కొన్నప్పటికీ 0.5 పాయింట్లు వెనుకబడి 458.1తో రజతాన్ని, కర్ణాటకకు చెందిన అనుష్క హెచ్ థోకూర్ 447.6తో కాంస్యం సాధించింది. సీనియర్ మహిళల 50 మీటర్ల రైఫిల్ 3పి టీమ్ ఈవెంట్‌లో రాజస్థాన్ జట్టు మణిని కౌశిక్, స్వీటీ చౌదరి, మోనికా జఖర్ 1751 పాయింట్లతో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆశి చౌక్సే, శ్రీవల్లి శ్రీవాస్తవ, నూపుర్ కుమ్రావత్ సంయుక్తంగా రాణించడంతో మధ్యప్రదేశ్ 1750 పాయింట్లతో రజత పతకాన్ని గెలుచుకుంది. హర్యానా జట్టు స్వాతి, ఆకృతి దహియా, నిశ్చల్ లు ప్రాతినిధ్యం వహించిన మొత్తం 1750 పాయింట్లతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

# వన్డేల్లో టాప్ 5 ఇన్నింగ్స్

## భారత్ బ్యాట్స్‌మన్ల అద్భుత ప్రదర్శన




**న్యూఢిల్లీ:** 2025లో టీమ్ ఇండియా వన్డేల్లో అద్భుతాలను సృష్టించింది. మెన్ ఇన్ బ్లూ 14 మ్యాచ్‌లు ఆడి 11 మ్యాచ్‌లు గెలిచి మూడింటిలో మాత్రమే ఓడిపోయింది. దీనితో వారికి 78.57 విజయ శాతం లభించింది. ఈ ఏడాదిని ఇంగ్లాండ్‌పై 3-0 తేడాతో స్వదేశంలో సిరీస్ విజయంతో భారత్ ప్రారంభించింది. ఆ తర్వాత యుఎఇలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో వారు అజేయంగా నిలిచారు. తర్వాత ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కోల్పోయింది. అయితే, దక్షిణాఫ్రికాపై 2-1 తేడాతో స్వదేశంలో సిరీస్ విజయంతో వారు 2025ను అత్యున్నత స్థాయిలో ముగించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ఆడిన టాప్ ఐదు వన్డే ఇన్నింగ్స్‌లు తీపి గుర్తులుగా ఉండిపోయితాయి. రాంచీలో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలో విరాట్ కోహ్లీ తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాడు. సిరీస్‌లోని మొదటి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేశాడు. 173 నిమిషాల ఆటలో అతను 11 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. అలాగే సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన చివరి వన్డేలో భారత్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీతో సంవత్సరాలను వెనక్కి తిప్పాడు. లక్ష్యఛేదనలో రోహిత్ 125 బంతుల్లో 121 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతను 13 ఫోర్లు, మూడు సిక్సర్లు కొట్టాడు. ఇక దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో యశస్వి జైస్వాల్ తన తొలి వన్డే సెంచరీని కూడా సాధించాడు. గాయపడిన శుభ్‌మాన్ గిల్ లేకపోవడంతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన జైస్వాల్, విశాఖపట్నంలో జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్‌లో మ్యాచ్ గెలిచే ఇన్నింగ్స్‌ను అందించాడు. 271 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జైస్వాల్ 121 బంతుల్లో 116 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. శుభ్‌మాన్ గిల్ భారత్ తరపున 11 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. 11 ఇన్నింగ్స్‌లలో, అతను 49 సగటు మరియు 88.76 స్ట్రైక్ రేట్‌తో 490 పరుగులు చేశాడు. ఈ సమయంలో 2 సెంచరీలు, మరో 2 హాఫ్ సెంచరీలు సాధించాడు. అహ్మదాబాద్‌లో జరిగిన మూడవ మరియు చివరి వన్డేలో గిల్ 102 బంతుల్లో 112 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. కాగా రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ తన తొలి వన్డే సెంచరీ సాధించాడు. శ్రేయాస్ అయ్యర్ గాయం కారణంగా అవుట్ కావడంతో అతను ఈ మ్యాచ్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేశాడు.

దక్షిణాఫ్రికా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న తర్వాత, భారత్ మొదటి 10 ఓవర్లలోనే ఇద్దరు ఓపెనర్లను కోల్పోయింది. ఆ తర్వాత గైక్వాడ్ బలమైన ఎదురుదాడిని ప్రారంభించి కేవలం 83 బంతుల్లో 105 పరుగులు చేసి 12 ఫోర్లు, 2 సిక్సర్లతో రాణించాడు.

### వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్..

# అగ్రస్థానానికి హంపి

## అర్జున్, గుకేష్ తొలి ఓటమి

**న్యూఢిల్లీ:** వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ 2025లో వరుసగా మూడు విజయాలు సాధించిన తర్వాత భారత్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అగ్రస్థానానికి చేరుకుంది. ఇదే సమయంలో భారత్ గ్రాండ్ మాస్టర్లు ఎరిగైసి అర్జున్, దొమ్మరాజు గుకేష్‌లు తొలి ఓటమిని ఎదుర్కొన్నారు. దోహాలో జరిగిన ఛాంపియన్‌షిప్ టోర్నీ మహిళల విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్ హంపి మొదటి రోజు నెమ్మదిగా ఆడిన హంపి తర్వాత వరుసగా మూడు విజయాలను నమోదు చేసింది. ఆ తర్వాత అలెగ్జాండ్రా గోరియాచ్కినాతో జరిగిన నాల్గవ గేమ్‌లో డ్రాగా ఆడింది. ఈ ప్రదర్శనతో ఆమె 8 ఆటల్లో 6.5 పాయింట్లతో



అగ్రస్థానంలో ఉన్న ఝు జినర్‌తో చేరింది. అలాగే ద్రోణవల్లి హారిక (6/8) 2వ రోజు తర్వాత అజేయంగా నిలిచింది. అయితే దివ్య దేశ్‌ముఖ్ (5.5/8) 8వ రౌండ్‌లో తన మొదటి ఓటమిని ఎదుర్కొంది. ఇక ఓపెన్ విభాగంలో అర్జున్-గుకేష్ వరుసగా ఆరవ, తొమ్మిదవ రౌండ్లలో తమ తొలి ఓటమిని ఎదుర్కొన్నారు. అర్జున్ రష్యాకు చెందిన వ్లాడిస్లావ్ ఆర్టెమియేవ్ చేతిలో తెల్లటి పావులతో ఓడిపోయాడు. గుకేష్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ చేతిలో తలవంచాడు. వారిద్దరూ ఇప్పుడు 9 ఆటల్లో 6.5 పాయింట్లను కలిగి ఉన్నారు. అలాగే భారత్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్లు నిహాల్ సరిన్, రమేష్‌బాబు ప్రజ్ఞానంద, ప్రణవ్ ఆనంద్ 9 ఆటల్లో 6 పాయింట్లు సాధించారు.

## వాణిజ్యం

# రియాల్టీ రంగానికి 3.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## నైట్‌ఫ్రాంక్ సర్వే నివేదిక వెల్లడి

**ముంబయి, డిసెంబరు 28:** భారత రియల్‌ఎస్టేట్‌రంగంలో ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులు ఈ ఏడాది ఇప్పటివరకూ 3.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు నైట్‌ఫ్రాంక్ నివేదిక స్పష్టంచేసింది. దీనితో రియల్ ఎస్టేట్‌రంగంపై ఇన్వెస్టర్ల ఆసక్తి స్థిరంగా ఉందని, తక్కువ రిస్క్, స్థిరమైన రాబడులు వస్తుండటంతో ఇన్వెస్టర్లు రియాల్టీవైపు మొగ్గుచూపిస్తున్నట్లు నైట్‌ఫ్రాంక్ విశ్లేషించింది. ప్రైవేటు ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇన్ ఇండియా హెచ్2 2025 అన్న శీర్షికన పొందుపరిచిన నివేదికలో ప్రైవేటు పెట్టుబడులు భారీగా పెరుగుతున్నట్లు అంచనావేసింది. మొత్తం పెట్టుబడుల్లో 58శాతం ఆఫీస్ రియల్ ఎస్టేట్ వాటాగా ఉంది. మొత్తం 200 కోట్ల డాలర్లుగా ఉన్నట్లు అంచనావేసింది. రియాల్టీరంగంలో ఇన్వెస్టర్లకు నమ్మకం మరింతపెరుగుతున్నట్లు సంస్థాగత డిమాండ్‌తోపాటు లీజు స్థిరత్వం కూడా పెరుగుతూ వస్తోంది. మూడేళ్ల సగటున చూస్తే ఆఫీస్ రియాల్టీలో మరింత విస్తృతం అవుతున్నాయి. ఇక రెసిడెన్షియల్ రియల్‌ఎస్టేట్ రంగంలో రెండో అతిపెద్ద వాటాతో ఉంది. ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులు 17శాతంగా ఉన్నట్లు తేల్చింది. ఇన్వెస్టర్లు ఎక్కువగా నిర్మాణం పూర్తిచేసిన, రుణ ఆధారిత డీల్స్‌వైపు ఆసక్తి పెంచుతున్నారు. ఇన్వెస్టర్ల ఫోకస్ కూడా రిటర్నులు, పెట్టుబడులకు రక్షణ ఉండేటట్లు చూసుకుంటున్నారు. తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టులవైపు ఫోకస్ పెడుతున్నారు. జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లు వంటివి కొంత మెరుగుదలను నమోదుచేసినా పెట్టుబడులను పెంచలేకుండా ఉన్నాయి. దీనివల్ల ఇన్వెస్టర్లు ఎంపికచేసిన రంగాల్లో అప్రమత్తంగా ఉంటున్నారు. గోదాములరంగంమూడో స్థానంలో ఉంది. 15శాతం మొత్తంప్రైవేటు ఈక్విటీపెట్టుబడులు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక లాజిస్టిక్స్ రంగంపరంగా కూడా స్థిరంగా ఉన్నాయి. ఈకామర్స్, ఉత్పత్తిరంగం, సరఫరా రంగాల్లో వృద్ధి ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులకు ఆసరా ఇస్తున్నాయి. మొత్తంప్రైవేటు ఈక్విటీ పెట్టుబడుల్లోనే రియాల్టీరంగం 11శాతం పెట్టుబడులను ఆకర్షించింది. హైక్వాలిటీ రిటైల్ ఆస్తులు, పటిష్టమైన పనితీరు ఉండటంతో వాటిపైనే ఎక్కువ దృష్టిసారిస్తున్నట్లు నైట్‌ఫ్రాంక్ వెల్లడించారు.






# టాప్ ఏడు కంపెనీల్లో రూ.35,439.56 కోట్లు పతనం

## మార్కెట్ విలువల్లో టాప్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్

**ముంబయి, డిసెంబరు 28:** భారత్‌లోని టాప్ పది కంపెనీల్లో ఏడు కంపెనీల మార్కెట్ విలువలు రూ.35,439.56 కోట్లు క్షీణించాయి. వీటిలో బజాజ్ ఫైనాన్స్ సింహభాగంలో ఉంది. మార్కెట్ విలువలు బజాజ్‌ఫైనాన్స్‌పరంగా రూ.5102.43 కోట్లు క్షీణించి రూ.6,22,124.01 కోట్లకు చేరింది. టాప్ పది జాబితాలో భారతీయ స్టేట్‌బ్యాంకు భారీ నష్టం చవిచూసింది. మార్కెట్ విలువలు రూ.12,692.1 కోటు క్షీణించి రూ.8,92,046.88 కోట్లకు చేరింది. ఇతర సంస్థలు లార్సెన్ అండ్ టూబ్రో మార్కెట్ విలువలు రూ.4002.94 కోట్లు క్షీణించి రూ.5,56,436.22కోట్లకు చేరితే ఐసిఐసిఐబ్యాంకు రూ.2571.39 కోట్లుక్షీణించి రూ.9,65,669.15కోట్లకు చేరినట్లు తేలింది. జీవితబీమా సంస్థ కూడా రూ. 1802.62 కోట్లు క్షీణించి రూ.5,37,403.43కోట్లకు చేరితే టిసిఎస్ రూ.1013.07 కోట్లు క్షీణించి 11,86,660.34కోట్లకు చేరుకుంది. ఇక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాత్రం మార్కెట్ విలువలు పెంచుకోగలిగింది. రూ. 10,126.81 కోట్లు పెరిగి రూ.15,26,765.44కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ రూ.6,626.62 కోట్లుపెరిగి మార్కెట్ విలువలు రూ.6,87,818.84కోట్లకు చేరినట్లుమార్కెట్ గణాంకాలు చెపుతున్నాయి. అలాగే భారతీ ఎయిర్‌టెల్ కూడా 5359.98కోట్లు పెంచుకోగలిగింది. మొత్తం మార్కెట్ విలువలు 12,00,692.32 కోట్లకు చేరాయి. వారంరోజుల్లో హెచ్చు తగ్గులు నెలకొన్నా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, ఎల్‌ఐసి సంస్థలు వరుసస్థానాల్లో నిలిచాయి.




### 'శ్రేయీ' రుణాల్లో బకాయిలపై

# ఆర్బీఐకి పిఎన్బీ నివేదిక

**ముంబయి, డిసెంబరు 28:** ప్రభుత్వరంగంలోనిపంజాబ్‌నేషనల్‌బ్యాంకు తమ పరంగా శ్రేయీ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, శ్రేయి ఇన్‌ఫ్రా ఫైనాన్స్‌లకు ఇచ్చిన రుణాల్లో మోసం జరిగిందని రిజర్వుబ్యాంకుకు తెలిపింది. మొత్తం రూ.2434 కోట్ల మేర మోసం జరిగినట్లు పీఎన్బీ ఆర్‌బిఐకి నివేదించింది. పంజాబ్ సింధ్‌బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా గతంలో ఈ మోసంపై ఆర్బీఐకి నివేదికలు ఇచ్చాయి. అలాగే పీఎన్బీ స్టాక్ ఎక్చేంజిల ఫైలింగ్‌లోకూడా ఈసమాచారం తెలిపింది. శ్రేయి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్‌లో రూ.1240.94 కోట్లమేర ఉన్నాయని, మిగిలిన మొత్తం 1193.06 కోట్లు శ్రేయి ఇన్‌ఫ్రా ఫైనాన్స్‌పరంగా ఉన్నట్లు వెల్లడించింది. ఈరుణాలకోసమేప్రభుత్వరంగంలో మూడో అతిపెద్ద బ్యాంకు పిఎన్బీ 100శాతం కేటాయింపులు జరిపింది.


ఈ రెండుఖాతాలు మోసాలతో ఉన్న ఖాతాలని కెపిఎంజి ఫోరెన్సిక్ ఆడినివేదిక కూడా ఇచ్చిందని వెల్లడించింది. అయితే కెపిఎంజినివేదికను శ్రేయి వ్యవస్థాపకుడు హేమంత్ కనోరియా సవాల్‌చేసారు. శ్రేయిగ్రూప్‌ప్రస్తుతం దివాలా ప్రక్రియలో ఉంది. 2021నుంచి కొనసాగుతున్నది. జాతీయ కంపెనీ లాట్రిబ్యునల్ కంపెనీ దివాలా ప్రక్రియ ప్లాన్‌ను ఆమోదించింది. నేషనల్ అసెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ అందించిన దివాలాప్రక్రియకు ఎన్సీఎల్టీ ఆమోదం తెలిపింది. శ్రేయీ కంపెనీలు కొనుగోలుకు ఎన్ఎఆర్‌సిఎల్ బిడ్లువేసింది. రూ.32,750 కోట్లు రుణాలు చెల్లించాల్సి ఉంటుందని కూడా తేల్చారు. 2023 ఫిబ్రవరిలో కంపెనీ బిడ్ ఆమోదం లభించింది. 2024 జనవరికల్లా సమీకరణపూర్తిచేసుకోవాలి. సుమారు రూ.14,301 కోట్లు చెల్లించింది. బానయంకర్లకు రూ.3180 కోట్లు అప్‌ఫ్రంట్‌గా చెల్లించింది. డిబెంచర్లరూపంలో రూ.8వేల కోట్లు చెల్లింపులకు కూడా కంపెనీ ముందుకువచ్చింది.

# భారత్ విదేశీ కరెన్సీ ఖజానా కళకళ!

## 693.32 బిలియన్ డాలర్లకు పెరిగిన నిల్వలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** రిజర్వుబ్యాంకులో ఉన్న భారత విదేశీ కరెన్సీ నిల్వలు 4.37 బిలియన్ డాలర్లుపెరిగి 693.32 బిలియన్ డాలర్లమేర రికార్డుస్థాయికి పెరిగాయి. అంతకుముందు వారంలో 688.95 బిలియన్ డాలర్లతోపోలిస్తే 4.37 బిలియన్ డాలర్లుపెరిగినట్లు వెల్లడించింది. గత ఏడాది సెప్టెంబరులో ఒకపర్యాయం 704.89 బిలియన్ డాలర్లమేర నిల్వలు పెరిగాయి. విదేశీ కరెన్సీ ఆస్తులపరంగాచూస్తే బంగారం, స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్, ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వుస్థాయి వంటివి కీలకంగా పరిగణిస్తారు. ఆర్‌బిఐ విదేశీ కరెన్సీ ఆస్తులు 1.65 బిలియన్ డాలర్లుపెరిగి 559.43 బిలియన్ డాలర్లకు చేరాయి.

అదే అంతకుముందు వారంలో 557.78 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇక బంగారం పరంగాచూస్తే ఆర్బీఐ వద్ద పసిడి నిల్వలు 2.62 బిలియన్ డాలర్లు పెరిగి 110.36 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద ఆర్బీఐ స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్ స్థాయి 10 మిలియన్ డాలర్లుపెరిగి 18.74 బిలియన్ డాలర్లుగా ఉంది. అదే అంతకుముందు వారంలో అయితే 18.73 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్బీఐ



వెల్లడించింది. ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వుస్థాయి కూడా 96 మిలియన్ డాలర్లుపెరిగి 4.782 బిలియన్ డాలర్లుగా ఉంది. అంతకుముందు వారంలో అంటే డిసెంబరు 12తోముగిసిన వారంలో 4.686 బిలియన్ డాలర్లుగా నిలిచింది.




### ఫెడ్‌రిజర్వు, డాలర్ రూపీ

# కదలికలే కీలకం!

## ఈ వారంలో బిఎస్ఇ సెన్సెక్స్‌లపై ఇన్వెస్టర్ల అంచనాలు

**ముంబయి, డిసెంబరు 28:** మార్కెట్లు ఆసాంతం ఈ వారంలో కొంతమేర నీరసిస్తే వచ్చేవారంలో మాత్రం గ్లోబల్ మార్కెట్ల తీరుతెన్నులు, దేశీయ గణాంకాలు కీలకం కానున్నాయి. వీటికితోడు అమెరికా ఫెడ్ రిజర్వు సమీక్ష నిర్ణయాలు, డాలర్ రూపాయి కరెన్సీ కదలికలు, విదేశీ పెట్టుబడుల లావాదేవీలు కూడా మార్కెట్లకు దిశా నిర్దేశంచేస్తాయి. వారాంతంలో మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. గ్లోబల్ మార్కెట్ల పరిస్థితులు మిశ్రమంగా కనిపించడం, ఇన్వెస్టర్ల అప్రమత్తత ఒత్తిడిని మరింతపెంచాయి. వచ్చే వారంలో భారత పారిశ్రామిక ఉత్పత్తి గణాంకాలు కీలకం అవుతాయి. ఇన్వెస్టర్లు ఎక్కువగా నవంబరునెల పారిశ్రామిక ఉత్పత్తి డేటాపై దృష్టిసారిస్తారు. సోమవారం ఈ డేటా విడులవుతుంది. అలాగే అమెరికా ఫెడ్ రిజర్వు గణాంకాలుకూడా మార్కెట్లను ప్రభావితంచేస్తాయి. ఈనెల 31వ తేదీ ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ పాలసీ నిర్ణయాలు ఛైర్మన్‌జెరోమ్‌పావెల్ వెల్లడిస్తారు. ఫెడ్‌రిజర్వు తన వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 3.75శాతానికి తీసుకువస్తుందన్న అంచనాలున్నాయి. ఫెడ్ రిజర్వు నిర్ణయాలు మెరుగుపడితే మార్కెట్లనుంచి పెట్టుబడులన్నీ అటువైపు మళ్లుతాయి. ఇక డాలర్ రూపాయి మారకం విలువలు కూడా కీలకం అవుతున్నాయి. వారాంతంలో 19 పైసలు క్షీణించి 89.90 రూపాయలకు చేరుకుంది. మార్కెట్‌లపరంగా దేశీయంగా ప్రభుత్వపరమైన విధాన నిర్ణయాలేమీ లేకపోవడంతో ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉంటారని తెలుస్తోంది. ఆర్థిక గణాంకాలు, గ్లోబల్ సంకేతాలు, విదేశీ ఫండ్‌ల రాక వంటివే ఈ వారం మార్కెట్లలో కీలకం అవుతాయి.

Print and Published by Gireesh Sangh, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at 11-37, Moramputi, Rajamahendravaram-533 103. Phone: 24 2460408. RNI No.64863/96, Editor: Damerla Sai Baba, Responsible for selection of News-under the PRB Act. Regd: No.H/SD/337/09-11 . Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం | సోమవారం 29 డిసెంబర్ 2025 | I





ఆత్రేయపురానికి చెందిన ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్). స్థానికంగా తెలుగుదేశం పార్టీకి కష్ట సమయంలో అండగా నిలిచారు. ఆర్థికంగానూ కూడా పార్టీకి తన వంతు సేవలు అందించారు. గత ప్రభుత్వంలో అనేక కేసులు కూడా పెట్టించుకున్నారు. ఆ సమయంలోనే పార్టీ అధికారంలోకి వస్తే చైర్మన్ పదవి ఇవ్వడానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కష్టపడి ఒప్పించి చైర్మన్ పదవిని ఆయనకి ఎమ్మెల్యే ఇప్పించగలిగారు.

# 'వాడపల్లి' ఛైర్మన్‌గా నేడు ముదునూరి ప్రమాణం

**కోనసీమ** తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం సోమవారం అంగరంగ వైభవంగా జరగనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత వెంకటేశ్వర స్వామి భక్తులు వాడపల్లి దేవాలయానికే అధికంగా తరలివస్తున్నారు. అందుకనే అనతి కాలం లోనే ఈ ఆలయానికి ఎనలేని గుర్తింపు వచ్చింది. "ఏడు వారాల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం" అనే నినాదం భక్తుల్లో బలమైన విశ్వాసాన్ని పొందింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా అనేకమంది ఈ స్వామివారి దర్శనానికి వస్తున్నారు. దీంతో ఈ చైర్మన్ పదవికి అనేకమంది ప్రముఖులు ఈసారి పోటీపడ్డారు. అయితే ఆత్రేయపురానికి చెందిన ముదునూరి వెంకట రాజు (గబ్బర్ సింగ్)కు ఈ పదవి దక్కింది. కాగా



గబ్బర్ సింగ్ కుటుంబ సభ్యులు

తమకు స్థానం కావాలని అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పట్టు పట్టారు. అనకాపల్లి ప్రాంతాల నుంచి వచ్చేవారు అధికంగా ఉన్నందున తమకు అవకాశం ఇవ్వాలని అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కూడా



గబ్బర్ సింగ్, రామబద్రిరాజు

గతంలో ముదు నూరి రాజగోపాల్ రాజు, నంబూరి రామరాజు, చిలువూరి రామకృష్ణంరాజు, కూనాది రాజు రంగరాజు, చేకూరి కృష్ణం రాజు, పచ్చమట్ల రాజగోపాల్ రాజు, తోటకూర సుబ్బరాజు, కరటూరి నరసిం హారావు, రుద్రరాజు రమేష్‌రాజు తదిత రులు చైర్మన్లుగా వ్యవహరించారు.

**ట్రస్ట్ బోర్డు నియమాకాలు ఇలా:**

ఈ దేవస్థానం కమిటీ చైర్మన్ పదవికే కాదు సభ్యులకు కూడా విపరీతమైన పోటీ నెలకొంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఎమ్మెల్యేలు,ఎంపీలు స్వామి వారి దర్శనాలకు సిఫార్సు లేఖలు ఇస్తున్నారు. దీంతో ఈ దేవస్థానం కమిటీలో పట్టపట్టడంతో ఆ నియోజకవర్గం నుండి ఒకరికి అవకాశం ఇచ్చారు. అలాగే ఒంగోలు, కృష్ణా జిల్లా పామర్రు, పశ్చిమ గోదావరి ఆచంట, పాలకొల్లు, కాకినాడ జిల్లా పెద్దాపురంతో పాటు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒకరికి ఈ ధర్మకర్తల మండలిలో స్థానం కల్పించ్చారు. ప్రభుత్వ నిబంధనలతో కులాల వారిగా రిజర్వేషన్ల ప్రకారం ఈ నియామకం చేశారు. మొత్తం 17 మంది సభ్యుల కమిటీ చైర్మన్‌తో పాటు 14 మంది టీడీపీ కాగా జనసేనకు రెండు, బిజెపి ఒకరికి అవకాశం ఇచ్చారు. దేవస్థాన అర్చక విభాగం నుంచి ప్రత్యేక ఆహ్వానితులుగా వాడపల్లి సుందర శేషావతారంను నియమించారు. మరొక ప్రత్యేక ఆహ్వానతులుగా మత్స్యకార సామాజిక వర్గం నుంచి వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులను నియమించారు. వీరిద్దరూ ఆ 17 మంది ధర్మకర్త మండలతో పాటు ఎక్స్ అఫీషియో మెంబర్లుగా కొనసాగుతారు.

**- ఆత్రేయపురం, డిసెంబర్ 28 (ప్రభాతవార్త)**



ముదునూరి వెంకటరాజు (ఛైర్మన్ )



ఆత్రేయపురానికి చెందిన ప్రముఖ సీనియర్ బిజెపి నాయకులు శిష్ట సూర్య కుటుంబరావుకు డైరెక్టర్ పదవి రావడంతో పలువురు అభినందించారు.

**ముదునూరి వెంకటరాజు (ఛైర్మన్ )**

సభ్యులు..
1. చలుమూరి రాంబాబు(ఆచంట)
2. గంగవరపు పద్మావతి(ఒంగోలు)
3. కాసా చాముండేశ్వరి (కేతరాజుపల్లి)
4. కొల్లుబోయిన శ్రీనివాసరావు(పెద్దాపురం)
5. పెండెం కుమారి(ర్యాలి)
6. పెండ్యాల భవాని(పాలకొల్లు)
7. సలాది నాగేశ్వరరావు(పెదపళ్ల)
8. సరళ సరిత(మోడేకుర్రు)
9. ఏపుగంటి విజయ కుమారి(వాడపల్లి)
10. చింతపల్లి సత్యనారాయణ(మోడుకుర్రు)
11. తమ్మన సాయి ప్రసాద్(కొత్తపేట)
12. ఎల్లమల్లి చంద్రకుమారి(కొత్తపేట)
13. కొండపల్లి రామచంద్రరావు(తెలంగాణ)
14. శిష్టా సూర్య కుటుంబరావు(ఆత్రేయపురం)
15. దళపర్తి శ్రీ లక్ష్మి(కృష్ణా జిల్లా పామర్రు)
16. గోసాల అప్పలనరస(పాయకరావుపేట)

**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డుకు నేడు ప్రమాణ స్వీకారం**

## క్రమశిక్షణతో కూడిన నాయకత్వం ద్వారానే సంఘం బలోపేతం
### టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ఎస్



**కొత్తపేట, డిసెంబర్ 28, (ప్రభాతవార్త)** క్రమశిక్షణతో కూడిన నాయకత్వం ద్వారానే సంఘం బరోపేతం అవుతుందని తద్వారా ఆశయాలు లక్ష్యాలు సాధించవచ్చునని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు రెడ్డి సుబ్రహ్మణ్యం ఆశీస్సులు పొందేందుకు కొత్తపేటలో నూతనంగా ఎన్నికైన శెట్టిబలిజ యువజన సంఘం కమిటీ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు కొత్తపేటలోని ఆయన స్వగృహం లో జరిగిన ఈ భేటీలో నూతన కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం ను శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా యువకమిటీ సభ్యులకు రెడ్డి సుబ్రహ్మణ్యం పలు సూచనలు చేశారు సామాజిక సేవా కార్యక్రమాలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా పేద విద్యార్థులకు తోడ్పాటు అందించడం రక్తదాన శిబిరాలు నిర్వహించడం సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కార్యవర్గానికి సూచించారు కుల సంఘాల బలోపేతం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని యువత అంతా ఒక్కతాటిపైకి వచ్చి సామాజిక బాధ్యతగా పనులు చేయాలని పిలుపునిచ్చారు సుబ్రహ్మణ్యం సూచనల మేరకు శెట్టిబలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో మున్ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ యువజన సంఘం నూతన అధ్యక్షులు శీలం కొండబాబు ఉపాధ్యక్షులు జోగి మురళి ప్రధాన కార్యదర్శి రాయుడు కార్తీక్ గౌరవ అధ్యక్షులు కొప్పిశెట్టి వాసు ముసిని వెంకటరమణ సంఘ సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**అమలాపురం,డిసెంబర్28,(ప్రభాతవార్త):** పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ141వ ఆవిర్భావ దినోత్సవం అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన ఆదివారం జరిగింది.అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి అమలాపురం స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కేకు కటింగ్ చేసి స్వీట్స్ పంచారు.1885 సంవత్సరం డిసెంబర్ 28 న బ్రిటిష్ రిటైర్డ్ ఐ.సి.ఎస్ అధికారి ఏవో హ్యూమ్ స్థాపించారు.దేశ స్వాతంత్రం కోసం కాంగ్రెస్ పార్టీని స్థాపించి మహాత్మాగాంధీ నేతృత్వం లో 1920లో స్వాతంత్ర పోరాటం ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించింది.నేడు దేశం అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన పాత్ర పోషించింది.దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు అమలుచేసి అనేక ప్రాజెక్టులను నిర్మాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు,జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ జోగి అర్జునరావు,సీనియర్ నాయకులు మెహబూబా షకీలా, ఏలేశ్వరపు రాధాకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శులు వస్కా బాబు,సుగ్గు ప్రసాద్,పేరి శర్మ మొల్లేటి వెంకటేశ్వరరావు,అరిగెల శ్రీరామ మూర్తి, అయితాబత్తుల కుమార్ సింగ్ మొదలగువారు పాల్గొన్నారు.

## సర్దార్ కాటన్ విగ్రహాన్ని ఆవిష్కరణ
### మంత్రి, ఎమ్మెల్సీపలు కార్యక్రమాల్లో పాల్గొన్న సత్యం వాసంశెట్టి



**కె.గంగవరం, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):** తన జీవితాన్నే భారతదేశానికి ధారబోసిన అపర భగీరథుడు,కృష్ణ,గోదావరి నదుల పరివార ప్రాంత రైతుల పాలిట దేవుడు, సర్ ఆర్థర్ కాటన్ దొర మండలంలోని మసకపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విగ్రహాన్ని కార్మిక శాఖ మంత్రి సుభాష్ ,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ఆవిష్కరించారు. బ్రహ్మపురి ప్రెసిడెంట్ వెంకట సత్యవతి వీరభద్ర రాజు సుమారు లక్ష రూపాయలు విగ్రహ నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు .కృష్ణ గోదావరి నదులపై ఆనకట్టలు, కాలువలు నిర్మాణంలో ఇంజనీరుగా, అభివృద్ధి ధ్యేయంగా,తను చేసిన దురదృష్టి ప్రతి ఒక్కరిని ఆలోచింప చేస్తుందని, నేటి తరాలకు ఆయన సేవలు స్మరించుకోవడమే కాకుండా భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని మంత్రి,ఎమ్మెల్సీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి,గోదావరి డెల్టా ఛైర్మన్ సునీల్ కుమార్, వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది పట్టాభి రామయ్య (రమేష్), బ్రహ్మపురి సొసైటీ అధ్యక్షులు పల్లాపురం (బన్నీ), టిడిపి మండల అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్,బిజెపి మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి చందర్రావు, పప్పులు మసేన వెంకన్న రేవు శ్రీను,కాటే సుబ్రహ్మణ్యం జనసేన మండల అధ్యక్షులు చిర్రా రాజకుమార్, డిసీలు,టీసీలు,సొసైటీ డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు ,ఎంపీటీసీ అధికారులు రైతులు పాల్గొన్నారు అనంతరం బ్రహ్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రూపొందించిన నూతన క్యాలెండర్ ని మంత్రి ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం బట్లపాలిక గ్రామంలో సుమారు 70 లక్షలతో నిర్మించనున్న బీటీ, సిమెంట్ రోడ్లకు మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీనివాస్ రావు,ఏ ఈ యేసు రత్నం, గ్రామ సర్పంచ్ ,కూటమి పార్టీ, నాయకులు ప్రజా ప్రతినిధులు,ఎంపీటీసీ,అధికారులు,రవ్వ భూషణం, అప్పారావు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

**గ్యాస్ కలెక్షన్ పంపిణీ చేసిన వాసంశెట్టి సత్యం**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గంగవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ వెంకటరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఉచిత ఎల్పిజి గ్యాస్ కలెక్షన్లు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా, ఇంటి పొగ కాలుష్యం నుంచి పర్యావరణ పరిరక్షణ, శ్వాస వ్యాధుల నివారణ ఏ లక్ష్యంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మహిళా అభివృద్ధికి ప్రధానమంత్రి మోడీ,రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ కర్రి చిట్టిబాబు, కూటమి పార్టీ మండల ప్రెసిడెంట్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, అధిక సంఖ్యలో మహిళలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వడిశలేరులో ఘనంగా రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పోటీలు.



**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో ,డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** తెలుగు సంస్కృతి సంప్రదాయాల్లో ఎడ్లబండ్ల పోటీలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అలాంటి సంప్రదాయాలను కాపాడేందుకు జీఎస్ఎల్ అధినేత గన్ని భాస్కర రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడ్ల బండ్ల పోటీలో పాల్గొనడం సంతోషంగా ఉందన్న రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోటీలను ఆయన ఆయన ప్రారంభించారు. అలాగే రంగంపేట మండలం వడిశలేరు గ్రామం నందు స్వర్గీయ గన్ని సత్యనారాయణ మూర్తి జ్ఞాపకార్థం జి.ఎస్.ఎల్ మెడికల్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో 6వ వార్షిక రాష్ట్ర స్థాయి ఎడ్ల బండి పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ గన్ని భాస్కర రావు ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం రాష్ట్రస్థాయి ఎడ్ల బండి పోటీలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం ఎడ్ల బండ్లతో పాటు గుర్రపు పందాలు, రాష్ట్రస్థాయి ఎడ్ల బండి పోటీలలు కూడా అంతే వైభవంగా నిర్వహిస్తూ తెలుగు సంస్కృతి,సంప్రదాయాలకు ప్రాణం పోస్తున్న వ్యక్తి గన్ని భాస్కరరావు అన్నారు. పోటీలలో పాల్గొనడానికి వచ్చిన వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**అమలాపురం,డిసెంబర్?28, (ప్రభాతవార్త)** ?డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్లలో వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరోధించడం,రౌడీ షీటర్లు పాత నేర చరిత్రను విడిచిపెట్టి,మంచి జీవనం గడిపేలా వారికి మార్గనిర్దేశం చేయడం జరిగింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని ఎంచుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అసాంఘీక శక్తులు, రౌడీయిజం, గూండాయిజంలకు తావు లేకుండా చూడడం జరుగుతుందన్నారు. నేరాలకు పాల్పడే వారిపై, పాత నేరాలను పునరావృతం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ ద్వారా వారు తమ ప్రవర్తనను మార్చుకుంటారని అని తెలిపారు.

## లోవ దేవస్థానంలో ఆన్ లైన్ సేవలు



**తుని, డిసెంబర్ 28,( ప్రభాతవార్త )** ప్రముఖ పుణ్యక్షేత్రం తుని మండలం లోవ శ్రీతలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో తొలిసారిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆలయంలో జరిగే వివిధ పూజలు, అభిషేకములతో పాటు వసతి గదులను సైతం ఆన్లైన్లో బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది.%ఖుజ్వఎ-జూశ్రీవం.ఖజూ.స్త్రశీజ.అఅ% అనే వెబ్ సైట్ నందు లాగిన్ అయ్యి శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానం అనే విభాగాన్ని క్లిక్ చేసి వివిధ సేవలను పొందవచ్చు. ప్రతి శుక్రవారం, పౌర్ణమి రోజు నిర్వహించే చండీ హెూమం, ప్రతి మాసం స్వాతి నక్షత్రం రోజున నిర్వహించే పంచామృతాభిషేకం, నిత్య సేవలైన ఊయల సేవ, వాహన పూజలు తదితర వాటిని ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్లో సదరు సేవలను పొందిన భక్తులకు అమ్మవారి దర్శనం, ప్రసాదాలకు సంబంధించి ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేసినట్లు దేవస్థానం ఈవో విశ్వనాథరాజు తెలిపారు. భక్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులు

### ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం, ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** రూరల్ మండలం సర్పవరం గ్రామంలో స్వయంభు శ్రీ రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం ఆలయంలో గోశాల, గృహ సంకల్ప స్థానము, తులాబారం, ప్రసాదం కౌంటర్ ను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్ శ్రీనివాసరావు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే నానాజీ స్వామి వారి దంపతులకు పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి స్వామివారి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకి నానాజీకి ఈవో శ్రీనివాసరావు అందజేశారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ అతి పురాతనమైన ఎంతో మహిమ కలిగిన భావనారాయణ స్వామి ఆలయ విశిష్టత దేశం నలుమూలల చాటి చెప్పాలని ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ను కోరడం జరిగిందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. ఆలయంలో నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించేందుకు కృషి చేస్తున్న ఈవోను ఎమ్మెల్యే నానాజీ ప్రత్యేకంగా అభినందించారు. దేవస్థానం చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని, కూటమి ప్రభుత్వంలో కబ్జాలు జరిగితే సహించేది లేదని వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆలయ పాలకమండలి సభ్యులను త్వరలో నిర్ణయించడం జరుగుతుందని, వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం మాదిరిగా గృహ సంకల్ప స్థానము, తులాబారం ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఖాదీ బండార్ , విలేజ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శిరంగు శ్రీనివాస్,ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి,జనసేన పార్టీ నాయకులు పుల్ల శ్రీరాములు, మానేపల్లి బాబ్జి, బస్వా చంటిబాబు, దినవహీ పేరు బాబు, మామిడాల శ్రీనివాసరావు, పుల్ల వీరబాబు, మాజీ చైర్మన్ శ్రీను, మానేపల్లి రమణ, పుల్ల రాజబాబు, శేషయ్యవాసంశెట్టి వెంకటేశ్వరరావు, గుత్తుల శ్రీను, పంచాయతీ కార్యదర్శి పబ్బినీడి శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది లక్ష్మణ్ ,చందు, అర్చకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 250 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు



**కొత్తపేట, డిసెంబర్ 28,(ప్రభాతవార్త)** కొత్తపేట ఆర్ఎస్ కాంప్లెక్స్ వద్ద ఉన్న సందీప్ ఐ క్లినిక్ లో సందీప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు సందీప్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బండారు పెద వెర్రియ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని గ్రామ ఉప సర్పంచ్ విల్ల మారుతి ప్రసాద్ డాక్టర్ అగర్వాల్ మహమ్మద్ రఫీ లు ప్రారంభించారు రావులపాడు కు చెందిన రికవర్ హాస్పటల్ వైద్యులు డా ఎం గంగిరెడ్డి (జనరల్ మెడిసన్) డాఎస్ విశ్వేశ్వర రెడ్డి (జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్) డా రుద్రరాజు సాయిశిల్ప( ఇ ఎన్ టి స్పెషలిస్ట్) డా వి చాప్లిన్ కుమారి (డెంటల్ సర్జన్) వైద్య సేవలు అందించారు ఈ శిబిరంలో మొత్తం 176 మంది పేషెంట్లు వచ్చి వైద్య సేవలు పొందినట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిట్టిబాబు తెలిపారు అలాగేసందీప్ ఐ క్లినిక్ వారిచే 80 మంది కంటి రోగులకు పరీక్షలు చేసి 21 మందికి ఆపరేషన్ అవసరమయిన వారికి డాక్టర్ అగర్వాల్స్ హాస్పిటల్ కి సిఫార్సు చేసామన్నారు

## తిమ్మాపురంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, డిసెంబర్28 (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. తాతాజీ యూత్ సభ్యులు ఎమ్మెల్యే నానాజీ ను గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని తిమ్మాపురం లో ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని ,తానుఅధికారంలోకి రావడానికి తాతాజీ చేసిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. తిమ్మాపురం గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రంభాల వెంకటేశ్వరరావు, ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కరెడ్ల గోవిందు, జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తాటికాయలు వీరబాబు,జనసేన పార్టీ నాయకులు బత్తుల దొరబాబు, చోడిశెట్టి చక్రధర్, ముద్దన శ్రీనివాసరావు, ఆకుల వెంకట రమణ, పెదపూడి సత్య దుర్గ, రాము, రాజు, బుజ్జి, కుర్ర చంటిబాబు ,తాతాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు .

## ఆలయ పునఃనిర్మాణానికి రూ.2.22 లక్షల విరాళం



**మామిడికుదురు.డిసెంబర్ 28(ప్రభాతవార్త)** మామిడికుదురు మండలం మగటపల్లి గ్రామంలో పునఃనిర్మించనున్న శ్రీ సీతారామాలయానికి అంబాజీపేట మండలం ముక్కామల సర్పంచ్ బండారు వెంకటలక్ష్మి కుమారుడు బండారు శివకుమార్ రూ.2.22 లక్షలు విరాళంగా అందించారు.మగటపల్లి గ్రామానికి చెందిన సూరిశెట్టి బాబి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లో ఈ విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శేఖర్,పిల్లా శ్రీను,బిలిశెట్టి సతీష్, సూరిశెట్టి శ్రీను పాల్గొన్నారు.భారీ మొత్తంలో విరాళం అందించిన దాతకు ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**మామిడికుదురు.డిసెంబర్ 28(ప్రభాతవార్త)** జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ.ఆవిర్భావ దినోత్సవాన్ని మామిడికుదురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీ రామకృష్ణ,ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు నీతి పూడి బాల సత్యనారాయణ,పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల సురేష్ బాబు, అడబాల రాము, వానరాశి దుర్గారావు, వాన రాసి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## తోట బాబ్జిని పరామర్శించిన వైసీపీ కోఆర్డినేటర్



**మామిడికుదురు.డిసెంబర్ 28(ప్రభాతవార్త)** కిడ్నీ శస్త్ర చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాశర్లపూడి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు తోట బాబ్జి ని పి.గన్నవరం నియోజకవర్గం వైసీపీ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు.అతని యోగక్షేమాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు, ఎంపిటీసీ అంకాని వీరాంజనేయులు,పార్టీ నేతలు తోరం భాస్కరరావు,పాలూరి రాంబాబు,కర్రి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి శ్రీ జగన్మోహనీ కేశవస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు.



**ఆత్రేయపురం, డిసెంబర్, 28,(ప్రభాత వార్త)** అతి పురాతన ఆలయంగా ప్రసిద్ధిచెందిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, గోపాలస్వామి వారి ఆలయం ఈ నెల 30 న మంగళవారం ముక్కోటి ఏకాదశి మహా పర్వదినం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష అలంకరణతో వేకువజామున శ్రీ స్వామి వారి పంచామృత అభిషేకం, సహస్రనామ పూజ, ధూప సేవ, ఆలయ పండితులు టి.వి. ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు ఉత్తర ద్వారం నుండి దర్శనాలు ప్రారంభిస్తామని ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు,ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం వచ్చిన ప్రతి ఒక్కరికి దర్శనం అయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు గరుడ వాహనదారుడై ముక్కోటి దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి రోజున శ్రీ స్వామివారిని దర్శించుకుంటారు. ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, అందుకు తగ్గట్టుగా భక్తులు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే కరీంనగర్ చెందిన దామరాజు కృష్ణానందం, విజయకళ్యాణి, దంపతులు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.10,116/- వేలు. విజయవాడ చెందిన దోరపల్లి అభిజ్ఞాన్, లక్ష్మి మాధవి, దంపతులు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.10,116/- వేలు. విరాళంగా అందించారు. వీరికి ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

# సుధాకరరావు అభినందనీయుడు..

### కొబ్బరి రైతు సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారం..



**అంబాజీపేట, డిసెంబరు 28, (ప్రభాతవార్త):** రైతు సంక్షేమం,ఆర్థిక భద్రత కోసం మూడున్నర దశాబ్దాల పైగా కృషి చేసి, ఏపీ ఆయిల్ ఫెడ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శిగా,అధ్యక్షుడిగా, గౌరవ అధ్యక్షుడిగా,పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించి, సంస్థలో వివిధ హోదాలలో పనిచేసి పెదవేగి ఫ్యాక్టరీ మేనేజర్ గా ఉద్యోగ విరమణ పొందిన సుధాకరరావు అభినందనీయుడని కృషీవల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీరరాఘవులు అన్నారు. అంబాజీపేట కృషీవల కంపెనీ కార్యాలయంలో చైర్మన్ రాఘవులు అధ్యక్షతన కొబ్బరి రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన సుధాకరరావు వీడ్కోలు, అభినందన సభను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ నాఫెడ్ బ్రాంచ్ మేనేజర్ టీ.ఎన్.శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ సుధాకరరావు రైతులకు ఎనలేని సేవలందించారన్నారు. కోనసీమలో ఇప్పటి వరకు 8 సార్లు నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు ప్రభుత్వం ఇచ్చే లబ్ధిని అందించేలా సుధాకరరావు ఎంతో సమర్థవంతంగా పని చేశారన్నారు. కోనసీమ ప్రాంతంలో ఇప్పటివరకు నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలను 2000, 2001,2007, 2009, 2012, 2016, 2023, 2024 సంవత్సరాల్లో అమలు చేసి కొబ్బరి రైతులను ప్రభుత్వం ఆదుకొన్నదన్నారు. కొబ్బరి కి మద్దతు ధర పతనమైనప్పుడు రైతుల ఆర్థిక పరిస్థితిని గట్టెక్కించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నాఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో సుధాకరరావు ఎనలేని కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సుధాకరరావు మాట్లాడుతూ ఒక ఉద్యోగిగా తన బాధ్యతలు నిర్వర్తించానని,ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ కొబ్బరి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా పనిచేశానన్నారు. ఇంతటి ఆదరణ,ఆప్యాయత, ప్రేమ చూపిస్తున్న కోనసీమ వాసులను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. సొసైటీ అధ్యక్షులు అరిగెల సూరిబాబు,కృషీవల కంపెనీ సీఈఓ అద్దాల గోపాలకృష్ణ, డైరెక్టర్లు ముత్యాల జమ్మిలు, బొక్కా ఆదినారాయణ, మైపాల తాతాజీ, మద్దాల తమ్మారావు, గుత్తుల చంటి,రెడ్డి రామకృష్ణ సుధాకరరావు సేవలను కొనియాడారు. అనంతరం సుధాకరరావును అంబాజీపేట కొబ్బరి రైతుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కొర్లపాటి వీర్రి, ఉప్పుగంటి భాస్కరరావు, బొమ్మిరెడ్డి శ్రీను, పులిమే కొండబాబు,పోతోలు శ్రీను, శివ,నంగా చిన్న, జోగి కృష్ణ చైతన్య,అరిగెల నాని,యర్రంశెట్టి నాగేంద్ర, సొసైటీ సీఈవో కుంపట్ల అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించాం

### 2029 లోనూ కూటమిదే అధికారం

### ఆలమూరు తెదేపా మండల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట,(ఆలమూరు), డిసెంబర్ 28,(ప్రభాతవార్త)** వైసీపీ ప్రభుత్వ అరాచక అవినీతి అసమర్థ పాలనలో రాష్ట్రం అన్ని విధాల అట్టడుగుకు పోయిందని కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు ఆదివారం చెముడులంకలో జరిగిన ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు కార్యక్రమంలో మొదలుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు తెలుగుదేశం పార్టీ పదవులు పొందిన వంటిపల్లి సతీష్ వక్కపట్ల సువర్ణల వాడపల్లి ఆలయ పాలకమండలి సభ్యునిగా ఎన్నికైన సలాది నాగేశ్వరరావు తదితరులను ఆయన సత్కరించారు సురవరంలో తొలి అడుగు కార్యక్రమంలో బాగా నిర్వహించిన కార్యకర్తలకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి అందిన ప్రశంసా పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలకు ఎదురొడ్డి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పోరాడిన తీరు ప్రశంసనీయమని కొనియాడారు వారందరికీ తప్పకుండా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని కూటమి అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క వ్యవస్థను గాడిలో పెట్టుకుంటూ వస్తున్నామన్నారు కనీసం రహదారుల గుంతలు అయినా పూడ్చలేని పాలన నుంచి విముక్తి పొంది నేడు ప్రధాన రహదారులతో పాటు గ్రామాల్లో డ్రైనేజీలు సిసి రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధిలో దూసుకుపోతున్నామన్నారు పుష్కరాల కనీసం ఎరుగని రీతిలో నిర్వహించిన విధంగా దేవాలయాల అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలోని పార్టీలన్నీ నాయకులను కలుపుకొని ముందుకు వెళ్లాలన్నారు ప్రతి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానం కూటమి గెలిచేలా సత్తా చాటాలన్నారు ప్రజలు కూటమి ప్రభుత్వం మీద పాజిటివ్ గా ఉన్నారని ఆ పాజిటివ్ వాతావరణాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు నేను ఎమ్మెల్యే అవ్వడం మాత్రమే కాదు నాతోపాటు మీరంతా సర్పంచ్ లు ఎంపీటీసీలు జడ్పీటీసీలుగా ప్రజా మద్దతు సాధించి పదవులు పొందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు ఉపాధి కల్పనకు ఎంతగానో కృషి చేస్తున్నామని తెలిపారు ఎమ్ ఎస్ ఎమ్ ఈ సదస్సులు నిర్వహించామని డ్వాక్రా మహిళలు యువత స్వయం ఉపాధికి సంబంధించిన ఆలోచన చేస్తే సబ్సిడీ రుణం అందేలా అవగాహన కోసం రావులపాలెం కార్యాలయం ఏర్పాటు జరిగిందన్నారు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరీ ముఖ్యంగా డ్వాక్రా సంఘాల సభ్యులు యువత స్వయం ఉపాధి బాటలో ముందడుగు వేయాలన్నారు క్రిస్మస్ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న పాస్టర్ లందరికీ నెలకు రూ5వేల చొప్పున ఒకేసారి 12 నెలలకు గాను రూ 60వేలు జమ చేయడం జరిగిందన్నారు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నామన్నారు గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం చేస్తున్నామన్నారు ప్రతినెలా జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాయకులు అందరూ పాల్గొనాలని సూచించారు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో పారిశుద్ధ నిర్వహణ సక్రమంగా జరిగేలాగా చూడాలన్నారు

## ముగిసిన దండు సాయి ఆకాష్ వర్మ మెమోరబుల్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు

### విజేతలుగా తూర్పు గోదావరి (మెన్), కృష్ణా జిల్లా (ఉమెన్)





**రావులపాలెం, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా, రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ దండు సుబ్రహ్మణ్యేశ్వర వర్మ ఆధ్వర్యంలో దండు సాయి ఆకాష్ వర్మ మెమోరబుల్ టోర్నమెంట్ 10 వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ చిన్నవయసులోనే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ ఆటలో అత్యున్నత ప్రతిభ కనబరిచి దురదృష్టవసాత్తు అకాల మరణానికి గురైన దండు సాయి ఆకాష్ వర్మ ఆసక్తి మేరకు తన తండ్రి దండు సుబ్రహ్మణ్యేశ్వర వర్మ ఈ రాష్ట్ర స్థాయి పోటీలను వెదిరేశ్వరం గ్రామంలో నిర్వహించటం జరిగిందన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన ఈస్ట్ గోదావరి జిల్లా మెన్స్ టీం మరియు కృష్ణాజిల్లా ఉమెన్స్ టీమ్ లకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా ట్రోఫీ అందజేసారు. అనంతరం వివిధ జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్, మాజీ ఎంపీ మార్గాన భరత్ రామ్, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## తాగునీటి పథకాన్ని పరిశీలించిన ప్రభుత్వ సాంకేతిక సలహాదారులు



**యు.కొత్తపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** మండలంలోని వాకతిప్పలో ఉన్న నాగులాపల్లి ఏరియా మరియు పరిసర గ్రామాల రక్షిత త్రాగునీటి పథకాన్ని ప్రభుత్వ సాంకేతిక సలహాదారులు తోట ప్రభాకరరావు ఆదివారం పరిశీలించారు. త్రాగునీటి పథకం విస్తరణలో భాగంగా తగు ప్రణాళికలు రూపొందించడం కోసం ఆర్. డబ్ల్యు.ఎస్ సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందించే త్రాగునీరు నాణ్యతతో, సక్రమంగా అందించాలన్నారు. త్రాగునీటి సరఫరాపై వివరాల సేకరణకు సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారని స్థానిక సిబ్బంది తెలిపారు.

## ర్యాలి విద్యార్థినికి రాష్ట్ర స్థాయి కౌశల్ సైన్స్ క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం.



**ఆత్రేయపురం, డిసెంబర్, 28,(ప్రభాత వార్త ) :** భారతీయ విజ్ఞాన మండలి, ఏపీ కాస్ట్ వారి ఆధ్వర్యంలో తిరుపతిలో సంస్కృత విశ్వవిద్యాలయం నందు జరిగిన రాష్ట్ర స్థాయి కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలలో ఆత్రేయపురం మండలం, ర్యాలి ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని బి ఇషిత రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానం పొంది గౌరవ ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖామాత్యులు సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంసా పత్రం , మెమొంటో అందుకుంది. ఇంతటి ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, గైడ్ టీచర్ శ్రీమతి వెంకటలక్ష్మి, సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ సూరిబాబు, ఎస్ ఎమ్ సి చైర్మన్ దుర్గారావు ,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

## వేగం తగ్గించకపోతే కఠిన చర్యలు తప్పవు



**రామచంద్రపురం,డిసెంబర్28(ప్రభాతవార్త):** వాహనాలను అతివేగంగా నడపడం వల్ల చోదకులు ప్రమాదానికి గురవడమే కాకుండా ఎదురు వచ్చే వాహనదారులను ఇబ్బందికి గురి చేస్తున్నారు.అందుకోసమే వాహనాల వేగ నియంత్రణపై రామచంద్రపురం పోలీసులు దృష్టి సారించారు.ఆదివారం రాజగోపాల్ సెంటర్ల లో వాహనాలు వేగంగా నడుపుతున్న చోదకులపై నిఘగా వేసి ఉల్లంఘన ఆధారంగా కేసు నమోదు చేసి జరిమానా విధించారు.అదే విధంగా పట్టణ మెయిన్ రోడ్ లో వాహనాలకు సైలెన్సర్ మార్చి పెద్దగా ధ్వని చేసే సైలెన్సర్ లు అమర్చి,సైలెన్సర్ లేకుండా తీవ్రమైన ధ్వని చేస్తున్నా.వాహనాలను అదుపులోకి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఒక మోటార్ సైకిల్ ను రాజగోపాల్ సెంటర్ లో అదుపులో తీసుకొని ఆ వాహనానికి రూ.11500/–జరిమానా విధించారు.ఈ సందర్భంగా రామచంద్రపురం పరిధిలో వాహనాలు అతివేగంగా,బండి సైలెన్సర్ లు లేకుండా,తీవ్రమైన ధ్వనీతో వేగంగా వెళ్లి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ నాగేశ్వరావు హెచ్చరించారు.

## మామిడికుదురులో హిందూ సమ్మేళనం..



**మామిడికుదురు.డిసెంబర్ 28(ప్రభాతవార్త)** మామిడికుదురు శివాలయం ప్రాంగణంలో ఆదివారం హిందూ సమ్మేళనం జరిగింది.ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ సమ్మేళనం నిర్వహించారు.ఈ సమ్మేళనంలోవాసవీ మహా పీఠాధీశ్వరులు పరమ పూజ్య శ్రీధర్ స్వామీజీ ప్రసంగిస్తూ పచ్చని కోనసీమ అద్భుతమైన ప్రదేశమని,కోనసీమ వేద భూమి అని కొనియాడారు.మన దేశంలో ప్రతీ మెతుకు ప్రసాదమని,ప్రతీ నీటి బొట్టు భగవంతుడి తీర్ధం అని ఆయన విశ్లేషించారు.అద్భుతమైన సాంప్రదాయాలకు పుట్టినిల్లు మన భారత దేశం అన్నారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దెబ్బ తినడం వల్ల ఆచార వ్యవహారాలు,సంస్కృతి సాంప్రదాయాలు మంట కలిసి పోతున్నాయన్నారు.వాటి విలువ క్రమేపి తెలుసు కుంటున్నారని, ప్రతీ ఒక్కరిలో మార్పు వస్తుందన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టు కున్నాయి. కూచిపూడి,భరత నాట్యం సాంప్రదాయ వేషధారణలో అబ్బుర పరిచారు.సమ్మేళనంలో స్వామీజీ ఆలే శ్యామ్ కుమార్ జీ, ఎంఈఓ మోకా వెంకన్నబాబు,కమిటీ అధ్యక్షులు కనుమూరి వెంకటపతిరాజు,ఉపాధ్యక్షులు కారుపర్తి కోటేశ్వరరావు,జాలెం సుబ్బారావు,కార్యదర్శి రుద్రా శ్రీనివాస్ నిర్వాహణ కమిటీ ప్రతినిధులు అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు హాజరయ్యారు.

## నేటి నుంచి కోటిపల్లి ముక్తేశ్వరం రేవు పంటి ప్రయాణం



**కె.గంగవరం, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):** వర్షాలు కారణంగా నిలిచిపోయిన కోటిపల్లి ముక్తేశ్వరం రేవు పంటి ప్రయాణం నేటి నుంచి ప్రారంభానికి సిద్ధమైంది. వరదలు కారణంగా రోడ్డు మార్గం కొట్టుకుపోవడంతో సుమారు 6 నెలలుగా రేవు ప్రయాణం నిలిచిపోయింది. గత 20 రోజులుగా ఇసుక బస్తాలు వేసి రహదారి పనులు పూర్తి చేసినట్లు పప్పుల మసేను వెంకన్న, సర్పంచ్ బేబీ సత్తిబాబు తెలియజేశారు. సుమారు 40 కిలోమీటర్లు ప్రయాణం కలిసి రావడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఆంధ్ర, తెలంగాణ ఎస్ఐల(2009 బ్యాచ్) ఆత్మీయ కలయిక.



**కడియం ,డిసెంబర్ 28 (ప్రభాతవార్త)** సర్వసాధారణంగా ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ కలయికలు జరుపుకోవడం సర్వ సాధారణమైన విషయం. ఇందుకు భిన్నంగా ఎక్కడెక్కడో పుట్టి ఎక్కడెక్కడో చదువుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో (2009 బ్యాచ్ ఎస్సైలు) 1140 మంది ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కాగా ఆదివారం కడియం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వారంతా కలుసుకుని సందడి చేశారు. బేగంపేట సీఐ జి .శ్రీనివాస్ కడియం సీఐ అల్లు వెంకటేశ్వరరావు , అలాగే పలువురు సిఐ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కలయికల్లో వారంతా ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకుంటూ, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, తామంతా గత 15 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కలుసుకుంటున్నామని మా బ్యాచ్ లో ఎవరికైన వృత్తి పరంగా గాని, కుటుంబ పరంగా గాని ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పరస్పరం సహకరించుకుంటున్నామనితెలిపారు . అలాగే విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటుగా ఆయా కుటుంబాల బాగోగులు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఇప్పటివరకు సుమారు రెండున్నర కోట్లరూపాయలు వరకు హెచ్చించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో పోలీసు కుటుంబాల అభ్యున్నతికి మా వంతు సహకారం అందించడానికి నిశ్చయించామని తెలిపారు.

## ఆవులను తరలిస్తున్న వ్యాన్ సీజ్



**యు.కొత్తపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** గోవులను అక్రమంగా తరలిస్తున్న వ్యాన్ ను సీజ్ చేసినట్లు ఆదివారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం తుని నుంచి హనుమాన్ జంక్షన్ కు ఉప్పాడ బీచ్ రోడ్డు లో తరలిస్తుండగా పొన్నాడ శివారు రామన్నపాలెంలో వంతెన వద్ద ఆదివారం తెల్లవారుజామున వాహనాల తనిఖీలు చేస్తుండగా ఆవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. 9 ఆవులను స్వాధీనం చేసుకుని వేమవరం గోశాలకు తరలించినట్లు తెలిపారు. ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చిన్నారి శిష్య బృందం ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ...



**కాకినాడ రూరల్, డిసెంబర్28, (ప్రభాతవార్త ) :** కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలో రాజారపు వెంకట రమణయ్య (చిన్నారి) గురు స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేలు గురు స్వామి దివ్య ఆశీస్సులతో ఆదివారం సాయంత్రం మణికంఠ స్వాములు చేతుల మీదుగా, కన్నె స్వాములతో గణపతి, కుమారస్వామి, ఆదిశక్తి అష్టోత్తరాలతో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి ఘనంగా సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి 18 పడిమెట్లపై జ్యోతులను వెలిగించి అత్యంత భక్తి శ్రద్ధలతో పడిపూజ మహోత్సవం జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప అంటూ ప్రాంగణమంతా మారుమోగింది. కార్యక్రమంలో వినుకొండ నాని, ఇటికల శ్రీనివాసరెడ్డి,బిరుదా భరత్ కుమార్, విజయ్, శ్రీధర్ , మోహన్, నాగు, వర్ధన్, సూర్య, భద్రాచలం, చరణ్, హర్షిత్, పైల శ్రీనువాసు, మాధవరపు సత్యనారాయణ,బలరాం, ప్రభాకర్, కళ్యాణ్ స్వాములు పాల్గొన్నారు.

## ఏపీలో కొబ్బరి ధరలు తగ్గే అవకాశం ఉంది..

### ఏపీ నాఫెడ్ బ్రాంచ్ మేనేజర్ శర్మ..



**అంబాజీపేట,డిసెంబరు 28,(ప్రభాతవార్త):** తమిళనాడులో కొబ్బరి దిగుబడులు ఘననీయంగా పెరగడంతో బహిరంగ మార్కెట్లో ధరలు తగ్గుతున్నాయని, ఈ ప్రభావం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పడుతుందని ఏపీ నాఫెడ్ బ్రాంచ్ మేనేజర్ టి.ఎన్.శర్మ తెలిపారు.అంబాజీపేటలో ఆదివారం జరిగిన ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావు ఉద్యోగ విరమణ సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొబ్బరికి మద్దతు ధర ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుని సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం కొబ్బరికి బహిరంగ మార్కెట్లో ధరలు బాగానే ఉన్నప్పటికి రాబోయే రోజుల్లో ధరలు తగ్గే అవకాశం ఉందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం బాల్ కోప్రాకు మద్దతు ధర రూ.12,500, మిల్లింగ్ కోప్రాకు రూ.12,027లుగా ప్రకటించిందన్నారు.ఈ ధరలు 2026 జనవరి 1 నుండి డిశంబర్31 వరకు అమలులో ఉంటాయన్నారు.బహిరంగ మార్కెట్లో కొబ్బరి ధరలు ఇంతకన్నా తగ్గిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు ఇప్పటి నుండే తీసుకుని సంసిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి నుండే ప్రారంభించాలని టి.ఎన్.శర్మ సూచించారు.


## జర్నలిస్ట్ రాధాకృష్ణకు సత్కారం





**రామచంద్రపురం,డిసెంబర్28(ప్రభాతవార్త):** రామచంద్రపురం మండలం ద్రాక్షారామ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నరాల రాధాకృష్ణకు కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు వారు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఐ బ్యాంక్ 19వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఐ బ్యాంకు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జే నరసింహ నాయక్, జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ వి శ్రీవిద్య, ఐ బ్యాంకు చైర్మన్ డాక్టర్ దామెర విజయలక్ష్మి,ఐ బ్యాంక్ సెక్రటరీ డాక్టర్ బాదం బాలకృష్ణ ల చేతుల మీదుగా రాధాకృష్ణను దుశ్శాలువా తో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. నేత్రదానం ప్రోత్సహించడానికి చేసిన కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఐ బ్యాంకు కోశాధికారి దాసరి సాయి కృష్ణ, ట్రస్టీలు సీమకుర్తి పాపారావు, ప్రజల పార్టీ కనకరాజు, డాక్టర్ రావుల శ్రీరామ్,చెలికాని వెంకట సూర్యారావు, పైడా వెంకటనారాయణ,తేతలి రామకృష్ణారెడ్డి, పైడా సోమేశ్వరరావు,నేత్రదాతల కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు...

## లక్ష తులసి పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిద్దాం..



**అంబాజీపేట,డిసెంబర్ 28, (ప్రభాతవార్త):** అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి 28వ లక్ష తులసి పూజా మహోత్సవాన్ని అందరి సహకారంతో వచ్చే నెల 6న వైభవంగా నిర్వహిద్దామని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేడిది శ్రీనివాసరావు అన్నారు.శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. లక్షతులసి పూజా మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నర్సింహాచార్యులు పర్యవేక్షణలో జరుగుతుందన్నారు.అలాగే ఈ నెల 30 న ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నైనాల ప్రభాకర్, మేడిది బుచ్చబ్బాయి,వీరా సతీష్,సూదాబత్తుల రాము, పరసా సుబ్బారావు, పళ్ళ ఏడుకొండలు,కొర్లపాటి బాబి, రవణం విజయ్,తోరం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps